: fb.com/vaartha Digital
WWW.VAARTHA.COM
epaper.vaartha.com

Published from Guntur, Ongole, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

గుంటూరు
26-6-2026 శుక్రవారం
సంపుటి: 32 సంచిక: 146
పేజీలు: 12 వెల: 6.50



గురువారం వెనిజులాలో భూకంపం ధాటికి కుప్పకూలిన భవనాలు

## స్వల్ప వ్యవధిలో రెండు భారీ భూకంపాలు

### రాజధాని, మరికొన్ని నగరాల్లో నేలకొరిగిన భవనాలు, హోటళ్లు

### ఆకాశం నిండిపోయిన ధూళి మేఘాలు

### మృతులు 200 పైనే, వెయ్యి మందికి పైగా క్షతగాత్రులు

**కారకాస్,జూన్ 25:** వెనిజులా కరీబియన్ తీరప్రాంతంలో బుధవారం సాయంత్రం సంభవించిన రెండు వరుస భారీ భూకంపాలు ఆ దేశాన్ని వణికించాయి. రాజధాని కారకాస్ సహా పలు నగరాల్లో భూమి కంపించడంతో అనేక భవనాలు కుప్పకూలాయి. భారీ ఆస్తి నష్టం సంభవించడంతో పాటు కరీబియన్ తీర ప్రాంత దేశాలు సునామీ భయంతో వణికిపోయాయి. యూఎస్ జియోలాజికల్ సర్వే నివేదిక ప్రకారం మొదట కారకాస్‌కు పశ్చిమాన 160 కిలోమీటర్ల దూరంలోని మొరోన్ సమీపంలో 7.1 తీవ్రతతో భూకంపం సంభవించగా, సరిగ్గా దాని తర్వాతి నిమిషంలోనే అదే ప్రాంతంలో 7.5 తీవ్రతతో రెండో భూకంపం కుదిపేసింది. భూ అంతర్భాగంలో కేవలం 10 నుండి 13 కిలోమీటర్ల లోతులోనే ఈ ప్రకంపనలు కేంద్రీకృతం కావడం వల్ల నష్టం తీవ్రత ఎక్కువగా ఉందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఇప్పటివరకూ అందిన సమాచారం ప్రకారం 164 మందికిపైగా మృతిచెందగా971 మంది తీవ్ర గాయాల పాలయ్యారని తాత్కాలిక అధ్యక్షురాలు రోడ్రిగో తెలిపారు. శతాబ్ద కాలంలో వెనిజులా ఎదుర్కొన్న అత్యంత బలమైన >>2


క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్న సిబ్బంది

## టిబి డ్యాం క్రెస్ట్ గేట్లు ప్రారంభించిన సిఎంలు చంద్రబాబు, రేవంత్, డికె శివకుమార్

### ఎపి, తెలంగాణ కర్ణాటక సిఎంలు కలిసి రైతు సమస్యలపై చర్చలు అపూర్వం

### గంగ, కావేరి అనుసంధానంతో భారత్ అన్‌స్టాపబుల్

### తుంగభద్ర కొత్తగేట్లతో రైతులకు పూర్తి భద్రత

### మునీరాబాద్ బహిరంగసభలో సిఎం చంద్రబాబు



గురువారం మునీరాబాద్ బహిరంగ సభలో కేంద్రమంత్రి పాటిల్‌తో కలిసి సంఘీభావం ప్రకటించిన ముగ్గురు సిఎంలు చంద్రబాబు, రేవంత్, శివకుమార్. చిత్రంలో తెలంగాణ మంత్రి ఉత్తమ్, ఎపి మంత్రి నిమ్మల

# ఈ కలయిక చరిత్రాత్మకం

**అనంతపురం, జూన్ 25 ప్రభాతవార్త బ్యూరో:** రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్ర జల శక్తి మంత్రి సిఆర్ పాటిల్ నేతృత్వంలో ఆంధ్ర- కర్ణాటక- తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కర్ణాటకలోని టిబి డ్యాం వద్ద కలవడం, రైతుల ప్రయోజనాలపై కలిసి చర్చించడం చారిత్రాత్మక ఘట్టమని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. రాష్ట్రాలు వేరైనా దేశంలోని మనమంతా ఒక్కటేనని రైతులప్రయోజనాల కోసం కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మూడు రాష్ట్రాల రైతులకు సాగునీటిని, ప్రజలకు తాగునీటిని అందిస్తున్న తుంగభద్ర డ్యాం అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. గురువారం తుంగభద్ర జలాశయం సమీపంలోని ఒప్పల్ జిల్లా మునిరాబాద్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సిఎం చంద్రబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా టిబి డ్యాం ప్రాజెక్టుకు సంబంధించి 51 కోట్ల వ్యయంతో 33 కొత్త గేట్లను ఎపి, కర్నాటక రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఏర్పాటు చేశాయి. గురువారం గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎపి సిఎం చంద్రబాబు, తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సిఎం డికె.శివకుమార్, కేంద్ర మంత్రి సిఆర్ పాటిల్ పాల్గొన్నారు. తుంగభద్ర డ్యాంలో 19 నెంబర్ గేటును సిఎం చంద్రబాబు, 18వ గేట్‌ను కర్ణాటక సిఎం డికె.శివకుమార్, 17వ గేట్‌ను కేంద్ర మంత్రి సిఆర్ పాటిల్, 20వ గేట్‌ను తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డిలు లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభానికి ముందు కేంద్ర జల శక్తి మంత్రి సిఆర్ పాటిల్ నేతృత్వంలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తుంగభద్ర ప్రాజెక్టు, జలాల వినియోగంపై సమావేశం అయ్యారు. 3 రాష్ట్రాల ప్రయోజనాలపై నలుగురు నేతలు విస్తృతంగా చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా సభలో >>2

## సాగునీటి ప్రాజెక్టుల్లో పూడికతీతకు భారీ ప్రణాళిక

### - కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్

**అనంతపురం, జూన్ 25 ప్రభాతవార్త బ్యూరో :** దేశ వ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టుల్లో పేరుకుపోయిన పూడిక తీసి వేసేందుకు కేంద్ర ప్రభుత్వం భారీ ప్రణాళిక చేపడుతోందని కేంద్ర ప్రభుత్వ జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్ వెల్లడించారు. గురువారం కర్ణాటకలోని టిబి డ్యాం నూతనగేట్లను ముగ్గురు ముఖ్య >>2

## ప్రైవేటునుంచి ప్రభుత్వ బడులకు లక్షపైగా విద్యార్థులు

### సెప్టెంబరు 5 నుంచి 9,10 విద్యార్థులకు ఎఐ ట్యూటర్ విధానం: మంత్రి లోకేష్

**విజయవాడ,జూన్ 25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలల్లో ఈ యేడాది విద్యార్థుల హాజరు, అభ్యసన ఫలితాలపై దృష్టిసారించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్యపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రైవేటు స్కూళ్లనుంచి... ప్రభుత్వ పాఠశాలలకు ఈ యేడాది 1,06,000 వేల మంది విద్యార్థులు కొత్తగా ప్రవేశాలు పొందారని ఈ సందర్భంగా అధికారులు వివరించారు. ముఖ్యంగా ప్రాథమికోన్నత పాఠశాలలు 7,620 ఉండగా.. 3,515(46.13 ) పాఠశాలల్లో గరిష్ట సామర్థ్యం మేర విద్యార్థుల ప్రవేశాలు పొందారని చెప్పారు. విద్యారంగంలో సంస్కరణల ఫలితంగానే విద్యార్థుల ప్రవేశాలు పెరిగాయన్నారు. ఈ >>2

జులై 1 నుంచి పాస్‌పోర్టు దరఖాస్తు ఫీజులు పెంపు

9లో

9వ తరగతిలో పాఠ్యాంశంగా 'ఎమర్జెన్సీ'



26-06pg2exHMNWJQET_26-06pg2exHMNWJQET.qxd 25/Jun/26 11:54 PM Page 1





గురువారం టిబి డ్యాంవద్దకు కేంద్రమంత్రితో కలిసి ఒకే బస్సులో ప్రయాణించిన ముగ్గురు సిఎంలు

# ఈ కలయిక చరిత్రాత్మకం

>> సిఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 2024లో 19వ గేటు కొట్టుకుపోయినప్పుడు స్టాప్‌లాక్ గేట్ ఏర్పాటు చేసి నీటి వృథాను అరికట్టామన్నారు. ప్రస్తుతం 33 క్రస్ట్ గేట్లను పునరుద్ధరించి ప్రాజెక్టును మరింత బలోపేతం చేశామన్నారు. ఈ ప్రక్రియలో ఎపి, కర్ణాటక ప్రభుత్వాలు సమన్వయంతో పని చేశాయని వెల్లడించారు. తుంగభద్ర నది చారిత్రాత్మక, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను గుర్తు చేస్తూ విజయనగర సామ్రాజ్యానికి, హంపికి, తుంగభద్ర నది సహజ రక్షణ కవచంగా నిలిచిందన్నారు. జోగులాంబ ఆలయం, హంపి విరుపాక్షి ఆలయం, మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠం వంటి పుణ్యక్షేత్రాలు ఈ నది వెంబడి వెలిశాయని సిఎం చంద్రబాబు అన్నారు. దేశ భవిష్యత్తు కోసం నదుల అనుసంధానం అత్యంత అవసరమని సిఎం అభిప్రాయ పడ్డారు. కెన్-బెత్వా ప్రాజెక్టు ద్వారా ఉత్తర భారత దేశంలో నదుల అనుసంధానం విజయవంతంగా అమలు అవుతోందని, అదే తరహాలో గోదావరి నదుల అనుసంధానం జరిగితే ఎపిపి, తెలంగాణ, కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. 1983లో ప్రధానితోపాటు నలుగురు సిఎంలు కలిసి తమిళనాడుకు 5 టిఎంసిల నీరు ఇవ్వాలని, ఉమ్మడి ఎపి, కర్ణాటక, మహారాష్ట్ర అంగీకారంతో చెన్నైకి 15 టిఎంసిలు అందించామని ఆయన గుర్తు చేశారు. ఎల్‌నినో ప్రభావంతో జలాశయాలకు నీటి ప్రభావం తగ్గుతోందని, నీటి వనరులను పొదుపుగా వాడాల్సిన అవసరం ఉందని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో ఎపి మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.



గేట్లు తెరవడానికి ముందు పూజలు చేస్తున్న ముగ్గురు సిఎంలు చంద్రబాబు, రేవంత్, శివకుమార్

# పూడికతీతకు భారీ ప్రణాళిక

>> మంత్రులతో కలిసి ప్రారంభించిన తర్వాత జరిగిన సభలో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తుంగభద్ర జలాశయంలో పూడిక పేరుకుపోవడంతో ఘననీయంగా నీటి నిల్వ తగ్గిపోయిందన్నారు. ఆంధ్ర-కర్ణాటక-తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన ఈ ప్రాజెక్టులో పూడిక తీయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాజెక్టుల్లో పూడిక తీతకు సాంకేతిక సహకారాన్ని కేంద్ర ప్రభుత్వం అందిస్తోందని పూడిక తీసే బాధ్యత ఆయా రాష్ట్రాలదేనని ఆయన చెప్పారు. గతంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు సంబంధించి నీటి పంపిణీ విషయంలో భిన్నాభిప్రాయాలు ఉండేవని సిఆర్ పాటిల్ గుర్తు చేశారు. రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రులు ఇక్కడ కలుసుకోవడం సంతోషించదగ్గ విషయమన్నారు.

భారత దేశంలో జాతీయ రహదారులను అనుసంధానించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, అదే విధంగా దేశంలో సాగునీటి ప్రాజెక్టుల నీటిని అనుసంధానించేందుకు కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటోందని, ప్రధాని నరేంద్ర మోడీ ఇందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డి, డి.కె.శివకుమార్‌లతోపాటు ఎపి మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్‌తోపాటు రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులుతోపాటు కర్ణాటక, తెలంగాణ మంత్రులు పాల్గొన్నారు. తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వెనిజులాలో భూకంపం ధాటికి ధ్వంసమైన ఒక భవనం

# కుప్పకూలిన వెనిజులా

>> భూకంపా లలో ఇదిఒకటి. భూమి ఒక్కసారిగా ఊగిపోవడంతో ప్రజలు ప్రాణభయంతో ఇళ్ల నుండి వీధుల్లోకి పరుగులు తీశారు. అనేక భవనాల గోడలు కూలిపోయి లోపల ఉన్న ఫర్నిచర్ రోడ్డుపైకి కనిపించేలా దెబ్బతిన్నాయి. కారకాస్‌లోని ప్రముఖ అల్టామిరా పరిసర ప్రాంతాల్లో, తీర ప్రాంత నగరమైన లా గుఐరాలో బహుళఅంతస్తుల అపార్ట్‌మెంట్లు, గృహాలు కుప్పకూ లాయి. ప్రమాద స్థలాల నుండి భారీగా ధూళి మేఘాలు గాల్లోకి లేచాయి. విద్యుత్, ఇంటర్నెట్ వ్యవస్థలు పూర్తిగా స్తంభించిపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం కలిగింది. దేశ అంతర్గత వ్యవహారాల మంత్రి డియోస్డాడో కాబెల్లో ప్రభుత్వ టెలివిజన్ ద్వారా మాట్లాడుతూ అల్టామిరా ప్రాంతంలో భవనాలు, ఇళ్లు కూలిపోయిన అత్యంత ఆందోళనకర పరిస్థితులు ఉన్నాయి. అందుబాటులో ఉన్న అన్ని వనరులతో సహాయక చర్యలు అందిస్తున్నాయని తెలిపారు. తదుపరి ప్రకంపనలు వచ్చే ముప్పు ఉన్నందున ప్రజలు ఇళ్లలోకి వెళ్లకుండా బహిరంగ ప్రదేశాల్లోనే ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంబులెన్సుల రవాణాకు ఆటంకం కలిగించకుండా వాహనదారులు సహకరించాలని కోరారు. ఈ భారీ భూకంపాల నేపథ్యంలో అమెరికాకు చెందిన పసిఫిక్ సునామీ హెచ్చరికల కేంద్రం ప్యూర్టో రికో, యూఎస్ అండ్ బ్రిటిష్ వర్జిన్ ఐలాండ్స్, అలాగే వెనిజులా తీర ప్రాంతాలకు తక్షణ సునామీ అడ్వైజరీ జారీ చేసింది. సముద్ర అలల్లో తీవ్ర మార్పులు, బలమైన పోటు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించినప్పటికీ, సుమారు గంట తర్వాత పరిస్థితి అదుపులోకి రావడంతో ఈ హెచ్చరికలను ఉపసంహరించుకున్నారు. కరేబియన్, దక్షిణ అమెరికా టెక్టోనిక్ ప్లేట్ల సరిహద్దుల్లో ఉండే వెనిజువెలా తీవ్రమైన భూకంపాల జోన్‌లో ఉంది. 1821 నాటి స్వాతంత్ర్య యుద్ధ విజయానికి గుర్తుగా దేశవ్యాప్తంగా ప్రభుత్వ సెలవు దినం జరుపుకుంటున్న రోజే ఈ ఘోర విపత్తు సంభవించింది.

**పేకమేడలా కుప్పకూలిన 10 అంతస్తులహోటల్**

వెనిజులాలో ఇవాళ ఒక్క నిమిషం తేడాతో రెండు భారీ భూకంపాలు భారీ ఆస్తినష్టం కలిగించాయి. దేశంలోని లా గైరా రాష్ట్రంలో ఉన్న ఓ హోటల్ పేకమేడలా కూలింది. 10 అంతస్తులు ఉన్న ద హోటల్ ఎడువార్డ్ భూకంప ధాటికి శిథిలమైంది. ఆ హోటల్ ముందు నుంచి భూకంపం తర్వాత ఓ బైకర్ తీసిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. అయితే 7.2, 7.5 తీవ్రతతో కేవలం 40 సెకన్ల తేడాతో వెనిజువెలాలో ఇవాళ భూకంపాలు సంభవించిన విషయం తెలిసిందే. భారీ స్థాయిలో ప్రాణ నష్టం జరిగే అవకాశాలు ఉన్నట్లు అమెరికా జియోలాజికల్ సర్వే తెలిపింది.

**వెనిజులా భూకంపంపై ప్రధానిమోడీ విచారం**

వెనిజులాలో సంభవించిన వరుస భూకంపాల్లో ప్రాణ, ఆస్తినష్టం అపారంగా జరగడంపై ప్రధానిమోడీ విచారం వ్యక్తంచేసారు. ఇప్పటివరకూ 164 మంది మృతిచెందగా, 971మందికిపైగా గాయపడినట్లు వార్తలు అందాయి. ఈభూకంపాలపై ప్రధానిమోడీ స్పందించారు. బాధితకుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేసారు. ఈసంక్లిష్టసమయంలో వెనిజులాకుఅండగా ఉంటామని ప్రకటించారు.

**వెంటనే సాయమందిస్తాం: ట్రంప్**

భూకంపాలపై అమెరికాఅధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. వెంటనే తక్షణ సాయం అందిస్తామని వెల్లడించారు. భూకంప ప్రభావితప్రాంతాల్లో సహాయక చర్యలుచేపట్టాలని కోరారు. అన్ని ఏజెన్సీలు ఈ సహాయక కార్యక్రమాల్లో పాల్గొనాలని, వెనిజులా ప్రజలు అమెరికాకు గొప్ప స్నేహితులని పేర్కొన్నారు. ఇప్పటికే ఆదేశంలో సహాయక బృందాలను సిద్ధంచేసామని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబడియో అన్నారు.

# 2029లో మళ్లీ గెలుస్తాం

## విజన్ 2047 అమలు చేస్తాం

### మంత్రాలయం నియోజకవర్గం పార్టీ శ్రేణుల సమీక్షా సమావేశంలో సిఎం చంద్రబాబు

**మంత్రాలయం, జూన్ 25, ప్రభాతవార్త:** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని కార్యకర్తలు, నాయకులకు సిఎం చంద్రబాబునాయుడు దిశా నిర్దేశం చేశారు. మంత్రాలయం మండలం మాధవరంలో గురువారం జరిగిన మంత్రాలయం నియోజకవర్గం పార్టీ శ్రేణుల సమీక్షా సమావేశం మంత్రాలయం టిడిపి ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిఎం చంద్రబాబునాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ జై తెలుగుదేశంతోనే సమావేశం ప్రారంభం కావాలన్నారు. కార్యకర్తలు, నాయకుల ఉత్సాహం చూస్తుంటే గెలుపే ఖాయమనిస్తుందన్నారు. బలమైన కులంలో ఉన్నవారు కావునా టికెట్ ఇచ్చామని, దామాషా పద్ధతిలోనే ఇచ్చామన్నారు. అన్ని కులాలకు న్యాయం చేస్తామన్నారు. కురువలకు ఎంపీ టికెట్ ఇచ్చి న్యాయం చేశామన్నారు. వైసీపీకి ప్రతిపక్షం కూడా రాలేదన్నారు. వైసీపీకి 11 వస్తాయా ఒకటి వస్తాయా అని తెలుసుకోవాలన్నారు. వైసీపీ అరాచకాలకు అడ్డుకట్ట వేస్తామన్నారు. నియోజకవర్గం మీ హక్కు పౌరషం తెచ్చుకుని పని చేయాలని పిలుపునిచ్చారు. నా ప్రణాళికలకు ఎప్పుడూ ఫెయిల్ కాలేదని, జెండా మోసిన కార్యకర్తల కోసం సమయం కేటాయిస్తామన్నారు. కార్యకర్తలకు అండగా ఉండాల్సిన బాధ్యతన ఉందన్నారు. ఓడిపోతామనే అనుమానం ఉండకూడదన్నారు. 2029 సార్వత్రిక ఎన్నికల్లోనూ మళ్లీ గెలుస్తామన్నారు. యుద్ధానికి వెళ్లేటప్పుడు గెలుపు కోసమే వెళ్తామన్నారు. విజన్ 2047 అమలు చేస్తామన్నారు. దేశంలోనే అతి పెద్ద గని స్వర్ణగిరి అని, పరిశ్రమలు తీసుకొస్తామన్నారు. టిబి డ్యాంకు వెళ్లి గేట్లు మార్చామని, ఆర్‌డీఎస్, గుండ్రేవులను కూడా నిర్మిస్తామన్నారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల సిఎంలతో మాట్లాడి ఆమోద యోగ్యంగా చేస్తామన్నారు. స్వర్ణాంధ్రగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మారుస్తామన్నారు. హార్టికల్చర్ హబ్‌గా రాయలసీమను తయారు చేస్తామని తెలిపారు. మంత్రాలయంలో వలసలను పూర్తిగా నివారిస్తామన్నారు. 2004 తరువాత నాయకులు లేరని, పార్టీకి ద్రోహం చేశారన్నారు. అందరూ కలిసి పని చేయాలని సూచించారు. నియోజకవర్గంలో వర్గపోరు ఉండకూడదన్నారు. అభివృద్ధి బాధ్యత నాది, ఓట్లు వేయించే బాధ్యత మీది అని తెలిపారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్, ఉచిత బస్సు అమలు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలు, నాయకులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. మంత్రాలయం టిడిపి ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డిపై నమ్మకం పెరిగిందని, ఆయనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తున్నాడని సిఎం తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను అందరినీ కలుపుకుని వెళ్తున్నాడని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయదుందుబి మోగించాలని పిలుపునిచ్చారు.

మంత్రాలయం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రాలయం టిడిపి ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ గురుకుల పాఠశాల ఏర్పాటుకు సిఎం కృషి చేయడంపై కృతజ్ఞతలు తెలియజేవారు. సాగు, తాగునీరు అందించాలని, హాఫ్ టిఎంసి నీరు కేటాయించాలని సిఎంను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, మంత్రి నిమ్మల రామానాయుడు, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, మాజీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, శ్రీనివాసరెడ్డి, మండలాధ్యక్షులు గోపాల్‌రెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, ముత్తురెడ్డి, సురేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

26-06-2026, శుక్రవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
నిజ జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, ఆరుద్ర కార్తె
ద్వాదశి రా.10.23, విశాఖ రా.7.16
వర్జ్యం : రా.11.45-రా.1.33
దు.ఉ.8.13-ఉ.9.05,
2) మ.12.36-మ.1.28
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** చాకచక్యంగా వ్యవహరించి పనులు పూర్తి చేస్తారు. ఆస్తి విషయంలో నూతన ఒప్పందాలు కుదురుతాయి.బంధువుల కలయిక.

**వృషభం:**సకుటుంబంగా వివాహాది శుభ కార్యాలకు హాజరవుతారు. సంతానపరంగా బాధ్యత కలిగి వుంటారు.

**మిథునం:** ఉద్యోగులు పదోన్నతులు పొందుతారు. కోర్టుకేసుల నుండి బయట పడతారు.సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**కర్కాటకం:** ఏది లాభించే అంశమో, ఏది నష్టపరిచే అంశమో తెలివిగా తెలుసుకొని తదనుగుణంగా మసలుకుంటారు.

**సింహం:** అందరిలోనూ ప్రత్యేకమైన గుర్తింపు లాభిస్తుంది. సంగీత సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. బంధువుల కలయిక.

**కన్య :** అదృష్టానికి దగ్గరగా రోజులు గడుస్తున్నట్లు తోస్తుంది. సంపూర్ణ శుభ ఫలితాలు మాత్రం చేతికి అందవు. ఆస్తి వివాదాలు.

**తుల:** ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవలసి నప్పుడు ఆలోచించి ముందుకు సాగడం మంచిది. కోపతాపాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం:** అధిక ప్రయోజనాలు కలిగి చౌకగా వచ్చే వస్తువులను కొనుగోలు చేస్తారు. లలిత కళలు అభ్యసిస్తారు.

**ధనుస్సు:** డబ్బు కన్నా మానవత్వానికి విలువనిచ్చి కొన్ని మంచి పనులు చేస్తారు. వ్యాపార విస్తరణ చేస్తారు.వస్త్రలాభం.

**మకరం:** ముఖ్యమైన బరువు బాధ్యతలను దించుకోగలుగుతారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకొన్నప్పటికీ చికాకులు తప్పవు.

**కుంభం:** మాతృవర్గీయులు మీ సహాయ సహకారాలు అందుకుంటారు. పూర్వంలా కాక కొత్త తరహా ఆలోచనలు చేస్తారు.

**మీనం:** మీ గురించి చెడుగా ప్రచారం చేసే వ్యక్తులకు, దుష్టులకు దూరంగా వుండండి.స్పెక్యులేషన్ లాభించదు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రాజ్యసభలో నూతన ఎంపీల ప్రమాణ స్వీకారం

## పెద్దల సభలో అడుగుపెట్టిన జనసేన

**విజయవాడ.జూన్ 25, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ నుంచి రాజ్యసభ సభ్యులుగా గురువారం ప్రమాణ స్వీకారం చేసారు. పార్లమెంట్ ఎగువ సభలో వీరు తమ పదవీ ప్రమాణ స్వీకారాన్ని లాంఛనంగా పూర్తి చేశారు. కొత్తగా ఎన్నికైన ఎపి నేతలు లింగమనేని రమేశ్, సానా సతీష్, చింతకాయల విజయ్, భాష్యం రామకృష్ణలతో రాజ్యసభ ఛైర్మన్ రాధాకృష్ణన్ ఈ ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవంలో ఒక ఆసక్తికరమైన ఘట్టం చోటు చేసుకుంది. జనసేన పార్టీ తరఫున పెద్దల సభలో అడుగుపెట్టిన మొట్టమొదటి ఎంపిగా లింగమనేని రమేష్ బాబు సరికొత్త చరిత్ర సృష్టించారు. తద్వారా ఎగువ సభలో జనసేన పార్టీ తన తొలి ఖాతాను అధికారికంగా తెరిచి రికార్డులకెక్కింది. టిడిపి నుంచి ఎన్నికైన చింతకాయల విజయ్ జాతీయ భాష అయిన హిందీలో ప్రమాణం చేసి సభ దృష్టిని ఆకర్షించారు. ఇక మిగిలిన ఎంపీలు తమ మాతృభాష అయిన తెలుగులో ప్రమాణ స్వీకారం చేసి తమ ప్రాంతీయ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రమాణ స్వీకారం పూర్తయిన వెంటనే నూతన ఎంపీలు వెళ్లి ఛైర్మన్‌కు అభివాదం చేశారు. రాజ్యసభ సభ్యులుగా కొత్త బాధ్యతలు స్వీకరించిన ఈ నలుగురు ఎంపీలకు ఛైర్మన్ రాధాకృష్ణన్ ఆత్మీయంగా శుభాకాంక్షలు తెలియజేశారు.




గురువారం రాజ్యసభ ఛైర్మన్ సిపి రాధాకృష్ణన్‌ను కలుసుకున్న చింతకాయల విజయ్

# రాజ్యసభ ఛైర్మన్ రాధాకృష్ణన్‌ను కలిసిన ఎంపి విజయ్


**విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త:** నూతన రాజ్యసభ సభ్యుడిగా చింతకాయల విజయ్ పార్లమెంట్ భవనంలో లాంఛనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం ఆయన నేరుగా రాజ్యసభ ఛైర్మన్ సిపి రాధాకృష్ణన్ ఛాంబర్‌కు వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. పెద్దల సభకు ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కించుకుని, తొలిసారి ఎంపీగా బాధ్యతలు చేపట్టిన చింతకాయల విజయ్‌కు ఈ సందర్భంగా ఛైర్మన్ సిపి రాధాకృష్ణన్ శుభాకాంక్షలు తెలియజేసి ప్రత్యేకంగా అభినందించారు.

# వైభవంగా సాగిన క్రెస్ట్‌గేట్ల ప్రారంభోత్సవం

## డ్యామ్ ప్రాంగణమంతా పండుగ వాతావరణం

**ఆదోని, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల జీవనాడిగా పేరుగాంచిన తుంగభద్ర జలాశయంలో పునరుద్ధరించిన 33 క్రెస్ట్ గేట్ల ప్రారంభోత్సవం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమక్షంలో కొత్త క్రెస్ట్ గేట్లను ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ఒకేసారి నాలుగు గేట్లను తెరిచి జలాశయ భద్రతకు నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. కర్ణాటక ముఖ్యమంత్రి డికె శివకుమార్ తన ఆరాధ్య దైవమైన గంగాధర అజ్జయ్య స్వామి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. డ్యామ్ గేట్ల మరమ్మతు పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తవడంతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ప్రవేశ ద్వారాలను పూలతో, విద్యుద్దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. దక్షిణ భారతదేశ దృష్టిని ఆకర్షించిన ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి కేంద్ర జలశక్తి శాఖ మంత్రి, మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. కట్టుదిట్టమైన భద్రత వివిఐపిల పర్యటన నేపథ్యంలో జలాశయం పరిసరాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. జలాశయంలోకి ప్రవేశించే ప్రతి ఒక్కరినీ గుర్తింపు కార్డులు, అధికారిక పాస్‌లు పరిశీలించిన తర్వాతే అనుమతించారు. బాంబు నిర్వీర్య దళాలు, శునక దళాలు కీలక ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించాయి. ప్రముఖులను క్రెస్ట్ గేట్ల ప్రారంభోత్సవ ప్రదేశానికి ప్రత్యేక బ్యాటరీ వాహనాల్లో తరలించారు. భద్రతా ఏర్పాట్లను సీనియర్ పోలీసు అధికారులు స్వయంగా పర్యవేక్షించారు. పర్యాటకులకు నిరా శప్రారంభోత్సవం సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా చర్యల కారణంగా పర్యాటకులను జలాశయ ప్రాంగణంలోకి అనుమతించలేదు. భద్రతకు హైటెక్ రక్ష ణతుంగభద్ర జలాశయం చరిత్రలో తొలిసారిగా క్రెస్ట్ గేట్ల భద్రత కోసం అత్యాధునిక ట్రైయాక్సియల్ టిల్ట్ సెన్సార్ సాంకేతికతను అమలు చేశారు. సాంప్రదాయ తనిఖీ విధానాలకు బదులుగా డిజిటల్ మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. అత్యాధునిక సెన్సార్ల ఏర్పాటు క్రెస్ట్ గేట్ల కీలక భాగాల్లో 10 ప్రాంతాల్లో ట్రైయాక్సియల్ టిల్ట్ సెన్సార్లను అమర్చారు. ఈ సెన్సార్లు గేట్లలో సంభవించే అతి సూక్ష్మమైన కదలికలు, వంపులు, ఒత్తిడి మార్పులను మూడు కోణాల్లో (ఎక్స్. వై. జెడ్ ) నిరంతరం పరిశీలిస్తాయి. గేట్లు మిల్లీమీటర్ స్థాయిలో కదిలినా వెంటనే గుర్తించే సామర్థ్యం ఈ వ్యవస్థకు ఉంది. సెన్సార్లు సేకరించిన సమాచారాన్ని వైర్‌లెస్ రిపీటర్ల ద్వారా ప్రధాన నియంత్రణ కేంద్రానికి పంపిస్తాయి. దీంతో ఇంజనీర్లు ప్రతి క్షణం గేట్ల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించగలుగుతారు. లైవ్ డేటాతో ముందస్తు హెచ్చరికలు గరిష్ట నీటిమట్టం సమయంలో గేట్లపై పడే ఒత్తిడి, నిర్మాణ స్థిరత్వం, ఆపరేషన్ సమయంలో ఏర్పడే మార్పులను ఈ వ్యవస్థ నిరంతరం నమోదు చేస్తుంది. నిర్దేశిత పరిమితికి మించి కదలికలు లేదా ఒత్తిడి నమోదైతే వెంటనే హెచ్చరికలు జారీ అవుతాయి. దీంతో ప్రమాదాలను ముందుగానే గుర్తించి నివారించే అవకాశం ఉంటుంది. భద్రతే ప్రథమ ప్రాధాన్య తగతంలో ప్లంబ్ లైన్ వ్యవస్థ ద్వారా గేట్లు, కాంక్రీట్ నిర్మాణాల స్థితిని పరిశీలించేవారు. ప్రస్తుతం అప్‌స్ట్రీమ్ ఒత్తిడి, లీకేజీలు తదితర అంశాలను కూడా కొత్త డిజిటల్ వ్యవస్థతో అనుసంధానించారు. లక్షలాది రైతులకు జీవనాధారమైన తుంగభద్ర జలాశయం భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# ప్రైవేటునుంచి ప్రభుత్వ బడులకు లక్షపైగా విద్యార్థులు



గురువారం పాఠశాల విద్యపై అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష దృశ్యం

>> యేడాది 159 పాఠశాలలు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలుగా రూపాంతరం చెందాయని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజుల నియంత్రణపైనా సమావేశంలో చర్చించారు. అధిక ఫీజుల నియంత్రణకు ఇతర రాష్ట్రాలు అవలంభిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. ఈ యేడాది సెప్టెంబర్ 5 నుంచి ఫేజ్1 కింద 175 లీప్ పాఠశాలల్లో 9,10 తరగతుల విద్యార్థులకు మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులకు సంబంధించి ఏఐ ట్యూటర్ విధానాన్ని ప్రి పైలట్ ప్రాజెక్ట్‌గా చేపట్టనున్నట్లు అధికారులు వివరించారు. భవిష్యత్‌లో క్లిక్కర్స్‌కు ఎఐ ట్యూటర్‌ను అనుసంధానించాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. ఐఇఆర్ పిఎస్ రెగ్యులరైజేషన్, హై స్కూల్ ప్లస్‌లలో గెస్ట్ లెక్చరర్ల రిక్రూట్ మెంట్ అంశంపైనా సమావేశంలో చర్చించారు.

**త్వరలో అమరావతిలో సెంట్రల్ లైబ్రరీ నిర్మాణానికి శంకుస్థాపన..**

అమరావతిలో స్టేట్ సెంట్రల్ లైబ్రరీతో పాటు విశాఖలో డిస్ట్రిక్ట్ సెంట్రల్ లైబ్రరీ, మంగళగిరిలో స్కిల్ ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటుపైనా సమావేశంలో చర్చించారు. ఇందుకు సంబంధించిన భవననమూనాలను మంత్రి పరిశీలించి పలు సూచనలు చేశారు. వచ్చేనెలలో అమరావతిలో స్టేట్ సెంట్రల్ లైబ్రరీకి శంకుస్థాప నకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులువివరించారు. సమావేశంలో విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి (ఇన్‌ఛార్జి)శ్యామలరావు, పాఠశాల విద్య డైరెక్టర్ తమీమ్ అన్సారియా, విద్యా మౌలిక సదుపాయాల సంస్థ ఎండి దీవెన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సబ్ జైలు నుంచి రిమాండ్ ఖైదీ పరార్

## అనకాపల్లిలో పట్టివేత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,జూన్ 25 (ప్రభాత వార్త ):** కాకినాడ జిల్లాలోని పెద్దాపురం సబ్ జైలులో తీవ్ర కలకలం రేగింది. బైక్ దొంగతనం కేసులో రిమాండ్ అనుభవిస్తున్న ఓ ఖైదీ జైలు అధికారుల కళ్లు గప్పి పరారవ్వడం స్థానికంగా సంచలనంగా మారింది.అయితే, పారిపోయిన ఖైదీని పోలీసులు చాకచక్యంగా గాలించి,అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో ఎట్టకేలకు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై జైలర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బైక్ దొంగతనం కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న పోతుల సుందరం అనే వ్యక్తి జైలు నుంచి పరారైనట్లు సమాచారం అందడంతో ఒక్కసారిగా సబ జైలు సిబ్బంది ఉలిక్కిపడ్డారు. అయితే ఈ వ్యవహారాన్ని కప్పిపుచ్చేందుకు జైలు అధికారులు గట్టిగానే ప్రయత్నించినట్లు తెలుస్తోంది. ఖైదీ ఎక్కడికీ వెళ్లలేదని, సబ్ జైల్ క్యాంటీన్‌లోనే దాక్కున్నాడంటూ అధికారులు బుకాయించే ప్రయత్నం చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది.

అంతటి భద్రత ఉండే సబ్ జైలు నుంచి ఖైదీ సుందరం ఎలా పరారయ్యాడు అన్న విషయంపై ప్రస్తుతం ఉత్కంఠ నెలకొంది. జైలు సిబ్బంది సహకారంతోనే సుందరం పారిపోయాడా అనే అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. ఖైదీ తప్పించుకున్న తీరును తెలుసుకునేందుకు అధికారులు అర్ధరాత్రి వరకు జైలులోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీని క్షుణ్ణంగా పరిశీలించారు.ఖైదీ పరారీ వెనుక అసలు నిజాలు ఏంటి జైలు సిబ్బంది నిరక్ష ్యం ఉందా లేక ఎవరైనా సహకరించారా? అనే కోణంలో ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు.

# రెండేళ్లలో 4.51లక్షల ఇళ్ల నిర్మాణం

● డిసెంబర్‌కి మరో 4లక్షల పిఎంఎవై ఇళ్ల నిర్మాణం: మంత్రి పార్థసారథి



**విజయవాడ, జూన్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈరెండేళ్ళ కాలంలో రాష్ట్రంలో 4.51లక్షల ఇళ్ళ నిర్మాణం పూర్తిచేసామని, ఈఏడాది డిసెంబర్ నాటికి మరో 4లక్షల పియంఏవై (అర్బన్) ఇళ్ళను పూర్తిచేయటానికి చర్యలు తీసుకున్నట్లు రాష్ట్ర పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గృహ నిర్మాణ సమస్యలపై నిరంతరం ప్రజలతో ఇంట్రాక్ట్ అవుతున్నామన్నారు. ఇందులో భాగంగా ఫోన్ ద్వారా ప్రజల తెలిపి సమస్యలను తెలుసుకుంటున్నామని వాటిని విని వాటిని పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలిచ్చామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వం ఇళ్ళనిర్మాణానికి అనువుగా లేని ప్రాంతాల్లో పేదలకు ఇళ్ళస్థలాలు కేటాయించిందన్నారు. గతంలో కేటాయించిన లేఅవుట్‌లలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. పియంఏవై-యు2 పథకం కింద పట్టణ ప్రాంతాల్లో గిరిజనులతోపాటు, అర్హులైన లబ్దిదారులకు ఇళ్ళ మంజూరు ప్రక్రియ కొనసాగుతుందని, కొత్తగా వచ్చిన 10లక్షల దరఖాస్తుల్లో 8 నుండి 9లక్షల మంది అర్హులను గుర్తించినట్లు మంత్రి చెప్పారు. అర్హులకు త్వరలో ఇళ్ళస్థలాలు కేటాయిస్తామన్నారు. నూజివీడు నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నట్లు సారథి స్పష్టం చేసారు. తాము ప్రాతినిధ్యం వహిస్తున్న నూజివీడు నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజిలు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. నూజివీడు పట్టణంల ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రింగ్‌రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణకు నిధులు విడుదలయ్యాయని, త్వరలో పనులు ప్రారంభం అవుతాయన్నారు. మామిడి రైతుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందన్నారు. నూజివీడులో ప్రశాంత వాతావరణం నెలకొల్పటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆదిపత్య రాజకీయాలు, ఆరాచక, విధ్వంసక చర్యలను ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఫోన్ ద్వారా తెలిపిన సమస్యలను సత్వరమే పరష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని మంత్రి సారథి నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు.

# జులైలో మెగా ఫిల్మ్ వర్క్‌షాప్

● నవ్యాంధ్రలో సరికొత్త క్రియేటివ్ ఎకానమీ విప్లవం: మంత్రి కందుల దుర్గేష్

● సినిమా మేకింగ్‌తో 'ఎఐ' అనుసంధానం ● 24 క్రాఫ్ట్స్‌పై ట్రైనింగ్‌కు 'జాడెక్స్' ప్లాన్

● సచివాలయంలో మంత్రి దుర్గేష్‌తో 'జాడెక్స్' ప్రతినిధులు భేటీ



**విజయవాడ, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌ల నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర రంగానికి సరికొత్త గ్లామర్, గ్లోబల్ టెక్నాలజీని అద్దడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సరికొత్త క్రియేటివ్ ఎకానమీకి తెరలేపింది. ఏపీ యువతలోని సినిమా ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేస్తూ, ఫిల్మ్ డెవలప్‌మెంట్‌కు అత్యంత ప్రాధాన్యత నిచ్చేలా జూలైలో క్రియేటివ్ ఎకానమీపై ఒక వర్క్‌షాప్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. గురువారం సచివాలయంలో మంత్రి కందుల దుర్గేష్‌ను 'జాడెక్స్ ఇన్నోవిజన్ ప్రైవేట్ లిమిటెడ్' ఫౌండర్ దివ్య కొనకళ్ల, కోఫౌండర్ శశికుమార్ పెయ్యాల మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో క్రియేటివ్ ఎకానమీ, ఫిల్మ్ మేకింగ్‌పై వర్క్‌షాప్ నిర్వహించాలన్న వారి వినూత్న ప్రతిపాదనకు మంత్రి దుర్గేష్ సానుకూలంగా స్పందించారు. తద్వారా ఔత్సాహిక చిత్ర నిర్మాతలు, నూతన కళాకారులు, సాంకేతిక నిపుణులు, రచయితలు, డిజిటల్ కంటెంట్ క్రియేటర్లకు సినిమా నిర్మాణంలోని అత్యాధునిక సాంకేతికతలను పరిచయం చేయడం జరుగుతుందన్నారు. అంతేగాక పరిశ్రమ నిపుణుల పర్యవేక్షణలో వెండితెర అద్భుతాన్ని ఆవిష్కరించే 24 క్రాఫ్ట్స్ లో మెళకువలపై ఈ వర్క్‌షాప్‌లో ప్రత్యేక శిక్షణ ఉంటుందన్నారు. కథాభివృద్ధి, స్క్రీన్ ప్లే, ఏఐ సహాయక చిత్ర నిర్మాణం తదితర అంశాలపై పాల్గొనే వారికి లైవ్ ఎక్స్‌పీరియన్స్ అందిస్తామన్నారు.

"ఆంధ్రప్రదేశ్ యువతలో అద్భుతమైన సృజనాత్మకత ఉంది. వారికి సరైన వేదిక, ఆధునిక సాంకేతికత తోడైతే టాలీవుడ్‌లో సరికొత్త సంచలనాలు సృష్టిస్తారు. ఈ క్రియేటివ్ ఎకానమీ వర్క్‌షాప్ ద్వారా స్థానిక టాలెంట్‌కు పెద్దపీట వేసి, ఏపీని సినిమా హబ్‌గా మారుస్తాం" అని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అన్నారు. జాడెక్స్ ఫౌండర్ దివ్య కొనకళ్ల మాట్లాడుతూ.. మంత్రి కందుల దుర్గేష్ విజనరీ ఆలోచనలకు తగ్గట్టుగా, ఈ వర్క్‌షాప్‌ను కేవలం థియరీ క్లాసుల్లా కాకుండా, ప్రతి ఒక్కరికీ ప్రాక్టికల్ అనుభూతిని ఇచ్చేలా అత్యంత ప్రతిష్టాత్మకంగా డిజైన్ చేస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

# అంతర్జాతీయ స్థాయికి ఎపి పర్యాటకం

● పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం సన్నద్ధమైందని ఆ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేసారు. స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలతో పర్యాటక రంగాన్ని శరవేగంతో ముందుకు తీసుకుని వెళ్తామన్నారు. ఎపికి పెట్టుబడులను ఆకర్షించడం, పర్యాటక రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా అడుగులు వేస్తోందన్నారు. సచివాలయంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేశ్‌ను ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ప్రతినిధి బృందం కలిసింది. ఈ సందర్భంగా పర్యాటక రంగాభివృద్ధిపై పలు కీలక సూచనలతో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. రాష్ట్ర పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధించి కీలక ప్రకటనలు చేశారు. త్వరలోనే రాష్ట్రంలోని టూర్ ఆపరేటర్లు, ఏపీ ఛాంబర్స్ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని మంత్రి దుర్గేశ్ తెలిపారు. జులై రెండవ వారంలో పర్యాటక శాఖతో ప్రత్యేకంగా భేటీ కానున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ల దృష్టికి తీసుకెళ్తామన్నారు. వారి సూచనలు, మార్గదర్శకాలతో తదుపరి కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు.

అలాగే, సెప్టెంబర్‌లో జరగనున్న ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్ సమావేశంపై అధ్యయనం చేసి ఒక నివేదికను సిద్ధం చేయనున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పాఠశాల విద్యా శాఖ
టెండరు నోటీసు
గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామం, వెంకటాద్రి టవర్స్, విద్యా భవన్‌లోని పాఠశాల విద్యా సంచాలకుని కార్యాలయానికి మానవ వనరులు, హౌస్ కీపింగ్ మరియు భద్రతా సేవలను అందించడానికి పేరొందిన మరియు అర్హతగల ఏజెన్సీల నుండి ఆన్‌లైన్ టెండర్లను ఆహ్వానిస్తున్నారు. ఆసక్తిగల ఏజెన్సీలు ఈ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్: https://tender.apeprocurement.gov.in నుండి టెండర్ షెడ్యూల్‌ను పొందవచ్చు.
సం/-. విద్యా పాఠశాల డైరక్టర్.
DIPR.NO. 20770/CL/ADVT/1/1/2022-23 తేదీ: 25.06.2026

AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

## AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు)

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001 (CIN: L36911RJ1996PLC011381)

అనుబంధం-IV (8 (1) నిబంధన చూడండి) స్వాధీనతా ప్రకటన

"ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్"తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకందారు "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడిన సెక్షన్ 13 (12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ ఇచ్చిన పట్టిక ప్రకారం పేర్కొన్న తేదీకి రుణగ్రహీతలు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు:-

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారు పేరు/రుణ ఖాతా నం. | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 21630000013159, మేడిశెట్టి పట్టాభి రామారావు (రుణగ్రహీత), మేడిశెట్టి నాగ దుర్గ (సహ-రుణగ్రహీత), | 10-ఫిబ్రవరి-26 రూ. 8,80,206/- ఎనిమిది లక్షల ఎనభై వేల రెండు వందల ఆరు రూపాయలు మాత్రమే 09-ఫిబ్రవరి-26 నాటికి | 20-జూన్-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: తూర్పు గోదావరి జిల్లా, మండపేట మండలం, అనపర్తి SRO పరిధిలోని కేశవరం గ్రామ పంచాయతీ, కేశవరం గ్రామంలోని RS నం. 199/9 కింద ఉన్న స్థలం మరియు అందులోని మంగళూరు పెంకుటి ఇల్లు. దీని విస్తీర్ణం 58.125 చదరపు గజాలు లేదా 48.600 చదరపు మీటర్లు మరియు ఇంటి విస్తీర్ణం 381 చదరపు అడుగులు ఇంటి నం. 3-449. సరిహద్దులు మరియు కొలతలు: తూర్పున: ప్రధాన రహదారి 33-10, పడమరన: తోటకూర సాంబయ్య స్థలం 33-10, ఉత్తరాన: పంచాయతీ రోడ్డు 15-05, దక్షిణాన: అల్లంపల్లి వెంకట కిషోర్ స్థలం 15-05. | | |
| (లోన్ ఎ/సి నెం.) 22660000355422, బొందాల జార్జి (రుణగ్రహీత), బొందాల అనూష (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 5,42,916/- ఐదు లక్షల నలభై రెండు వేల తొమ్మిది వందల పదహారు రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 20-జూన్-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: స్థిరాస్తి వివరాలు: పశ్చిమ గోదావరి జిల్లా, దేవరపల్లి మండలం, అనంతపల్లి సబ్-రిజిస్ట్రీ పరిధి, ధుమంతునిగూడెం గ్రామ పంచాయతీ, ధుమంతునిగూడెం గ్రామం, RS నం. 81/4 లోని 121 చదరపు గజాల స్థలం మరియు అందులోని RCC భవనం పాత ఇంటి నం. 1-209 = కొత్త ఇంటి నం. 2-123 ఈ క్రింది సరిహద్దుల మధ్య - తూర్పున: బొందాల బలరాజు గారి ఇల్లు మరియు 7 అడుగుల వెడల్పు గల దారి, పడమరన: పోలుమటి బలరాజు గారి ఇంటి స్థలం, ఉత్తరాన: బొందాల వెల్లారావు గారి ఇంటి స్థలం, దక్షిణాన: పంచాయతీ రోడ్డు | | |
| (లోన్ ఎ/సి నెం.) 23630000032729, మోపాటి నాగ శ్రీనివాసు (రుణగ్రహీత), మోపాటి దేవి (సహ-రుణగ్రహీత), | 12-ఫిబ్రవరి-26 రూ. 9,40,771/- రూపాయలు తొమ్మిది లక్షల నలభై వేల ఏడు వందల డెబ్బై ఒకటి మాత్రమే 11-ఫిబ్రవరి-26 నాటికి | 20-జూన్-26 |
| [illegible] | [illegible] | [illegible] |
| (లోన్ ఎ/సి నెం.) 24660002606364 & 23660000278445, పోస వెంకటేష్ (రుణగ్రహీత), పోస ఉమాదేవి (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 6,29,389/- (రూ. ఆరు లక్షల ఇరవై తొమ్మిది వేల మూడు వందల ఎనభై తొమ్మిది మాత్రమే) & రూ. 7,24,670/- (రూ. ఏడు లక్షల ఇరవై నాలుగు వేల ఆరు వందల డెబ్బై మాత్రమే 12-మార్చి-26 నాటికి | 20-జూన్-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: అనంతపురం R.D మరియు సింగనమల SRD పరిధిలోని కొండక్రింద అగ్రహారం పొలం హద్దులు, దయ్యాలకుంటపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఆస్తి వివరాలు: బాబు ప్రభుత్వ మెట్ట భూమి సర్వే నం. 149-1B, D.No. 4-371, Asst No. 371, విస్తీర్ణం 102.94 చదరపు గజాలు. కొలతలు: తూర్పు నుండి పడమరకు 42.5 అడుగులు లేదా 12.96 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణానికి 21.8 అడుగులు లేదా 6.64 మీటర్లు; ఇంటి కొలతలు: తూర్పు నుండి పడమరకు 31.7 అడుగులు లేదా 9.66 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణానికి 21.8 అడుగులు లేదా 6.64 మీటర్లు. మొత్తం విస్తీర్ణం 691.06 చదరపు అడుగులు మొత్తం విస్తీర్ణం 102.94 చదరపు గజాలు. హద్దులు - తూర్పు: సి.సి. రోడ్డు, పడమర: జి. రామ్మోహన్ ఇల్లు, ఉత్తరం: పి. శ్రీనివాసులు ఇల్లు, దక్షిణం: రోడ్డు. | | |
| (లోన్ ఎ/సి నెం.) 23660001115846 & 24660000771995, తెలుగు పద్మావతి (రుణగ్రహీత), తెలుగు హేమసుందర్ (సహ-రుణగ్రహీత) | 01-సెప్టెంబర్-25 రూ. 5,66,273/- రూ. ఐదు లక్షల అరవై ఆరు వేల రెండు వందల డెబ్బై మూడు మాత్రమే రూ. 1,50,242/- ఒక లక్షా యాభై వేల రెండు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే 01-సెప్టెంబర్-25 నాటికి | 22-జూన్-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: డాక్యుమెంట్ ప్రకారం సర్వే నం. 156, డోర్ నం. 1-128/1, వీరభద్రస్వామి ఆలయం దగ్గర, తాటిపాడు గ్రామం, జూపాడు బంగ్లా మండలం, నందికొట్కూరు, నంద్యాల జిల్లా, నందికొట్కూరు సబ్-రిజిస్ట్రేషన్ మరియు నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు కలిగిన గృహ ఆస్తి. మొత్తం విస్తీర్ణం 96.77 చదరపు గజాలు. గృహ ఆస్తి (గ్రౌండ్ ఫ్లోర్) కొలతలు: తూర్పు వైపు 13.0, పడమర వైపు 13.0, ఉత్తర వైపు 67.6, దక్షిణ వైపు 67.6. మొత్తం విస్తీర్ణం 96.77 చదరపు గజాలు; ప్లాట్ విస్తీర్ణం 442.0 చదరపు అడుగులు (RCC నిర్మాణం). సరిహద్దులు: తూర్పున రాముడు గారి [illegible] | | |
| [illegible] | [illegible] | [illegible] |

... ఇవ్వబడ్డాయి. స్వభావం-ప్రభుత్వ మెట్ట భూమి, సర్వే నం. 484-3, విస్తీర్ణం ఎకరం 0.01.65, ఇంటి నం. 1-275, అసెస్మెంట్ నం. 275. ఖాళీ స్థలం కొలతలు: తూర్పు-పడమర: 18 అడుగులు లేదా 5.48 మీటర్లు; ఉత్తర-దక్షిణం: 40 అడుగులు లేదా 12.19 మీటర్లు; మొత్తం విస్తీర్ణం 80 చదరపు గజాలు. ఇంటి కొలతలు: తూర్పు-పడమర: 18 అడుగులు లేదా 5.48 మీటర్లు; ఉత్తర-దక్షిణం: 40 అడుగులు లేదా 12.19 మీటర్లు; మొత్తం విస్తీర్ణం 720 చదరపు అడుగులు. ఇల్లు మరియు ఖాళీ స్థలం సరిహద్దులు: తూర్పున కెంచెల అయ్యమ్మ ఇల్లు, పడమరన బి. రాజా కుల్లయ్య ఇల్లు, ఉత్తరాన రోడ్డు, దక్షిణాన సాకె తిరుపాలు ఇల్లు.

... మొదలైనవి. సరిహద్దులు... 6 1/2 అంకణాలు లేదా 52 చదరపు గజాల స్థలం మరియు ఆ స్థలంలో 324 చదరపు అడుగుల విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్‌తో RCC భవనం నిర్మించబడింది మరియు 72 చదరపు అడుగుల విస్తీర్ణంలో ACC బాత్రూమ్ నిర్మించబడింది మరియు ఆ భవనానికి తలుపులు, వెంటిలేషన్లు, డోర్‌ఫ్రేములు, అలమరాలు, H.S.C. నెం. 3111402034025, విద్యుత్ సేవ, అన్ని ముఖ్యమైన వస్తువులు, ఉమ్మడి ప్రవేశ నిష్క్రమణ మార్గాలు, అన్ని ఈజ్‌మెంట్ హక్కులు మరియు ఆ భవనంలోని అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగులు అమర్చబడ్డాయి. తూర్పు: మున్సిపాలిటీ రోడ్డు, పడమర: మోరా శ్రీనివాసులు గారి ఖాళీ స్థలం, ఉత్తరం: మోరా వెంకటేశ్వర్లు గారి ఇల్లు, దక్షిణం: మోరా మురళి గారి ఇల్లు.

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు (చట్టం 2002) సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందడానికి చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది"

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏదైనా లావాదేవీలు పైన పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేదీ : 25.06.2026
స్థలం : ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత అధికారి,
AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

వార్త


మహనీయుడు మరణాసన్న దశలో మామూలు మాటలు మాట్లాడినా అవి దైవ వాక్యాలుగానే పరిణమిస్తాయి.

న-లియో టాల్‌స్టాయ్

## అమలుకాని చట్టాలెందుకు?

మాదకద్రవ్యాలు, నవజాతిని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాలు, ధూమపానాలను పారద్రోలే విషయంలో పాలకుల ఆరాటమే కానీ పోరాటం త్రికరణశుద్ధిగా లేదని చెప్పాలి. ఈ రెండు వ్యసనాల వల్ల ఎన్నో కుటుంబాలు చితికిపోతున్నాయని, రోగస్తులై, మంచానికే పరిమితమై కృంగి, కృశించి ప్రాణాలు వదులుతున్నారనే విషయం పాలకులకు తెలియంది కాదు. చట్టాలు చేస్తున్నారు. ఉపన్యాసాలు ఇస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రకటనల మీద ప్రకటనలు గుప్పిస్తున్నారు. కానీ త్రికరణ శుద్ధిగా వీటిని నియంత్రించేందుకు మాత్రం ప్రయత్నాలు జరగడం లేదేమోననిపిస్తున్నది. కొందరిని కొంత కాలం మోసం చేయొచ్చు. అందరిని కొంతకాలంమోసం చేయొచ్చు. అందరినీ ఎల్లకాలం మోసం చేయాలంటే అది భ్రమే అవుతుంది. అలా ప్రజలను మోసం చేసిన వారు, వేధించిన వారు ఎందరో చక్రవర్తులు, రాజులు, మరెందరో నేతలు చరిత్రహీనులుగా కాలగర్భంలో కలిసిపోయారు. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి, ప్రజావసరాలను గుర్తించి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని, ఆదరాభిమానాలు పొంది వారి హృదయాల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్న నాయకులు ఎందరోఉన్నారు. మాదకద్రవ్యాల విషయంలో ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు, అటు కేంద్ర ప్రభుత్వం నిరోధించేందుకు గట్టిప్రయత్నాలే చేస్తున్నట్లు చెబుతున్నాయి. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అలా కన్పించడం లేదు. రోజురోజుకు మాదకద్రవ్యాలు విస్తరించిపోతున్నాయి. ఒక వ్యూహం ప్రకారం ఎప్పటికప్పుడు దారులు మార్చుకుంటూ వినియోగదారులను పెంచుకుంటున్నారు. అన్నింటి కంటే ముఖ్యంగా ఇరవై యేళ్లలోపు ఉన్న యువతీయువకులు ఈ మత్తులోపడి వారు ఏం చేస్తున్నారో వారికే తెలియడం లేదు. నేరాలు, ప్రమాదాలు అంతులేకుండా పెరిగిపోతున్నాయి. ఇక మద్యం విషయంలో ఆదాయాన్ని పెంచుకునేందుకు పాలకులు వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యవాదుల్లో ఆవేదన వ్యక్తమవుతున్నది. మద్యం సరే. సారాను నిషేధించారు. కానీ ఏమాత్రం అమలు అవుతున్నదో తెలుగు రాష్ట్రాల్లోనే కాదు అటు పొరుగునున్న మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాలను పరిశీలిస్తే అర్థమవుతుంది. కొన్ని ప్రాంతాల్లో మంచినీరు దొరకని ప్రాంతాలు ఉన్నాయేమోకానీ సారా దొరకని గ్రామం లేదు. గుడుంబా, నాటుసారా ఒక కుటీర పరిశ్రమగా రూపుదిద్దుకున్నది. అయితే కొన్ని రాష్ట్రాలు సారాను నిషేధించేందుకు చీప్ లిక్కర్‌ను ప్రవేశపెట్టి అమాయకులకు కిక్కెకిస్తున్నారు. ఎక్కువగా అమ్ముడుపోతున్నది చీప్ లిక్కరే. ప్రజారోగ్యాన్ని కాటేస్తున్నది కూడా ఈ చీప్ లిక్కరే అనేది అందరికి తెలిసిందే. కల్తీ చీప్ లిక్కర్ తాగి ఎందరో ప్రాణాలు వదిలిన సంఘటనలు కూడా తరుచుగా చోటుచేసుకుంటున్నాయి. మద్యపానం, ధూమపానం రెండూ మానవ జాతిని పట్టిపీడిస్తున్న రెండు భూతాలు. ఒకటి బ్రహ్మ రాక్షసి అయితే రెండోది పిశాచి. ఇందులో మరో వాదనకు తావులేదు. మద్యపానాన్ని ఆదాయం దృష్ట్యానియంత్రించలేకపోతున్నారు. ధూమపానం విషయంలో కూడా విఫలమవుతున్నారేమోననిపిస్తున్నది. ఊపిరితిత్తుల కేన్సర్, కిడ్నీ వ్యాధులు, మరెన్నో రోగాలకు ధూమపానం కేంద్ర బిందువుగా ఎందరో వైద్య నిపుణుల అధ్యయనంలో తేలింది. ప్రపంచవ్యాప్తంగా నూట ముప్పైకోట్లమందికి పైగా ధూమపానంలో మునిగితేలుతున్నారు. యేడాది యేడాదికి విస్తరిస్తూనే ఉన్నది. భారతదేశానికి సంబంధించి ఇరవై కోట్ల మందికిపైగా పొగాకుకు అలవాటు పడ్డట్టు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఇందులో బీడీ తాగే వారే ఎక్కువ శాతం ఉన్నారు. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆతర్వాత అలవాటుగా మారుతున్నది. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది ఇందువల్ల రోగాల బారిన పడుతుంటే లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిది వందలకు పైగా ప్రమాదకర విషవాయువులు ఉన్నాయి. అవిఅనేక రోగాలకు కారణమవుతున్నాయి. అయితే ఈ బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకుతెరువు ఇస్తున్నదనేది కాదనలేని సత్యం. అడువుల్లో ఉన్న లక్షలాది మంది గిరిజన కుటుంబాలకు బీడీఆకుల సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలు పట్టించుకోకుండా బీడీ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నం చేయడం అవివేకం అనిపిస్తున్నది. దీంతో వారంతా ఏకమై ఎదురుతిరగడం, రాజకీయ ఒత్తిడి తోడువకావడంతో విరమించుకోవాల్సి వస్తున్నది. దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు పొగాకు ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. యేటా నలభై వేలకోట్ల రూపాయలకుపైగా పొగాకు వ్యాపారం జరుగుతున్నదని అంచనా. లక్షలాది మంది రైతులు పొగాకు సాగుపై ఆధారపడి ఉన్నారు. వారితోపాటు మరెంతో మంది కూలీలు దీనిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఆ కుటుంబాలు వీధిపాలు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ముందుగా వారికి ప్రత్యామ్నాయం చూపించాలి. అవేమీ పట్టించుకోకుండా కాగితాలపై చట్టాలుచేసి చేతులు దులుపుకుంటే ప్రయోజనం ఉండదు. ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే జీవనోపాధికోల్పోతున్నవారికి ప్రత్యామ్నాయంచూపి పొగాకు ఉత్పత్తులపై నిషేధం విధించాలి. అప్పుడే దీనికి పరిష్కారం దొరుకుతుంది. అంతేకానీ ఆచరణ సాధ్యం కానీ, అమలు చేయలేని చట్టాలు చేస్తే నవ్వుల పాలుకాక తప్పదు.

నేరస్తులను శిక్షించుటే ప్రధానం కాదు. నేరం చేయడానికి ఏ పరిస్థితులు పురికొల్పుతున్నాయో వాటిని తొలగించటం ముఖ్యం.



ఆల్బర్ట్‌కామూ

మనం ఉన్నత లక్షణాలు కలిగి ఉంటే సరిపోదు. వాటిని నిలబెట్టుకోవడానికి తగిన సామర్థ్యం కూడా కలిగి ఉండాలి.



సెయింట్ థెరిస్సా

# మాదక ద్రవ్యాల అడ్డుకట్టకు గట్టి కృషి

**చట్టం ప్రకారం మాదక ద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, విక్రయం, నిల్వ, వినియోగం వంటి చర్యలు కఠినశిక్షార్హమైన నేరాలు. అయినప్పటికీ సమస్య పూర్తిగా అదుపులోకి రావడం లేదు. పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు విద్యార్థులకు మాదక ద్రవ్యాల ప్రమాదాలపై నిరంతర అవగాహన కల్పించాలి. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను గమనించాలి. సమాజంలోని ప్రతివర్గం ఈ సమస్యను కేవలం వ్యక్తిగత సమస్యగా కాకుండా సామాజిక బాధ్యతగా గుర్తించాలి. ముఖ్యంగా వ్యసనానికి గురైన వారిని నేరస్థులుగా కాకుండా బాధితులుగా పరిగణించి వారికి వైద్య చికిత్స, మానసిక సలహా, పునరావాస సేవలు అందించాలి.**



రామ కిష్టయ్య సంగన భట్ల

మాదక ద్రవ్యాలు (డ్రగ్స్) నేడు ప్రపంచ వ్యాప్తంగా మానవ సమాజాన్ని, ముఖ్యంగా ఆధునిక నాగరికతను వేధిస్తున్న అత్యంత ప్రమాదకరమైన సామాజిక సంక్షోభం. ఒకప్పుడు కేవలం సంపన్న వర్గాలకో, విలాసవంతమైన నగరాలకో లేదా అంతర్జాతీయ స్మగ్లర్ల రహస్య స్థావరాలకో పరిమితమైన ఈ వ్యసన సంస్కృతి, నేడు నిశ్శబ్దంగా గ్రామీణ ప్రాంతాలకు, చివరకు పల్లెల్లోని సామాన్య కుటుంబాలకు సైతం విస్తరించడం అత్యంత ఆందోళనకరం. దేశ ప్రగతికి, భవిష్యత్తుకు వెన్నెముక లాంటి యువశక్తిని ఈ మహమ్మారి నీరుగారుస్తోంది. వ్యక్తిగత జీవితాలను ఛిన్నాభిన్నం చేయడమే కాకుండా కుటుంబ వ్యవస్థలను, సామాజిక సంబంధాలను, దేశాల ఆర్థిక వ్యవస్థలను సైతం దెబ్బతీస్తున్న ఈ దురాచారాన్ని అరికట్టేందుకు ప్రపంచ దేశాలు నిరంతరం పోరాడుతున్నాయి. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, వ్యాపారాన్ని నిరోధించాలనే సంకల్పంతో ప్రతి సంవత్సరం జూన్ 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాలదుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 1987 డిసెంబర్ 7న ఐక్యరాజ్యసమితి సాధారణ సభ ఆమోదించిన తీర్మానం 42/112 ప్రకారం ఈ దినోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. ప్రపంచాన్ని మాదక ద్రవ్యాల ముప్పు నుండి రక్షి ంచాలనే లక్ష ్యంతో ఐక్యరాజ్యసమితి మాదక ద్రవ్యాలు నేరాల కార్యాలయం అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతోంది. యువత మాదక ద్రవ్యాల బారిన పడటం అనేది కేవలం ఒక వ్యక్తిగత ఆరోగ్య సమస్య లేదా నైతిక పతనం మాత్రమే కాదు, అది ఒక కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నానికి, ఆర్థిక నష్టానికి, శాంతిభద్ర తల క్షీ ణతకు, దేశ జాతీయ భద్రతకే పెనుసవాలుగా పరి ణమించిన ఒక బహుముఖ సంక్షోభం. ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఐక్యరాజ్యసమితి మాదక ద్రవ్యాలు, నేరాల నియం త్రణ సంస్థ విడుదలచేసిన అంతర్జాతీయ నివేదికలను పరి శీలిస్తే భయంకరమైన వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 30 కోట్లకు పైగా ప్రజలు వివిధ రకాల మాదకద్రవ్యాలను వినియోగిస్తుండగా, అందు లో సింహభాగం 15నుంచి 35సంవత్సరాల మధ్య వయస్సు గల యువతీ యువకులే కావడం గమనార్హం. భారత దేశంలో కూడా గత దశాబ్దకాలంలో డ్రగ్స్ విని యోగం ఊహించని రీతిలో, గణనీయమైన శాతంలో పెరిగింది. కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ నిర్వహించిన జాతీయ స్థాయిసర్వేల ప్రకారం, దేశంలో లక్షలాది మంది యువత సంప్రదాయ గంజాయి, అఫీముల తో పాటు హెరాయిన్, కొకైన్ వంటి ప్రాణాంతక డ్రగ్స్, ఎల్ఎస్‌డీ, ఎండీఎంఏ, మెథాంఫెటమైన్ వంటి సింథటిక్, రసాయన పదార్థాలకు తీవ్రంగా బానిసలవుతున్నారు. ముఖ్యంగా దేశఆర్థిక రాజధాని ముంబై, జాతీయ రాజధాని ఢిల్లీతో పాటు హైదరాబాద్, బెంగళూరు, చెన్నైవంటి ఐటీ హబ్‌లు, పంజాబ్, మణిపూర్ వంటి సరిహద్దు రాష్ట్రాలు ఈడ్రగ్స్ మాఫియాకు ప్రధాన కేంద్రాలుగా మారుతున్నాయి. యువత ఇంతలా ఈ వ్యసనాల వైపు ఆకర్షితులు కావడానికి వెనుక అనేక సామాజిక, మానసిక, సాంస్కృతిక కారణాలు దాగి ఉన్నాయి. ఆధునిక విద్యావ్యవస్థలో విపరీతంగా పెరిగిపోయిన పోటీ, మార్కులకోసం తల్లిదండ్రుల ఒత్తిడి, పరీక్షల భయం, ఉన్నత ఉద్యోగాల సాధనలో ఎదురవుతున్న వైఫల్యాలు యువతలో తీవ్ర మానసిక ఆందోళనకు దారితీస్తున్నాయి. ఈ ఒత్తిడి నుంచి తాత్కాలిక ఉపశమనం కోసం,



మానసిక ఒంటరితనాన్ని మరిచి పోవడం కోసం కొందరు ఈ తప్పుడు మార్గాన్ని ఎంచుకుంటున్నారు. దీనికితోడు 'పీర్ ప్రెషర్' అనబడే స్నేహితుల ఒత్తిడి, సమ వయస్కుల మధ్య తాము తక్కువ అయిపోకూడదనే అహంకారం కూడా ఒక ముఖ్య కారణం. వీటన్నింటికీ మించి, ఆధునిక సమాజంలో వినోద మాధ్యమాల ప్రభావం విపరీతంగా పెరిగింది. చలనచిత్రాలు, పాశ్చాత్య వెబ్ సిరీస్‌లు, సామాజిక మాధ్యమాలలో డ్రగ్స్ తీసుకోవడాన్ని ఒక 'ఫ్యాషన్'గా, ఆధునికతకు ప్రతీకగా, గొప్ప సాహసంగా ఆకర్షణీయంగా చూపించడం వల్ల పసి మనస్సులు తప్పుదోవ పడుతున్నాయి. ప్రారంభంలో కేవలం కుతూహలంతోనో లేదా స్నేహితుల ముందు గొప్పలు చెప్పుకోవడానికో ఒకసారి ప్రయత్నించే సరదా, క్రమంగా మెదడును తన ఆధీనంలోకి తెచ్చుకొని జీవితాంతం వదిలించుకోలేని భయంకరమైన వ్యసనంగా మారిపోతోంది. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు మొదటగా వ్యక్తిగత ఆరోగ్యాన్ని పూర్తిగా ఛిన్నాభిన్నం చేస్తాయి. డ్రగ్స్ శరీరంలోకి ప్రవేశించగానే కేంద్ర నరాల వ్యవస్థపై, ముఖ్యంగా మెదడు పనితీరుపై తీవ్ర ప్రభావం చూపుతాయి. దీనివల్ల జ్ఞాపకశక్తి మందగించడం, ఆలోచనా సామర్థ్యం హరించుకుపోవడం, సరైన నిర్ణయాలు తీసుకోలేకపోవడం వంటి నష్టాలు వాటిల్లుతాయి. కాలక్రమేణా ఇది తీవ్రమైన మానసిక అస్థిరతకు, లేనివి ఉన్నట్లు ఊహించుకునే భ్రాంతులకు, ఆందోళన, తీవ్ర నిరాశకు దారితీసి, చివరకు ఆత్మహత్యా ఆలోచనలను రేకెత్తిస్తుంది. శారీరకంగా గుండె, కాలేయం, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు వంటి ముఖ్య అవయవాలు క్రమంగా క్షీ ణిస్తాయి. మోతాదు మించి తీసుకోవడం వల్ల శ్వాస వ్యవస్థ స్తంభించి ప్రతి ఏటా ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది నడివయస్సులోనే ఆకస్మిక మరణాల బారిన పడు తున్నారు. విద్యావ్యవస్థపై, విద్యార్థులపై ఈ ప్రభావం మరింత వినాశకరంగా ఉంటోంది. డ్రగ్స్‌కు బానిసైనవిద్యార్థి చదువుపై ఏకాగ్రతను పూర్తిగా కోల్పోతాడు. తరగతులకు హాజరు కాకపోవడం, పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోవ డం, చివరకు చదువును మధ్యలోనే విడిచిపెట్టడం వంటి పరిణామాలు సంభవిస్తాయి. ప్రవర్తనలో విపరీతమైనమార్పు లు వచ్చి, హింసాత్మకంగా మారడం, ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష ్యంగా వ్యవహరించడం జరుగుతుంది. విద్యాసంస్థల్లో ఇటీవల కాలంలో తరచూ బయటపడుతున్న డ్రగ్స్ ముఠాల ఉదంతాలు, విద్యారంగాన్ని ఈ మహమ్మారి ఎంతలా కబ్జా చేసిందో స్పష్టం చేస్తున్నాయి. వ్యక్తిగత వినాశనంతో ఆగని ఈ వ్యసనం, ఆ వ్యక్తి ఉన్న కుటుంబ వ్యవస్థను కూడా అగాధంలోకి నెట్టేస్తుంది. డ్రగ్స్ కొనుగోలు చేయడానికి భారీ గా డబ్బు అవసరం కావడంతో, విద్యార్థులు లేదాయువకులు ఇంట్లో డబ్బు దొంగిలించడం, అబద్ధాలు చెప్పడం మొదలు పెడతారు. అది చాలనప్పుడు బయటమోసాలకు, చిన్న చిన్న నేరాలకు పాల్పడతారు. దీనివల్ల కుటుంబ ఆర్థిక పరిస్థితి దిగజారడమే కాకుండా, సమాజంలో తల్లిదండ్రులు తలదించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడతాయి. తమ బిడ్డ భవిష్యత్తు నాశనమవడాన్ని చూస్తూ ఆ తల్లిదండ్రులు అనుభవించే మానసిక వేదన వర్ణనాతీతం. ఈ మాదక ద్రవ్యాల వ్యాపారానికి, నేర ప్రపంచానికి అవినాభావ సంబంధం ఉంది. ఇది అంతర్జాతీయ మాఫియా ముఠాలకు ప్రధాన ఆదాయ వనరుగా మారింది. భౌగోళికంగా భారతదేశం అక్రమ రవాణాకు అత్యంత అనుకూలమైన, ప్రమాదకరమైన ప్రాంతంలోఉంది. పశ్చిమాన ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్‌లతో కూడిన 'గోల్డెన్ క్రెసెంట్' (బంగారు నెలవంక) ప్రాంతం, తూర్పున మయన్మార్, థాయిలాండ్, లావోస్‌లతో కూడిన 'గోల్డెన్ ట్రయాంగిల్' (బంగారు త్రిభుజం) ప్రాంతాల మధ్య భారత్ విస్తరించి ఉండటం వల్ల, అంతర్జాతీయ స్మగ్లర్లు దేశ సరిహద్దులను సులభంగా వాడుకుంటున్నారు. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు భారత ప్రభుత్వం నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాపిక్ సబ్‌స్టాన్సెస్ చట్టాన్ని అమలుచేస్తోంది. ఈ చట్టం ప్రకారం మాదక ద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, విక్రయం, నిల్వ, వినియోగం వంటి చర్యలు కఠినశిక్షార్హమైన నేరాలు. అయినప్పటికీ సమస్య పూర్తిగా అదుపులోకి రావడం లేదు. పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు విద్యార్థులకు మాదక ద్రవ్యాల ప్రమాదాలపై నిరంతర అవగాహన కల్పించాలి. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను గమనించాలి. సమాజంలోని ప్రతివర్గం ఈ సమస్యను కేవలం వ్యక్తిగత సమస్యగా కాకుండా సామాజిక బాధ్యతగా గుర్తించాలి.

# ఇజ్రాయెల్ మొండిపట్టుతో ఫలించని చర్చలు!

కనుమ ఎల్లారెడ్డి

అమెరికా, ఇరాన్ శాంతి చర్చలు ఫలించినట్లే ఫలించి మళ్ళీ మొదటికి వచ్చింది. కారణం ఇజ్రాయెల్ చేసిన నిర్వాకమే. ఒక ప్రక్క శాంతి చర్చలు జరుగుతుండగా ఇజ్రాయెల్ మాత్రం వాటితో మాకు సంబంధం లేదు అని లెబనాన్‌పై విరుచుకు పడింది. లెబనాన్, ఇరాన్‌కు మిత్ర దేశం. ఇజ్రాయెల్, లెబనాన్‌పై దాడులు ఆపితే సంధి ఫలిస్తుంది అని ఇరాన్ తేల్చిచెప్పింది. కానీ ఇజ్రాయెల్ మాత్రం హెజ్బుల్లాను అంతం చేయడమే మా లక్ష ్యం అనే ధోరణిలో ఉంది. ఇదే పెద్ద చిక్కు వచ్చింది. ఇజ్రాయెల్ దాడులు ఆపితేనే మేము అమెరికాతో చేసే సంతకాలతో ప్రయోజనం ఉంటుంది. ఇక్కడ ఇజ్రాయెల్‌కు అమెరికా నచ్చ జెప్పాలి. కానీ నెతన్యాహూ ఒక పట్టనా వినే రకం కాదు. అందుకే హార్ముజ్‌ను మూసివేస్తున్నామని ఇరాన్ చెబుతోంది. ఇది ఇలా ఉండగా అమెరికా, ఇరాన్ హెచ్చ రించింది. లెబనాన్, హెజ్బుల్‌ను ఆపకపోతే ఇరాన్ పై దాడికి సిద్ధంగా ఉన్నామని ఈసారి మా దాడి చాలా తీవ్రంగా ఉంటుందని ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్ శాంతి చర్చల సారాంశం గ్రహించాలని కోరారు. కాని ఇరాన్ విదే శాంగ మంత్రి మాత్రం ఇజ్రాయెల్, లెబనాన్‌తో దాడులు ఆపితేనే అమెరికాతో ఒప్పందం అమలులోకి వస్తుందని చెప్పడం గమనార్హం. హెజ్బుల్లాతో మా సంబంధం కొనసాగుతుందని లెబనాన్ చెప్పడంతో, దాడులు మొదలు అవుతాయాని అమెరికా అంటోంది. ఇలా నాయకులలో చిత్తశుద్ధి కరువవుతుంది. ఇక్కడ అమెరికా, ఇరాన్, ఇజ్రాయెల్, లెబనాన్, హెజ్బుల్లా నాయకులు మాటలు శాంతి చర్చలకు ఆటంకంగా వున్నాయి. అయితే ఇరాన్‌తో సాగిన మా చర్చలలో ఒక అంగీకారానికి వచ్చామని, ఇక శాంతి మంత్రం రావడమే తరువాయి అని అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ చెప్పడం ఆలోచన రెక్కేతిస్తోంది. ఇరాన్‌తో యుద్ధం నివారించడానికి మేము సిద్ధంగా వున్నామని, అందుకు రెండు దేశాలు కలిసి పని చేయవల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ దిశలో ఇరాన్ న్యూక్లియర్ సమస్యను పరిష్కరిస్తుందని, మధ్య ప్రాచ్యం పూర్తిగా మారిపోతుందని, చర్చలలో లెబనాన్ కూడా చేర్చాలని అభిప్రాయపడ్డారు. వాన్స్ చెప్పినట్లుగా హార్ముజ్ జలసంధి తాత్కాలికకంగా తెరవడం అని చెబితే ఇరాన్ ఎట్టి పరిస్థితులలో హార్ముజ్‌ను తెరవడానికి తాము సిద్ధంగా లేమని స్పష్టం చేసింది. ఇలా నాయకుల మాటలలో చిత్త శుద్ధే కనిపించడం లేదు. అసలు అమెరికా, ఇరాన్ మధ్య సంధిపై స్పష్టమైన అవగాహన లేదు. ఒక్కో నాయకుని తీరు స్పష్టంగా లేక అస్పష్టంగా ఉంది. ఇక్కడ ప్రధాన అజెండాఏమిటంటే లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులను అదుపు చేయాలి. ఈఅంశం పై స్విట్జర్లాండ్‌లోని బర్గన్ స్టాక్‌లో ఒఅధునాతనమైన హోటల్‌లో చర్చలు మొదలయ్యాయి. ఈసమావేశంలో అమెరికా, ఇరాన్‌తో పాటు పాక్, ఖతర్ దేశ నాయకులు పాల్గొంటున్నారు. అయితే ఇక్కడ ఇజ్రాయెల్, లెబనాన్‌పై దాడి చేసి చర్చలకు విఘతం కలిగించింది. ఇజ్రాయెల్ దాడి వలన, ఇప్పటివరకు మృతులసంఖ్య దాదాపు నాలుగు వేలకు పైచిలుకు ఉంటుందని లెబనాన్ చెబుతోంది. అసలుఅమెరికా, ఇజ్రాయెల్‌ను నమ్మశక్యంగా ప్రవర్తించడం లేదు. వారినాయకుల మాటలలో చిత్తశుద్ధి లేదు. అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన ఒప్పందానికి ఇజ్రాయెల్ తూట్లు పొడిచింది, తీవ్ర దాడులకు పాల్పడుతున్నది. ఇది ఇలాగే జరిగితే తగిన మూల్యం అనుభవించక తప్పదనిఇరాన్ హెచ్చరిక చేసింది. ఇదే విధమైన హెచ్చరిక ఇరాన్‌లోని ఐఆర్‌జిసి, లెబనాన్‌లోని హెజ్బుల్లా చేసినట్లు భోగట్ట. నాయకుల మాటలలో చిత్తశుద్ధి ఉంటే ఈ యుద్ధం ఆగిపో వటానికి అవకాశం

## ప్రజావాక్కు

### బ్రిటన్‌లో పూటకొక్క ప్రధాని చందం

ఈపదేళ్లలో బ్రిటన్ ఆరుగురు ప్రధానమంత్రుల్ని చూసింది. ఇప్పుడు ఏడో ప్రధానిగా బర్న్ హామ్ రాబోతున్నారు. రెండేళ్ల క్రితం ఎన్నికల్లో లేబర్ పార్టీని ఘనంగా గెలిపించి, అప్పటికి 15ఏళ్లుగా అధికారంలో కొనసాగుతున్న కన్సర్వేటివ్‌పార్టీని సాగనంపి, సగౌరవంగా ప్రధాని పదవి చేపట్టిన కీర్ స్టార్మర్ తక్కువ సమయంలోనే రాజీనామా చెయ్యవలసి వచ్చింది. యూరోపియన్‌యూనియన్ నుండి వైదొలగి బ్రెక్సిట్ అమల్లోకి వచ్చిపదేళ్ల నిండకుండానే వరసగా ఆరుగురు ప్రధాన మంత్రులు తమ పదవీకాలం పూర్తిచేసుకోలేకపోయారు. సంవత్సరంలోపే దిగిపోయిన ఉదంతాలు కూడా ఉన్నాయి. రాజీనామాలకు ఒక్కొక్కరిదీఒక్కోకారణమైన నేపథ్యంలోఉన్న అసలైన కారణాలు.. ఒకదానికొకటి పెనవేసుకున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక అస్థిరతలు. స్పష్టమైన విధానాలతో నాయకత్వ పటిమ చూపిస్తేనే పదవీకాలం పూర్తి చేయగలడు. లేదంటే ఈ క్యూ లైన్ ఇలాగే కొనసాగుతుంది.

- డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరం

### జర భద్రం

ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో కొందరు మోసగాళ్లు అమాయక ప్రజలను వలలో వేసుకుంటున్నారు. తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని ఆశ చూపించి లక్షల రూపాయలు కాజేస్తున్నారు. ఆశ్చర్యకరంగా విద్యావంతులు, వ్యాపారవేత్తలు, ప్రముఖులు సైతం ఈ మోసాలకు బలవుతున్నారు. సోషల్‌మీడియా ప్రకటనలు, నకిలీ యాప్‌లు, తప్పుడు వెబ్‌సైట్లద్వారా ప్రజలను ఆకర్షించడం జరుగుతోంది. అపరిచితుల సూచనలపై డబ్బులు పెట్టుబడిగా పెట్టకుండా, ఆర్థిక విషయాల్లో అప్రమత్తత అవగాహనతో ఉంటెప్రజలుమోసాల బారినపడకుండాఉండగలుగుతారు.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలి

కరీంనగర్లోని చింతకుంట పరిధిలో బిఆర్‌అంబేద్కర్ లైబ్రరీకొరకు గతంలో ప్రభుత్వ భవనం ఆవిష్కరణ చేసినారు కానీ నేటివరకు కూడా గ్రంథాలయంఏర్పడక విద్యార్థులు సెంట్రల్ లైబ్రరీకి టూటౌన్ వద్దకు పోయి చదువుకోవటం జరుగుతుంది. ఇప్పటికైనా దాన్నిప్రారంభించాలి. నిరుద్యోగులు గ్రూప్ 1,2,3,4, ఇతర ఉద్యోగ పోలీస్ వాటికి కొరకు ప్రిపేర్ అయ్యేవారికి అనుగుణంగా లైబ్రరీని అతి త్వరగా ఏర్పాటు చేయాలి.

- సింగు.లక్ష్మీనారాయణ, కరీంనగర్

### నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టవద్దు

ఇప్పటికే దేశంలో నిరుద్యోగం తాండవిస్తుంటే, మూలిగే నక్కపై తాటికాయపడినట్లు మన రాష్ట్రప్రభుత్వాలు తరచు ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంచుతూ పోతున్నాయి. అందుకు కారణంనిరుద్యోగులు అసంఘటితంగా వుండటమే. కనుక నిరుద్యోగులంతా సంఘటితమై ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణం భర్తీచేయాలనీ, పెరిగిపోతున్న జనాభాకు తగిన నిష్పత్తిలో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాలపై ఒత్తిడితేవాలి. ప్రజల మద్దతుకూడా తప్పక లభిస్తుంది. అత్యధిక పేదల జనాభాగల మన దేశంలో అల్పజనాభా గల అమెరికా వలె ఎక్కువ జీతాలూ తక్కువ వుద్యోగుల వ్యవస్థ కుదరదు. దీనివలన అమెరికావలె ఆర్థిక అసమానతలు పెరుగుతూ సామాజిక న్యాయం దెబ్బ తింటుంది. నిధుల కొరత పేరుతో వుద్యోగుల పదవీ విరమణ వయస్సులు పెంచుతూ పోతుంటే పిల్లికి చెలగాటం ఎలుకకు ప్రాణ సంకటం అన్నట్లు మారింది నిరుద్యోగుల పరిస్థితి.

- తిరుమలశెట్టి సాంబశివరావు, గుంటూరు

### కలుషితమవుతున్న నదులు

భారతీయసంస్కృతిలో నదులకు ప్రత్యేకస్థానం ఉంది. గోదావరి, కృష్ణానదులు దక్షి ణ భారతదేశ జీవనాడులుగా, కోట్లాది ప్రజలకుతాగునీరు, సాగునీరు, జీవనోపాధిని అందిస్తున్నాయి. అయితే పారిశ్రామికవ్యర్థాలు, మురుగునీరు, ప్లాస్టిక్ వ్యర్థాలు, పూజా సామగ్రి, రసాయనాల కలుషితంతో ఈ నదులు తీవ్ర కాలుష్యానికి గురవుతున్నాయి. ఇది పర్యావరణంతో పాటు ప్రజారోగ్యానికి కూడాముప్పుగా మారుతోంది. ఉత్తర భారత దేశంలో గంగానదిని పరిశుభ్రపరిచేందుకు చేపట్టిన "నమామి గంగే" కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా నిలిచింది. అదే తరహాలో గోదావరి, కృష్ణా నదుల సంరక్షణకు సమగ్ర కార్యాచరణ అవసరం. నదుల్లోకి మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకోవాలి. ప్రతిపట్టణంలో ఆధునిక మురుగునీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలి. పారిశ్రామిక సంస్థలు పర్యావరణ ప్రమాణాలను తప్పనిసరిగా పాటించేలా పర్యవేక్షణ చేయాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### సమయానికి రాని బస్సులు

నగర పరిసర ప్రాంతాల్లో ప్రజలు నిరంతరం రాకపోకలు కొనసాగిస్తారు. కానీ సమయానికి బస్సులు రాకపోవడంతో బస్టాండ్లలో వేచి ఉండాల్సి వస్తుంది. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కావున అధికారులు సమయానికి బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలి.

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన వి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

# సవాళ్ల మధ్య సాగుతున్న వ్యవ'సాయం'

నిలేష్

భారత్ వ్యవసాయ ప్రధాన దేశంగా పేరుగాంచినప్పటికీ నేడు వ్యవసాయ రంగం ఎన్నో సవాళ్లతో సతమతమవుతోంది. దేశానికి అన్నం పెట్టే రైతు అనేక సమస్యలమధ్య జీవన పోరాటం సాగిస్తున్నాడు. ప్రకృతి వైపరీత్యాలు, పెరుగుతున్న పెట్టుబడులు, నకిలీ విత్తనాల మోసం, ఎరువుల కొరత, పంటలకు మద్దతు దక్కకపోవడం వంటి సమస్యలు రైతుల ఆర్థిక స్థితిని మరింత దెబ్బతీస్తున్నాయి. ప్రకృతి రైతుకు వరంగా ఉండాల్సింది శాపంగా మారుతోంది. ఒకవైపు కరవు, మరోవైపు అకాల వర్షాలు, వరదలు, వడగండ్ల వానల కారణంగా పంటలు నాశనమవుతున్నాయి. వాతావరణ మార్పుల ప్రభావంతో పంటల సాగు అనిశ్చితంగామారింది. రైతు ఎంత కష్టపడి పంట పండించినా ప్రకృతి వైపరీత్యాలు అతని ఆశలను ఆవిరి చేస్తున్నాయి. వ్యవసాయంలో పెట్టుబడులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు భారీగా పెరిగాయి. పంటదిగుబడి ఆశించిన స్థాయిలో రాకపోవడం, మార్కెట్‌లో గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతు పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రావడం లేదు. దీంతో అప్పులు చేయడం తప్ప రైతుకు మరో మార్గం కనిపించడం లేదు. నకిలీ విత్తనాల సమస్య రైతులను తీవ్రంగా వేధిస్తోంది. అధిక దిగుబడి వస్తుందని నమ్మించి విక్రయించే నకిలీ విత్తనాల వల్ల మొలక శాతం తగ్గిపోవడం, పంటలు దెబ్బతినడంతో రైతు కుదేలవుతున్నాడు. మరోవైపు ఎరువుల కొరత రైతులకు తలనొప్పిగా మారింది. సీజన్ సమయంలో ఎరువుల కోసం గంటల తరబడి క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అవసరమైన సమయంలో ఎరువులు అందకపోవడంతో పంటల దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతోంది. కొందరు దళారులు ఈ కొరతను ఆసరాగా చేసుకుని అధిక ధరలకు ఎరువులు విక్రయించడం రైతులను మరింత ఇబ్బందులకు గురిచేస్తోంది. ఇప్పుడు కొత్తగా వచ్చిన యాప్ మరింత చిక్కులు తెచ్చి పెడుతోంది. స్మార్ట్‌ఫోన్ ద్వారా బుకింగ్ చేసుకోవాలని చెప్పడం, రైతులకు దానిపై సరైన అవగాహన లేకపోవడం, నెట్వర్క్ సమస్యలు వారిని మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. వీటన్నిటి కారణంగా రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. బ్యాంకులతో పాటు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పులు తీసుకుంటున్నారు. పంట నష్టాలు, ఆదాయం లేకపోవడం వల్ల అప్పులు తీర్చలేక మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. మనోవేదనతో కొంతమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతూ వారి కుటుంబాలను కష్టాల సుడిగుండంలోకి నెట్టివేస్తున్నారు. వ్యవసాయ రంగాన్ని సంక్షోభంనుంచి గట్టెక్కించాలంటే ప్రభుత్వాలు రైతు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి. నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఎరువుల సరఫరాను సకాలంలో అందుబాటులో



ఉంచాలి. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలి. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే విధానాలు అమలు చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకైన వ్యవసాయ రంగం బలోపేతం కావాలంటే రైతు బాగుండాలి. రైతు సంక్షేమమే దేశాభివృద్ధికి మూలాధారం అనే విషయాన్ని పాలకులు గుర్తించి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. 'జై జవాన్ - జై కిసాన్' అనే నినాదంతో దేశాన్ని నడిపించే శక్తులలో రైతు ప్రథమ స్థానంలో ఉంటాడు. కోట్ల మందికి అన్నం పెట్టే అన్నదాత నేడు కన్నీళ్ల పర్యంతమవుతున్నాడు. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభమైన వ్యవసాయ రంగం ప్రస్తుతం అనేక సవాళ్లతో కొట్టుమిట్టాడుతోంది. ప్రకృతి వైపరీత్యాల నుండి మొదలై మార్కెట్ మాయాజాలం వరకు ప్రతి ఒక్కటి రైతును అప్పుల ఊబిలోకి నెడుతున్నాయి. రైతు పెట్టుబడి పెట్టే కాలం నుండి పంట చేతికి వచ్చే వరకు అంతా ప్రకృతి చేతుల్లోనే ఉంటుంది. వాతావరణ మార్పుల వల్ల ఒక ఏడాది తీవ్రమైన కరవు ఏర్పడితే, మరో ఏడాది అకాల వర్షాలు, తుఫానులు, వరదలు పంటలను ముంచెత్తుతున్నాయి. చేతికి వచ్చిన పంట కళ్లముందే నీటిపాలు కావడంతో రైతులకు కోలుకోలేని దెబ్బతగులుతోంది. పంట బీమా పథకాలు ఉన్నప్పటికీ అవి సకాలంలో అందకపోవడం రైతులకు పెను శాపంగా మారుతోంది. వ్యవసాయానికి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు ప్రాణాధారం. కానీ మార్కెట్లో స్వార్థపరుల లాభాల కోసం నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందులు రాజ్యమేలుతున్నాయి. రాత్రింబవళ్లు కష్టపడి, అప్పులు తెచ్చి విత్తనాలు విత్తుకుంటే అవి మొలకెత్తకపోవడంతో పంట దిగుబడి రాక రైతు ఘోరంగా నష్టపోతున్నాడు. దీనికితోడు సాగు సమయానికి ఎరువుల కొరత ఏర్పడటం, వాటిని బ్లాక్‌మార్కెట్లో ఎక్కువ ధరలకుకొనాల్సి రావడం రైతుపై అదనపు భారాన్ని మోపుతోంది. నేడు వ్యవసాయం అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారింది. కూలీలఖర్చులు, ట్రాక్టర్ల అద్దెలు, డీజిల్ ధరలు, విత్తనాలు, ఎరువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. పెట్టుబడి రెట్టింపవుతున్నా దానికి తగ్గట్టుగా పంటకు మద్దతుధర లభించడం లేదు. మార్కెట్లలో దళారుల వ్యవస్థ, సిండికేట్లుగా మారిన వ్యాపారులు రైతు శ్రమను దోచుకుంటున్నారు. ఎంతో కష్టపడి పండించిన పంటను తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన దుస్థితి రైతుది. పెట్టుబడులు పెరిగి, పంట చేతికిరాక, వచ్చిన పంటకు సరైన ధర దక్కకపోయేసరికి రైతు పూర్తిగా అప్పుల్లో మునిగిపోతాడు. బ్యాంకుల నుండి రుణాలు దొరకని చిన్న, సన్నకారు రైతులు గ్రామీణ వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తారు. వారు విధించే చక్రవడ్డీలు చెల్లించలేక, తెచ్చిన అప్పులు తీరే మార్గం కనిపించక సమా జంలో గౌరవం కోల్పోతామనే భయంతో ఎంతో మంది రైతులు పురుగుల మందుతాగి తనువు చాలిస్తున్నారు. ఇంకొందరు ఉరివేసుకుని బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఒక అన్నదాత ఆత్మహత్య కుటుంబాలనే కాకుండా దేశాన్నే కుదిపేసే పెను విషాదమని ఈ సమాజం గుర్తించలేకపో తుంది. రైతు లేకపోతే దేశానికి ఆహార భద్రతలేదు. అన్నదాత సుఖీభవ అనేది కేవలం నినాదంగా మిగిలిపోకూడదు. ప్రభుత్వం, సమాజం కలిసి కట్టుగా రైతుకు అండగా నిలవాలి. వ్యవసాయాన్ని కేవలం జీవనాధారంగానే కాకుండా ఒక లాభసాటి రంగంగా మార్చినప్పుడే దేశానికి నిజమైన ప్రగతి సాధ్యమవుతుంది. ●

# డ్రగ్స్ నియంత్రణపై అవగాహన సదస్సు

గుంటూరు క్రైమ్, జూన్25, ప్రభాతవార్త: వీఐటీఏపీ యూనివర్సిటీలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం – 2026 ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని, వీఐటీఏపీ యూనివర్సిటీలో ఈగల్, గుంటూరు జిల్లా పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో "మాదకద్రవ్యాల నిర్మూలన – యువత సాధికారత" అంశంపై భారీ అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వ్యసనం యువత భవిష్యత్తును, కుటుంబ వ్యవస్థను, సమాజ పురోగతిని దెబ్బతీసే మహమ్మారిగా మారిందని పేర్కొన్నారు. యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాదకద్రవ్యాల నిర్మూలనకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రవ్యాప్తంగా కఠిన చర్యలు చేపడుతోందని తెలిపారు. ముఖ్యంగా గత మూడు నుండి నాలుగు దశాబ్దాలుగా ఏజెన్సీ, ఆంధ్ర–ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో సుమారు 25 వేల ఎకరాల్లో విస్తరించి ఉన్న అక్రమ గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించడం రాష్ట్ర పోలీస్ శాఖ సాధించిన చారిత్రాత్మక విజయమని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వలు, విక్రయాలు, వినియోగంపై నిరంతరం నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకుంటున్న ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖను, ముఖ్యంగా ఈగల్ బృందాలను హోంమంత్రి అభినందించారు. విద్యార్థులు మాదకద్రవ్యాల వ్యతిరేక ఉద్యమానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారి తమ స్నేహితులు, కుటుంబ సభ్యులు మరియు సమాజంలో అవగాహన కల్పించాలని హోంమంత్రి పిలుపునిచ్చారు. ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ మాట్లాడుతూ నిరంతర నిఘా, ఇంటెలిజెన్స్ ఆధారిత ఆపరేషన్లు, ప్రజల భాగస్వామ్యంతోనే రాష్ట్రంలో జీరో గంజాయి సాగు సాధ్యమైందని, యువత జీవితాలను రక్షించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. డాక్టర్ పి. అరుళ్మొళివర్మన్, వైస్ ఛాన్సలర్, వీఐటీఏపీ మాట్లాడుతూ విద్యాసంస్థలు బాధ్యతాయుత పౌరులను తీర్చిదిద్దే కేంద్రాలని, డ్రగ్స్ వ్యతిరేక సామాజిక ఉద్యమంలో భాగస్వామ్యం కావడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ డ్రగ్స్‌పై పోరాటం కేవలం పోలీసుల బాధ్యత




మాత్రమే కాదని, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, విద్యార్థులు, సమాజం సమిష్టిగా పనిచేసినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. అవగాహన, అప్రమత్తత, సమాజ భాగస్వామ్యమే మాదకద్రవ్యాల నిర్మూలనకు అత్యంత ప్రభావవంతమైన ఆయుధాలని పేర్కొన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు, డ్రగ్ డిటెక్షన్ కిట్స్ ద్వారా విస్తృత డ్రగ్ డిటెక్షన్ పరీక్షలు నిర్వహిస్తూ గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వాడకంపై పాల్పొనే వారిని గుర్తిస్తూ, చట్ట ప్రకారం కఠిన చర్యలను తీసుకుంటున్నామని ఈ కార్యక్రమంలో వివరించారు. జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలు, హాస్టళ్లు, ప్రజా ప్రదేశాలు, రవాణా కేంద్రాలు, అనుమానాస్పద ప్రాంతాల్లో నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ డ్రగ్స్ సరఫరా నెట్‌వర్క్‌లపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే విద్యార్థులు, యువత, తల్లిదండ్రుల్లో అవగాహన పెంపొందించేందుకు పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచి, ప్రజల భాగస్వామ్యంతో మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేస్తున్నామని తెలిపారు. డ్రగ్స్ సంబంధిత నేరాలపై ప్రత్యేక నిఘా, ఇంటెలిజెన్స్ సేకరణ, సమన్వయ చర్యలు చేపడుతూ యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా రక్షించేందుకు గుంటూరు జిల్లా పోలీసు నిరంతరం పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ఈగల్ సెల్ ఎస్పీ నగేశ్ బాబు విద్యార్థులు, అధ్యాపకులు, ఇతర పాల్గొనేవారితో మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్ రహిత భారతదేశ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఈగల్ సెల్ ఎస్పీ స్వరూప రాణి, వీఐటీఏపీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర, విద్యార్థి సంక్షేమ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఖదీర్ పాషా, పోలీసు అధికారులు, అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి జోగి రమేష్ స్టేట్‌మెంట్ రికార్డు చేసిన డీఎస్పీ

పొన్నూరు, జూన్ 25, ప్రభాతవార్త: ఐజీవల మండల పరిధిలోని మామిళ్ళపల్లి జరిగిన మొక్కజొన్న గోదాము విషయంలో మాజీ మంత్రి జోగి రమేష్ రికార్డును తెనాలి డిఎస్పీ జనార్ధనరావు రికార్డు చేశారు. మామిళ్ళపల్లిలో మొక్కజొన్నల గోదామును అధికారులు అక్రమంగా సీజ్ చేయడం జరిగింది. ఆ సందర్భంలో రైతుల పక్షాన, రైతులకు మద్దతుగా వివిధ ప్రాంతాల నుంచి వైకాపా నాయకులు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు మామిళ్ళపల్లి గ్రామానికి వచ్చి సంఘీభావం తెలిపారు. ఈ



నేపథ్యంలోనే మామిళ్ళపల్లి గ్రామానికి నాయకులను రానివ్వకుండా పోలీసులు ప్రతిఘటించడం వంటి సంఘటనలు జరిగాయి. ఈ క్రమంలోనే పోలీసులు రైతులపై, కూలీలపై, ఎస్సీ మహిళా కూలీలపై అసభ్యకరంగా ప్రవర్తించినట్లు గ్రామానికి చెందిన పలువురు మహిళా రైతులు, సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ, వైకాపా ఎంపీలు ఢిల్లీ వెళ్ళి నేషన్ హ్యూమన్ రైట్స్ కమీషన్‌ను కలిసి ఇక్కడ జరిగిన సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్పింగులు, ఫోటోలను అందజేశారు. అందుకు స్పందించిన ఎన్‌హెచ్‌ఆర్సీ రాష్ట్ర డీజిపికి, జిల్లా ఎస్పీకి ఈ సంఘటనపై వివరణ కోరారు. దీంతో రాష్ట్ర, జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తెనాలి డిఎస్పీ జనార్ధనరావు సంఘటనకు సంబంధించిన వివరాలను నమోదు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తెనాలి డిఎస్పీ ఇబ్రహీంపట్నంలోని జోగి రమేష్ నివాసానికి వెళ్ళి రమేష్ స్టేట్ మెంట్‌ను రికార్డు చేసినట్లు తెలిసింది. జోగి రమేష్ పోలీసులు వ్యవహరించిన తీరుపై అన్ని వివరాలను, ఫోటోలను, వీడియోలను కూడా డిఎస్పీకి అందించినట్లు తెలియవచ్చింది.

## రైతులకు మేలు చేయడమే ప్రభుత్వ ధ్యేయం

పొన్నూరు, జూన్ 25, ప్రభాతవార్త: రైతులకు మేలు చేయడమే కూటమి ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని మన్నవ గ్రామంలో నూతనంగా రూ.7కోట్ల నిధులతో నిర్మాణం చేస్తున్నటువంటి ఎత్తిపోతల పథకాన్ని ఎమ్మెల్యే నరేంద్ర పరిశీలించారు. ఈ ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీటి ప్రయోజనాలు చేకూర్చడమే ప్రధానోద్ధేశముగా



పనిచేస్తున్నామన్నారు. స్వర్గీయ మాజీ మంత్రి ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి ఎత్తిపోతల పథకం(లిఫ్ట్ ఇరిగేషన్)ను పరిశీలించిన ఆయన పలు సూచనలను చేశారు. సాగునీటి ప్రాజెక్టు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జిల్లా పరిషత్ నిధులు రూ.40లక్షలతో అభివృద్ధి చేస్తున్నటువంటి సత్రం చెరువు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. అభివృద్ధి పనులను అధికారులు క్రమపద్ధతిలో వేగవంతం చేసి వినియోగంలోకి తెచ్చే విధంగా అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, చలమశెట్టి సీతారామయ్య, బండ్లమూడి చింపిరయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# గుంటూరు వార్త

# సర్... పై సందేహాల నివృత్తికై ఈ నెల 27, 28న స్పెషల్ క్యాంపెయిన్ డే

### నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్‌ఓ మయూర్ అశోక్

గుంటూరు కార్పొరేషన్, జూన్ 25 ( ప్రభాత వార్త ) : గుంటూరు నగర కార్పొరేషన్ పరిధిలో ప్రస్తుతం జరుగుతున్న సర్ పై సందేహాల నివృత్తికై ఈ నెల 27, 28న ప్రత్యేక క్యాంపెయిన్ డే నిర్వహించడం జరుగుతుందని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్‌ఓ మయూర్ అశోక్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్)




కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయడం కోసం ఈ నెల 27, 28 తేదీల్లో ప్రత్యేక డిజిటలైజేషన్ శిబిరాలు నిర్వహించి, బిఎల్‌ఓలు ఇంటింటికీ సేకరించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకోనున్నామన్నారు. నగరంలో 2025 ఓటరు జాబితాలోని ఓటర్లను 2002 ఎన్నికల జాబితాతో అనుసంధానం చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ప్రస్తుతం ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ సంతృప్తికరంగా ఉన్నప్పటికీ, వాటి డిజిటైజేషన్ పురోగతి ఆశించిన స్థాయిలో లేనందున శనివారం, ఆదివారాలు ప్రత్యేక క్యాంపెయిన్ డేస్ ఏర్పాటు చేస్తున్నామని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సంబందిత బిఎల్‌ఓలు అందుబాటులో ఉండి ఓటర్ జాబితా సవరణపై సందేహాలను కూడా నివృత్తి చేస్తారని తెలిపారు. బిఎల్‌ఓలు నిర్దేశిత సమయంలో పోలింగ్ కేంద్రంలో ఉండేలా సూపర్వైజరీ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించామన్నారు. నగరంలోని ఓటర్లు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని తప్పుల్లేని ఓటర్ జాబితా తయారీకి సహకరించాలని కోరారు. గురువారం నాటికి గుంటూరు తూర్పు నియోజకవర్గంలో మొత్తం 2,52,062 ఓటర్లకు గాను 2,39,246 ఫారాలను (94.92 శాతం) పంపిణీ చేసి, అందులో 9,342 ఫారాలను డిజిటలైజ్ చేశామని తెలిపారు. అలాగే గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో మొత్తం 2,78,555 ఓటర్లకు గాను 2,70,605 ఫారాలను (97.15 శాతం) పంపిణీ పూర్తి చేసి, వాటిలో 8,620 ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేశామని వివరించారు.

## వెంకటరత్నంకు పీహెచ్‌డి ప్రదానం



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూన్25, ప్రభాతవార్త: ఏఎన్‌యులోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో పరిశోధన చేసినదుకు గంజి వెంకటరత్నంకు పీహెచ్‌డి ప్రధానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ ఆచార్య పి.సుధాకర్ తెలిపారు. 'ఎ నావెల్ క్రెడిట్ కార్డ్ ఫ్రాడ్ డిటెక్షన్ ఫ్రేమ్‌వర్క్ కంబైనింగ్ షఫల్డ్ షెఫర్డ్ పొలిటికల్ ఆప్టిమైజేషన్ అండ్ జడ్ ఎఫ్ నెట్‌వర్క్స్' అనే అంశంపై డాక్టర్ సిహెచ్.అపర్ణ పర్యవేక్షణలో పీహెచ్‌డి పూర్తిచేశారు. వెంకటరత్నం వికెఆర్, విఎన్‌బి అండ్ జికె ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతిగా విధులు నిర్వహిస్తున్నారు. గురువారం వీసి గంగాధరరావు నుంచి పీహెచ్‌డి పట్టాను అందుకున్నారు.

## ఏఎన్‌యును సందర్శించిన అంతర్జాతీయ యోగా నిపుణులు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూన్25, ప్రభాతవార్త: ఏఎన్‌యులోని ఫైన్ ఆర్ట్స్ విభాగంను గురువారం అంతర్జాతీయ యోగా నిపుణుల బృందం సందర్శించారు. ఇందులో దినాహ్ రోడ్రిగ్స్, కార్లా ఇటాలియానా, అడెలా బబ్లికోవా, పిఎన్‌కె.శ్రియా, తాళ్లూరి మహేంద్రలు ఉన్నారు. ఫైన్ ఆర్ట్స్



విద్యార్థులు రూపొందించిన చిత్రాలు, శిల్పాలు, ఇతర కళాఖండాలను పరిశీలించి విద్యార్థుల సృజనాత్మకతను, కళాత్మక నైపుణ్యాన్ని అభినందించారు. విద్యార్థుల కళాఖండాలు తమను ఎంతగానే ఆకట్టుకున్నాయన్నారు. ఈ సందర్భంలో ఎస్‌పి. ఎంఎస్‌ఎస్.అశోక్‌బాబు, విభాగం అధ్యాపకులు పి.దేవకాంత్, బి.జాన్‌రత్నబాబు, బి.శేఖర్‌బాబు, వి.వీరయ్యలు యోగా బృందాన్ని సన్మానించారు.

## పీజీ, బియిడి పరీక్షల సంస్కరణలపై శ్వేతపత్రం ఇవ్వండి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూన్25, ప్రభాతవార్త: ఏఎన్‌యు పరిధిలో గత రెండు సంవత్సరాలుగా జరిగిన బియిడి, పీజీ పరీక్షల సంస్కరణలపై శ్వేతపత్రం విడుదల చేయాలని వైఎస్‌ఆర్‌సిపి విద్యార్థి విభాగం ఏఎన్‌యు ఇన్‌చార్జ్ డా. పంతగాని రమేష్ డిమాండ్ చేశారు.




బుదవారం పీజీ, బియిడి పరీక్షల్లో నూతన సంస్కరణలు తీసుకొచ్చామని పత్రికా ప్రకటన ఇచ్చిన ఇన్‌చార్జ్ కోఆర్డినేటర్ తాము అడిగే ప్రశ్నలకు అదే పత్రికా ముఖంగా సమాధానం ఇవ్వాలని గురువారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. రమేష్ మాట్లాడుతూ సంస్కరణలు అంటే ఇవేనా..! అంటూ బియిడిలో సెమిస్టర్‌కు 90 రోజుల తరగతులు నిర్వహణ అమలు చేయడం!, బియిడిలో ఒకే ప్రశ్న రెండుసార్లు ముద్రించడం, ఎంఎస్సీ 3వ సెమిస్టర్‌లో మోడల్ పేపర్‌లనే ప్రశ్నాపత్రాలుగా ఇవ్వడం, పీజీ జవాబుపత్రాలు మూల్యాంకనం ఎన్నిసార్లు చేస్తున్నారు.. తనకు నచ్చిన వారికి ఎక్కువ అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై ఇన్‌చార్జ్ కోఆర్డినేటర్ పత్రికా ముఖంగా శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. వీసి గంగాధరరావు, రెక్టార్ శివరాం ప్రసాద్, రిజిస్ట్రార్ సింహాచలంలు ప్రత్యేక కమిటీ ద్వారా విచారణ చేపట్టాలని కోరారు. లేకుంటే వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కమిటీ వేసి చట్టపరమైన విచారణ చేపిస్తామన్నారు.

## 28న అవగాహన...లో డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి తో ఇష్టాగోష్టి

గుంటూరు కల్చరల్, జూన్ 25, ప్రభాతవార్త : అవగాహన సంస్థ గత 18సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఆరోగ్యసభలు 401లోకి ప్రవేశిస్తున్న సందర్భంగా ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డితో ఇష్టాగోష్టి కార్యక్రమం ఏర్పాటు చేసింది. జూన్ 28 ఆదివారం ఉదయం 11గంటలకు స్థానిక తాలుకా కార్యాలయ ఆవరణలోని పెన్షనర్స్ అసోసియేషన్ మీటింగ్ హాల్లో ఆరోగ్యసభ జరుగుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

గుంటూరు క్రైమ్, జూన్25, ప్రభాతవార్త: గుంటూరు జిల్లా ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం చర్యలు చేపడుతోంది. ఇటీవల కాలంలో మ్యాట్రిమోనీ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, మెసేజింగ్ యాప్‌ల ద్వారా పరిచయాలు పెంచుకుని, వివాహం పేరుతో ప్రజలను మోసం చేసే సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచిస్తున్నారు. మ్యాట్రిమోనీ మోసాల్లో సాధారణంగా ఉపయోగించే పద్ధతులు మ్యాట్రిమోనీ సైట్లు లేదా సోషల్ మీడియా ద్వారా పరిచయం పెంచుకుని నమ్మకం సంపాదించడం. విదేశాల్లో ఉద్యోగం చేస్తున్నట్లు లేదా ఉన్నత హోదాలో ఉన్నట్లు తప్పుడు వివరాలు చెప్పడం. వివాహం చేసుకుంటానని నమ్మించి, బహుమతులు పంపుతున్నానని చెప్పి కస్టమ్స్ ఛార్జీలు, క్లియరెన్స్ ఫీజులు లేదా ఇతర కారణాలు చూపి డబ్బులు అడగడం. అత్యవసర పరిస్థితి, అనారోగ్యం లేదా పెట్టుబడుల పేరుతో ఆర్థిక సహాయం కోరడం. వ్యక్తిగత ఫోటోలు, పత్రాలు, బ్యాంకు వివరాలు మరియు ఓటిపి లను సేకరించి మోసాలకు పాల్పడడం.



**ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు:**

సోషల్ మీడియా లేదా మ్యాట్రిమోనీ ద్వారా పరిచయమైన వ్యక్తుల వివరాలను పూర్తిగా ధృవీకరించుకోండి. వ్యక్తిగతంగా కలుసుకోకుండా లేదా కుటుంబ సభ్యులతో నిర్ధారణ చేసుకోకుండా డబ్బులు పంపవద్దు. మీ బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్, సీవివి, ఓటిపి వంటి గోప్య సమాచారాన్ని ఎవరికీ చెప్పవద్దు. అపరిచితులు పంపే లింకులను క్లిక్ చేయవద్దు. తీ।గిదివీ।వి, నీవీళినిశ్రీ, ఆన్‌లైన్ పెట్టుబడుల ద్వారా అధిక లాభాలు వస్తాయని చెప్పే వారి మాటలు నమ్మవద్దు. సీబీఐ, ఈడీ, కస్టమ్స్ పోలీస్ అధికారులు లేదా ఇతర ప్రభుత్వ సంస్థల పేరుతో వీడియో కాల్స్ చేసి బెదిరించి డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. ఫేస్ బుక్, వాట్సప్, ఇంస్టాగ్రామ్, (ట్విట్టర్) వంటి సోషల్ మీడియా వేదికలలో అపరిచితుల స్నేహ అభ్యర్థనలను అంగీకరించేటప్పుడు జాగ్రత్త వహించండి. మీ ఫోటోలు, వ్యక్తిగత వివరాలు, బ్యాంకు సమాచారం వంటి సున్నితమైన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పంచుకోవద్దు. ఉద్యోగాలు, వివాహాలు, విదేశీ ప్రయాణాలు లేదా బహుమతుల పేరుతో వచ్చే ఆఫర్లను పూర్తిగా పరిశీలించండి. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయండి ..


## ఎమర్జెన్సీ భారత దేశ చరిత్రలో ఒక చీకటి రోజు.

గుంటూరు విద్య జూన్ 25 ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు తిరుపతిరావు అధ్యక్షతన బ్రాడీపేట లోని శ్రీ మేధా కళాశాలలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్త గా బిజెపి సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు హాజరైనారు. ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజాస్వామ్య హక్కులను కాల రాసిన రోజు ఎమర్జెన్సీ కాలమని చెప్పారు. విద్యార్థినీ విద్యార్థులు ఎమర్జెన్సీ రోజుల గురించి తెలుసుకోవాలని సూచించారు. జిల్లా




అధ్యక్షులు తిరుపతిరావు మాట్లాడుతూ అనేక మంది జాతీయ నాయకులు ఎమర్జెన్సీ నాడు అరెస్టయ్యారని దేశ చరిత్రలోనే ఒక మరువని రోజు అని అన్నారు. జాతీయ స్పైసెస్ బోర్డ్ మెంబర్ కొత్తూరు వెంకట సుబ్బారావు మాట్లాడుతూ జాతీయ సంవిధానం హత్య దివస్ గా పిలుపునివ్వాలని కోరారు. జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ దార అంబేద్కర్ మాట్లాడుతూ ఎమర్జెన్సీ కాలం భారతదేశ అధ్యయనంలో చీకటి యుగమని ప్రస్తుతం మోడీ గారి పాలనలో స్వర్ణ యుగాన్ని చూస్తున్నామని అన్నారు. ఎమర్జెన్సీ సమయంలో అరెస్ట్ అయిన సాంబశివరావు ని శ్రీ మేధా విద్యార్థులు మరియు బిజెపి నాయకులు దృశ్యాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు స్వరూప రాణి , జిల్లా కార్యదర్శి నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి బజరంగ్ రామకృష్ణ, కొక్కెర శ్రీనివాస్, సరోజినీ, బెహ్రా గాయత్రి, మల్లాల లక్ష్మణ్, షేక్ సాంబశివరావు, తురక రామారావు, మోర్చా అధ్యక్షులు, శ్రీ మేధా విద్యార్థులు వివిధ విభాగాల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామివారికి పచ్చ కర్పూర అలంకారం



గుంటూరు విద్య జూన్ 25 ప్రభాతవార్త : గుంటూరు కొత్తపేటలోని శ్రీ జగన్నాథ స్వామి వారి దేవస్థానం నందు శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవములలో భాగముగా గురువారం శ్రీ వేణుగోపాల స్వామి వారికి పచ్చ కర్పూర అలంకారం ఉదయం 10.00 గం.లకు లక్ష్మీ సుదర్శన హోమం రాత్రి 7.00 గం.లకు ఎదుర్కోలా ఉత్సవం, గజవాహన సేవ రాత్రి 8.00 గం.లకు శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి తిరు కళ్యాణం నిర్వహించడమైనది దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్యనిర్వాహణధికారి టి. సుభద్ర పర్యవేక్షణ .

## రోటరీక్లబ్ సేవలు ఎనలేనివి: ఎమ్మెల్యే ధూళిపాళ్ళ


పొన్నూరు, జూన్ 25, ప్రభాతవార్త: రోటరీక్లబ్ సేవలు ఎనలేనివని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. జీబీసీ రోడ్డులోని చాణక్య పబ్లిక్ స్కూల్ వద్ద నూతనంగా నిర్మించిన రోటరీక్లబ్ భవనాన్ని, కార్యాలయాన్ని, అక్కడ ఏర్పాటు చేసిన గదులను గురువారం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. రోటరీక్లబ్ సమాజ సేవలో ఎప్పుడూ ముందుంటూ విద్య, వైద్యం,



పరావరణ పరిరక్షణ, రక్తదాన శిబిరాలు, పలు సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో గుర్తింపు పొందిందన్నారు. రోటరీక్లబ్ సభ్యులు చేస్తున్న సేవలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు ఎమ్మెల్యే నరేంద్రకుమార్ చెప్పారు. ఈసందర్భంగా ఏడుగురు లబ్దిదారులకు తోపుడు బండ్లు, ఏడుగురికి గ్యాస్ లాండ్రి మిషన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థలదాత అయినంపూడి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు, రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గుప్తా, యాసం వీరయ్య, మాజీ అధ్యక్షులు బండారుపల్లి శ్రీనివాసరావు, డాక్టర్ రవి రాకేష్‌దేవ్, నన్నపనేని బాలకృష్ణ, రోటరీక్లబ్ ఆర్జీ రాంప్రసాద్, వీరాస్వామి, నారాయణం మేఘనాథ్, కొత్తమాసు రామకృష్ణ, రాజేంద్రచౌదరి, ఆకుల సాంబశివరావు, బొర్రు రామారావు, శివరామకృష్ణ తదితరులున్నార్ణు, కొల్లిపర ఆంజనేయులు తదితరులున్నారు.

## తహశీల్దార్ శ్రీనివాసరావుకు సత్కారం

రేపల్లె, జూన్ 25, ప్రభాతవార్త:రెవెన్యూ దినోత్సవం సందర్భంగా రేపల్లె మండల తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు ఉత్తమ రెవెన్యూ అధికారిగా ప్రశంసాపత్రం పొందిన నేపథ్యంలో గురువారం ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఎపిసిపిఎస్ఇఎ బాపట్ల జిల్లా అధ్యక్షుడు జి.మురళీమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య రెవెన్యూ శాఖ వారధిలా పనిచేస్తున్నదని చెప్పారు. ప్రజలకు వేగవంతమైన సేవలు అందిస్తున్న శ్రీనివాసరావు ప్రతిభకు తగిన ప్రతిఫలం దక్కిందన్నారు. ప్రతి ఉద్యోగికి ఆదర్శప్రాయంగా శ్రీనివాసరావు నిలిచారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నిరంజన్, అంబటి జాకబ్, భాస్కర్, చంద్రశేఖర్, నాగరాజు, రాంబాబు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## జగన్‌వి విద్వేష రాజకీయాలు.. చంద్రబాబువి పదికాలాలు ప్రజల మనసుల్లో నిలిచే అభివృద్ధి రాజకీయాలు : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జూన్ 25,ప్రభాతవార్త: నిరుద్యోగులతో పాటు.. ఉద్యోగులను జగన్ నమ్మించి వంచించాడు. సీపీఎస్ రద్దుపై ఐదేళ్ల కట్టుకథలు చెప్పి, ఉద్యోగుల నోట్లో మట్టికొట్టాడు. ప్రశ్నించారన్నా అక్కసుతో ఉపాధ్యాయులపై కక్ష సాధింపులకు పాల్పడ్డాడు.వారంలో రద్దు చేస్తామని,



కమిటీల ఏర్పాటని కట్టుకథల చెప్పి కాలం వెళ్ల బుచ్చాడు. ప్రజా సంక్షేమంతో పాటు.. ఉద్యోగుల సంక్షేమం, భద్రతకు కూటమిప్రభుత్వం కట్టుబడింది. ఓపీఎస్ విధానం అమలుతో వేలమంది ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపింది. ఆర్థిక సమస్యలున్నా, రాష్ట్రం పరిస్థితి బాగోలేకకపోయినా, ఉద్యోగుల ప్రయోజనాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉదారంగా వ్యవహరించి పెద్ద మనసు చాటుకోవడం నిజంగా అబినందనీయం. ముఖ్యమంత్రి తమకు ఎంత మేలుచేశారో, ఉద్యోగుల అంతకు రెట్టింపు మేలు ప్రజలకు చేయాలని, వారి సమస్యల పరిష్కారంలో నిబద్ధత, చిత్తశుద్ధితో వ్యవహరించాలని కోరుతున్నాం. ఐదేళ్ల అరాచక పాలనలో ప్రజలతో పాటు, ఉద్యోగులను వంచించిన పచ్చి మోసగాడిగా జగన్ నిలిచాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తానని చివరకు ప్రభుత్వ ఉద్యోగుల నోట్లో మట్టి కొట్టాడు. అధికారంలో అన్ని వర్గాల బతుకుల్ని రోడ్డుకు ఈడ్చిన, ఇప్పుడు హాయిగా ప్యాలెస్ లలో విశ్రాంతి తీసుకుంటూ, ప్రశాంతమైన రాష్ట్రంలో చిచ్చుపెట్టేందుకు ప్రణాళికలు వేస్తున్నాడు. కూటమి ప్రభుత్వంలో కొనసాగుతున్న అభివృద్ధి జోరు, ప్రజా సంక్షేమ తీరు సహించలేకే రాష్ట్రంలో కుట్రలకు జగన్ తహతహలాడుతున్నాడు. జగన్ పాల పొంగు వంటి తాత్కాలిక ప్రయోజనాలిచ్చే విద్వేష రాజకీయాల్ని నమ్ముకుంటే, చంద్రబాబు పదికాలాలు ప్రజల మనసుల్లో నిలిచే అభివృద్ధి, సంక్షేమ రాజకీయాలు అమలు చేస్తున్నారు. తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికే జగన్ కుల రాజకీయాలు చేస్తున్నాడు గతంలో ఎన్నికల్లో లబ్ధికోసం తన పార్టీ శ్రేణులతో అత్యంత హేయంగా పవన్ కల్యాణ్ పై పని గట్టుకొని మరీ తాను చేయించిన వ్యక్తిగత రాజకీయ విమర్శలే తన పతనానికి పునాదులేశాయని ఇప్పటికీ వైసీపీ అధినేత గ్రహించకపోతే ఎలా? అభివృద్ధి, ప్రజా సమస్యలపై మాట్లాడే ధైర్యం లేని తన అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకే.. జగన్ కుల, మత రాజకీయాలతో ప్రజల మధ్య గోడలు కట్టే ప్రయత్నాలు చేస్తున్నాడు. ప్రజల మనసులు గెలిచిన నాయకులపై చేసే కువిమర్శలు, కుట్రలు తన మెడకే చుట్టుకుంటాయని నిజాన్ని తెలుసుకోకుంటే జగన్ ఎప్పటికీ ప్రజలకు చేరువ కాలేడు." అని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

### ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో జూన్ 30న మరో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం


చిలకలూరిపేట, జూన్ 25,ప్రభాతవార్త: మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మే 29న చిలకలూరిపేటలోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో ప్రత్తిపాటి శరత్ ఆధ్వర్యంలో ప్రముఖ శంకర్ కంటి



వైద్యశాల సహకారంతో 43వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించిన విషయం తెలిసిందే. ఆ శిబిరంలో కొందరు లబ్ధిదారులు వివిధ కారణాల వల్ల అవకాశాన్ని వినియోగించుకోలేకపోవడంతో, వారి కోసం ఈ నెల 30వ తేదీన మరోసారి మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రత్తిపాటి ఫౌండేషన్ కన్వీనర్ కంచర్ల శ్రీనివాసరావు తెలిపారు.అలాగే మే 29న నిర్వహించిన మెగా కంటి వైద్య శిబిరంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనగా, కొందరు వివిధ కారణాల వల్ల పరీక్షలు చేయించుకోకుండా వెనుదిరిగిన విషయం మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి వెళ్లిందన్నారు. దీనిని గమనించిన ప్రత్తిపాటి పుల్లారావు, ఎవరూ వైద్య సేవలకు దూరం కాకూడదనే ఉద్దేశంతో పట్టణ, నియోజకవర్గ ప్రజలకు మరో అవకాశం కల్పించాలని నిర్ణయించి, జూన్ 30వ తేదీన మరో మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించాలని తనకు ఆదేశాలు జారీ చేసినట్లు కంచర్ల శ్రీనివాసరావు వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మే 29న నిర్వహించిన శిబిరానికి హాజరు కాలేకపోయిన వారు ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలని కోరారు. శిబిరంలో కంటి పొరలు, కంటి శుక్రాలు (క్యాటరాక్ట్), రెటీనా సంబంధిత వ్యాధులు, రెటీనా డిటాచ్మెంట్ వంటి సమస్యలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.అదేవిధంగా మే 29న జరిగిన శిబిరంలో పరీక్షలు చేయించుకుని శస్త్రచికిత్సలు పొందిన వారు కూడా మరోసారి ఈ శిబిరానికి హాజరై ఫాలోఅప్ పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## 29న చిలకలూరిపేట లోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో 'వన్ మంత్ - వన్ విలేజ్ - ఫోర్ విజిట్స్' కార్యక్రమం..

చిలకలూరిపేట, జూన్ 25,ప్రభాతవార్త: ఈనెల 29న చిలకలూరిపేట లోని ప్రత్తిపాటి గార్డెన్స్ నందు వన్ మంత్ – వన్ విలేజ్ – ఫోర్ విజిట్స్" కార్యక్రమం..ఉదయం 10 గంటల నుంచి 01గంట వరకు



ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించనున్న జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా... "ఒక నెల – ఒక గ్రామం – నాలుగు సందర్శనలు" కార్యక్రమంలో భాగంగా ఈ నెల 29న చిలకలూరిపేట లో ప్రత్తిపాటి గార్డెన్స్ నందు ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు "ఒక నెల – ఒక గ్రామం – నాలుగు సందర్శనలు" కార్యక్రమాన్ని ఈ నెల చిలకలూరిపేట నియోజకవర్గ స్థాయి లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. నరసరావుపేట లోని కలెక్టరేట్ లో యధావిధిగా ప్రజాసమస్యల ప్రజావేదిక కార్యక్రమం జరుగుతుంది అని తెలిపారు .ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి ,మండల స్థాయి అన్ని శాఖల అధికారులు పాల్గొనాలి అని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## రైతులకు అవగాహన కార్యక్రమం

చిలకలూరిపేట, జూన్ 25,ప్రభాతవార్త: చిలకలూరిపేట మండలంలోని మానకొండ వారి పాలెం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆత్మ తరపున రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ సైంటిస్ట్, దీతితిగిగిది కోఆర్డినేటర్ ద్పీ.ఎం నగేష్ గారు మరియు వి సత్య గోపాల్ ప్రిన్సిపల్ సైంటిస్ట్



పల్నాడు వారు విచ్చేసి రైతులను ఉద్దేశించి మాట్లాడారు. నగేష్ గారు మాట్లాడుతూ ప్రస్తుతం చిలకలూరిపేట మండలంలో సాధారణ వర్షపాతం నమోదు అయినప్పటికీ ఎలె ని నో ప్రభావం ఉండే అవకాశం ఉంది గనుక రైతు సోదరులందరూ తక్కువ కాల వ్యవధి మరియు తక్కువ నీరుతో పండే పంటలను ఎంచుకోవాలని అందుకుగాను ఎక్కువగా అపరాల సాగు వైపు మొగ్గు చూపాలని, అలాగే ఆనవాయితీగా వస్తున్న పత్తి సాగును కూడా 150 రోజులకు మించి సాగు చేయకుండా అనంతరం పంట మార్పిడి వైపు మొగ్గు చూపాలని, అలాగే దుక్కిలో జుతిలీ పొడి 5ర్ణీ ఒక ఎకరాకు వేసుకున్నట్లయితే భూమిలో ఉన్న తేమశాతాని మొక్కకు అందిస్తుంది గనుక వేరు వ్యవస్థ దృఢంగా తయారవుతుందని అందువల్ల మొక్క ఎంతో ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు, సైంటిస్ట్ పి వి సత్య పాల్ , వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్ ప్రవీణ్, ప్రతాప్, తిరుమల కె శ్రీనివాసరావు, మరియు ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు

## ప్రపంచ మాదకద్రవ్య అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

చిలకలూరిపేట, జూన్ 25,ప్రభాతవార్త: రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గుంటూరు ఆదేశాల మేరకు చిలకలూరిపేట మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ మరియు ప్రిన్సిపల్ సివిల్ జూనియర్ డివిజన్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో ప్రపంచ




మాదకద్రవ్య అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అడిషనల్ సివిల్ జడ్జ్ జూనియర్ డివిజన్ కోర్టు ఆవరణలో న్యాయ జ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది ఈ సదస్సులో మాదకద్రవ్యాలు సేవించటం నేరమని వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని దాని వలన కలిగే పరిణామాలను గురించి కూడా వివరించారు.తదుపరి కోర్టు నుండి చౌత్రా సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో సే నోటు డ్రగ్స్ ఎస్ టు లైఫ్ అనే స్లొగన్స్ తో ర్యాలీ నిర్వహించినారు మాదకద్రవ్యాలు సేవించటం నేరమని ప్రతిజ్ఞ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎస్ ఏం సుభాని న్యాయవాదులు, పోలీసు వారు,కోర్టు సిబ్బంది మరియు ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరైనారు

## పరస్పర కేసులను నమోదు చేసుకుని రూరల్ పోలీసులు దర్యాప్తు

చిలకలూరిపేట, జూన్ 25,ప్రభాతవార్త: చిలకలూరిపేట రూరల్ మండల పరిధిలోని మానుకొండవారిపాలెం కాలనీలో నివాసం ఉంటున్న పోతునూరి రవిబాబు మరియు అతని బాబాయి అయిన పోతునూరి వెంకటేశ్వర్లు కు పోతవరం గ్రామ పరిధిలోని మంచినీటి చెరువు వద్ద గల ఈత చెట్లను గీసుకునే విషయంలో తగాదారాగా ఇరువురు వారి కుటుంబ సభ్యులతో కలిసి పరస్పర దాడులు చేసుకోగా రవి బాబుకు మరియు వెంకటేశ్వర్లుకు రక్త గాయాలు అయినవి అని ఇరువురు చిలకలూరిపేట ఏరియా ఆసుపత్రిలో చేరి ఇచ్చిన ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు ప్రకటన ద్వారా తెలిపారు

## రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చేబ్రోలు(పొన్నూరు), జూన్ 25,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, అర్హులైన రైతులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి జయలక్ష్మి కోరారు. చేబ్రోలు మండల పరిధిలోని నారాకోడూరు గ్రామంలో రైతన్న మీ కోసం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న



ప్రత్యేకాధికారి జయలక్ష్మి మాట్లాడుతూ ఏపిఏఐఎంఎస్ 2.0యాప్ ద్వారా మాత్రమే ఎరువులు అందజేయడం జరుగుతుందన్నారు. రైతులు తమ వివరాలను యాప్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయాధికారి పి .ప్రియదర్శిని మాట్లాడుతూ ప్రతి డీలరు యాప్ ద్వారానే డిఎపి, యూరియా తదితరాలను అందజేయాల్సి ఉంటుందన్నారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, అధిక ధరలకు విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకొంటామన్నారు. రైతులు వ్యవసాయాధికారుల సూచనల మేరకు, భూమి స్వభావాన్ని బట్టి మాత్రమే ఎరువులు వాడాలని కోరారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతులు,ఎరువుల డీలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోటరీక్లబ్ సేవలు ఎనలేనివి

పొన్నూరు, జూన్ 25,ప్రభాతవార్త: రోటరీక్లబ్ సేవలు ఎనలేనివని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. జీబీసీ రోడ్డులోని చాణక్య పబ్లిక్ స్కూల్ వద్ద నూతనంగా నిర్మించిన రోటరీక్లబ్ భవనాన్ని, కార్యాలయాన్ని, అక్కడ ఏర్పాటు చేసిన గదులను గురువారం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. రోటరీక్లబ్ సమాజ సేవలో ఎప్పుడూ ముందుంటూ విద్య, వైద్యం, పరావరణ పరిరక్షణ, రక్తదాన శిబిరాలు, పలు సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో గుర్తింపు పొందిందన్నారు. రోటరీక్లబ్ సభ్యులు చేస్తున్న సేవలను మనస్ఫూర్తిగా అభినంది స్తున్నట్లు ఎమ్మెల్యే నరేంద్రకుమార్ చెప్పారు. ఈసందర్భంగా ఏడుగురు లబ్ధిదారులకు తోపుడు బండ్లు, ఏడుగురికి గ్యాస్ లాండ్రి మిషన్లను



అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థలదాత అయినంపూడి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు, రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గుప్తా, యాసం వీరయ్య, మాజీ అధ్యక్షులు బండారుపల్లి శ్రీనివాసరావు, డాక్టర్ రవి రాకేష్‌దేవ్, నన్నపనేని బాలకృష్ణ, రోటరీక్లబ్ ఆర్జీ రాంప్రసాద్, వీరాస్వామి,నారాయణం మేఘనాథ్, కొత్తమాసు రామకృష్ణ, రాజేంద్రచౌదరి, ఆకుల సాంబశివరావు, బొర్రు రామారావు, శివరామకృష్ణ తదితరులున్నార్ణు, కొల్లిపర ఆంజనేయులు తదితరులున్నారు.


## ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వహించండి



కొల్లిపర,జూన్ 25 ప్రభాతవార్త: సచివాలయ సిబ్బంది మెరుగైన సేవలు అందించి..ప్రజల మన్ననలు పొందాలని డిప్యూటి ఎంపీడీవో దానయ్య అన్నారు.మంగళవారం మండల పరిధిలోని కొల్లిపరలో సచివాలయాలను ఆకస్మింగా తనిఖీ చేసి తగిన సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా దానయ్య మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ..ప్రతి దరఖాస్తును స్వీకరించి పరిశీలించాలన్నారు.సమయపాలన తప్పనిసరిగా పాటించాలన్నారు.

## ఆయుర్వేదంతో అన్ని రకాల వ్యాధులకు వైద్యం

కొల్లిపర,జూన్ 25 ప్రభాతవార్త: ఆయుర్వేద వైద్యం వలన ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని..వైద్యులను సంప్రదించి మందులను వాడుకోవాలని ఆయుర్వేద వైద్యాధికారి అర్చన అన్నారు.,గురువారం మ ఒడల కేంద్రం కొల్లిపర శ్రీషిర్డి సాయిబాబా మందిరంలో ఆయుర్వేద



వైద్యాధి కారులు ఉచిత మెడికల్ కా ్యంపు నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చన మాట్లాడుతూ ఆయుర్వేద వైద్య విధానంలో అన్ని రకాల వ్యాధులకు వైద్యం పొందవచ్చని తెలిపారు.కార్యక్రమంలో ఆయుర్వేద సిబ్బంది అరుణ,కృష్ణ,ఎ.కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు:జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట

రేపల్లె, జూన్ 25, ప్రభాతవార్త:ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుతున్న అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట స్పష్టం




చేశారు.బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ ఆదేశాల ప్రకారం గురువారం రేపల్లె పట్టణంలోని బి.వి.శేషగిరిరావు పంక్షన్ హాలులో పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా భావన వశిష్ట ప్రసంగిస్తూ పిజిఆర్ఎస్ కార్యక్రమాల వలన ప్రజలకు ప్రయోజనం చేకూరుతోందని చెప్పారు.రేపల్లె పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 61 మంది అర్జీలు అందజేశారని పేర్కొన్నారు.సమస్యలకు సంబంధించిన అర్జీలను ఆయా ప్రభుత్వ శాఖల అధికారులకు పంపి పరిష్కరిస్తామని ఆమె వెల్లడించారు రేపల్లె ఆర్డీవో బి.శ్రీదేవి,డిఆర్వో గంగాధర్ గౌడ్,డిఆర్డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ లవన్న,జిల్లా కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారి డి.మల్లికార్జునరావు,రేపల్లె తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు,మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి లక్ష్మి,మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్.రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీ వ్యాపారుల వేధింపులపై బాధితుల ఫిర్యాదు

రేపల్లె, జూన్ 25, ప్రభాతవార్త:రేపల్లె పట్టణంలో గురువారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ భావన వశిష్టకు వడ్డీ వ్యాపారుల వేధింపులపై బాధితులు ఫిర్యాదు చేశారు.బ్యాంకు ఎటిఎం కార్డులు,ఖాళీ చెక్కులు,ప్రామిశరీ నోట్లు స్వాధీనం చేసుకుని బెదిరింపులతో



అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారని 8వ వార్డు ఎస్సీ కాలనీకి చెందిన కార్మిక కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశారు.సుభానీ అనే వ్యక్తి వడ్డీ వ్యాపారం పేరుతో భారీ వడ్డీలు వసూలు చేస్తూ తమ కుటుంబాలను మానసిక,ఆర్థికమైన ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆందోళన వెలంబుచ్చారు. అప్పులు తీర్చినప్పటికీ ఇంకా బకాయి ఉందని తమ నుంచి తీసుకున్న ఎటిఎం కార్డులు,ప్రామిశరీ నోట్లు,బ్యాంకు చెక్కులు తిరిగి ఇవ్వడంలేదని సుభానీ,అతని భార్య మీరాబీ,తల్లిదండ్రులు ఇబ్బందులకు గురిచేస్తూ తమపై కేసులు పెడతామని భయపెడుతున్నారని తమకు న్యాయం చేయాలని జాయింట్ కలెక్టర్ భావన వవిష్ట దృష్టికి బాధితులు తీసుకువచ్చారు.అధిక వడ్డీ వ్యాపారుల ఆగడాల వలన సమస్యలతో సతమతమవుతున్నామని చర్యలు తీసుకోవాలని వై.వెంకటేశ్వరమ్మ,నాగరాజు,పోతురాజు,మాడుగుల లలిత,తుపాకుల రాఘవమ్మ,టి.కుమారి,నీలా రవిబాబు,కె.లంకమ్మ,వై. తిరుమలరావు,వై. దుర్గమ్మ,సిహెచ్.సువర్ణ,డి.శివశంకర్ తదితరులు అర్జీ అందజేశారు.భర్త చనిపోయి రెండు సంవత్సరాలు గడుస్తున్నా తమకు వితంతు పెన్షన్ మంజూరు కాలేదని రేపల్లె పురపాలక సంఘంలోని 23వ వార్డుకు చెందిన సైకం వెంకటేశ్వరమ్మ,నిజాంపట్నం మండలంలోని గుణ్ణంతిప్పకు చెందిన శొంఠి అంకమ్మలు జెసి భావన వశిష్టకు అర్జీలు అందజేశారు.రేపల్లె మండలంలోని సింగుపాలెంలో స్మశానవాటిక సమస్యను పరిష్కరించాలని నన్నెపాముల ఏసుపాదం,బత్తుల విజయరావులు అర్జీ సమర్పించారు.పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌లో నివసిస్తున్న 1500 కుటుంబాల ఇళ్ళకు డోర్ నెంబర్ కేటాయించాలని ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి కమిటీ కో కన్వీనర్ కె.నాంచారమ్మ,ఎస్‌కె షకీరా,సింధూదేవి,సిపిఎం నాయకులు సిహెచ్.మణిలాల్,కె.ఆశీర్వాదం తదితరులు జె.సి దృష్టికి తీసుకువచ్చారు.స్పందించిన జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## భవిష్యత్‌ను నాశనం చేసే డ్రగ్స్ జోలికి పోవద్దు

రేపల్లె, జూన్ 25, ప్రభాతవార్త: భవిష్యత్‌ను నాశనం చేసే డ్రగ్స్,మత్తు పదార్థాల జోలికి పోరాదని రేపల్లె మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో గురువారం డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.గంజాయి,




గుట్కా,పాన్‌పరాగ్ తదితర నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.విద్యార్థి దశలో ఎటువంటి దురలవాట్లకు బానిస కాకూడదని,చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రేపల్లె మండల న్యాయ సేవా అధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్లు వాగోలు బాబూరావు,రాచాబత్తుని శ్రీనివాసరావు,ఎస్.టి.అహ్మద్,కనపర్తి వెంకయ్య,ఎ.మోషే, అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపాలెం గ్రామంలో కేత్ బచావో అభియాన్ పై అవగాహన

యడ్లపాడు, జూన్ 25, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఉప్పరపాలెం గ్రామంలో దేశవ్యాప్తంగా ప్రారంభమైన కార్యక్రమం "కేత్ బచావో అభియాన్ 2026" గురించి అవగాహన సదస్సు గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క



ప్రధాన ఉద్దేశం వ్యవసాయ భూముల ఉత్పాదకతను కాపాడటం, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించటం. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త గంగా దేవి మాట్లాడుతూ సేంద్రియ పద్ధతిలో భూసారాన్ని పెంపొందించుకోవాలంటే పచ్చి రొట్ట పైర్లు, పంట అవశేషాలను కాల్చి వెయ్యకుండా కుళ్ళ బెట్టుకోవాలని, అలాగే జీవన ఎరువు మందుల వాడకం వలన రసాయన మందుల వాడకం 20 తగ్గుతుందని తెలియజేశారు. నేలలో సేంద్రీయ కర్బనం పెంచుకో వాలని తెలిపారు. అలాగే వివిధ ప్రభుత్వ పథకాలను వివరించారు. దుక్కి లో వేపపిండి వేసుకోవ్నడ వలన నేల ద్వార వ్యాప్తి చెందే తెగుళ్లను అలాగే నెలలో ఉన్న కోశస్థ దశల్లో ఉన్న పురుగుని కూడా అరికొట్టుకోవచ్చని తెలిపారు.నరసరావుపేట సహయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాస రావు మాట్లాడుతూ రసాయన ఎరువుల సమతుల్య వినియోగం, నీటి సంరక్షణ, శాస్త్రీయ పంట నిర్వాహణపై శిక్షణ ఇవ్వడం ద్వారా రైతుల ఆదాయం పెంచుతూ పర్యావరణాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. అలాగే నానో యూరియా, నానో డిఎపి వాడకం గురించి వివరించారు. మండల వ్యవసాయాధికారి అందే హరి ప్రసాద్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు, ఎల్ నేనో గురించి వివరించారు. ఈ ఖరీఫ్ పంట కాలంలో ఎరువుల లబ్యత, వాతావరణ పరిస్థితులు తెలుసుకొనుట కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రవేసపెట్టిన రైతు యప్‌ను వారి యొక్క స్మార్ట్ ఫోన్ లో ఇన్స్టాల్ చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఇఒ బి జీవుల నాయక్, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎ స్వామియేలు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఐకమత్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యం

పొన్నూరు, జూన్ 25,ప్రభాతవార్త: ఐకమత్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందన్న విషయాన్ని



ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు గ్రామంలోని గ్రామ దేవత శ్రీ నాగారూపమ్మ అమ్మవారి దేవస్థానము ఆవరణలో నూతనంగా నిర్మాణం చేసిన కళ్యాణ మండపాన్ని ఎమ్మెల్యే నరేంద్రకుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నూతన కళ్యాణ మండపం గ్రామస్తులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ కళ్యాణ మండపాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తొలుత అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులు అందుకొన్నారు. ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌కు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బండ్లమూడి బాబూరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల మేరకు సమస్యలు పరిష్కరిస్తాం

పొన్నూరు, జూన్ 25,ప్రభాతవార్త: ఓటర్ల జాబితా...పోలింగ్ స్టేషన్ల మార్పు....తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను నిబంధన మేరకు పరిష్కరిస్తామని సర్వ శిక్షా అడిషనల్ కోఆర్డినేటర్, డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గ ఓటు నమోదు అధికారి ఇడుపులపాటి పద్మావతి అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం



నియోజకవర్గస్థాయి అన్ని రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ప్రజల విజ్ఞప్తుల మేరకు, ప్రజాప్రయోజనార్థం నియోజకవర్గంలో పలు పోలింగ్ స్టేషన్లను మార్పు చేసేందుకు లేఖ ఇచ్చినట్లు చెప్పారు. అందులో పొన్నూరు మండలంలో 152,153, చేబ్రోలు మండలంలో 105,106,107,122,132, పెదకాకాని మండలంలో 6,43,44,45,66,68,73అని చెప్పారు. వీటిపై రాజకీయ పార్టీల నాయకుల అభిప్రాయాలను అడిగారు. అందుకు పలువురు వైకాపా నాయకులు తమకు కొంత సమయం కావాలని కోరారు. చేబ్రోలుకు సంబంధించిన కొన్ని స్టేషన్ల విషయంలో టిడిపి, వైకాపా నాయకులు వారికి సంబంధించిన వివరాలను వివరించారు. ఎమ్మెల్యే పోలింగ్ స్టేషన్లు ఎందుకు మార్చమని లేఖ ఇచ్చారో అందుకు సంబంధించిన కాపీని తమకు ఇచ్చినట్లయితే తాము కూడా అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించే అవకాశం ఉంటుందని కోరారు. అయితే ఎమ్మెల్యే ఇచ్చిన లేఖను అధికారులు మరొకరికి ఏ విధంగా ఇస్తారి టిడిపి నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అయితే ఈ లోగానే ఎప్పుడో ఎమ్మెల్యే ఇచ్చిన లేఖ వైకాపా నాయకులకు చేరింది. దీంతో ఈ అంశంపై టిడిపి నాయకులు అధికారుల తీరును తప్పుపట్టారు. తమ నాయకుడు, ఎమ్మెల్యే ఇచ్చిన లేఖను అవతల పార్టీ వారికి ఏ విధంగా ఇస్తారని ఓటు నమోదు అధికారిని ప్రశ్నించారు. దీంతో ఓటు నమోదు అధికారి ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకొంటామని చెప్పడంతో సమస్య సద్దుమణిగింది. సమావేశంలో తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్, తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ షేక్ కరీముల్లా, మునిసిపల్ పట్టణ ప్రణాళికాధికారి రఘురాం, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ నల్లపు మౌనిక, కంప్యూటర్ ఆపరేటర్లు సయ్యద్ లాల్, షేక్ సిరాజుద్దీన్,మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, టి.లక్ష్మీనారాయణచౌదరి, గణిపిశెట్టి రామకృష్ణ, మైలా వెంకటరామరాజు, గోపిశెట్టి వాసు, చింతలపూడి మురళీకృష్ణ, ఇమ్మానియేలు, కొల్లి శేషిరెడ్డి,కలపాల శ్రీనివాసరావు, గోవాడ వెంకటకృష్ణారావు, అందె దిలీప్, యాతాటి కిషోర్ తదితరులున్నారు.

## పోలింగ్ స్టేషన్లను జడ్పీ పాఠశాలలోనే కొనసాగించాలి

పొన్నూరు, జూన్ 25,ప్రభాతవార్త: మండల పరిధి వెల్లలూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాలలో ఉన్నటువంటి పోలింగ్ స్టేషన్లను అక్కడే కొనసాగించాలని కోరుతూ గ్రామస్తులు తహశీల్దార్ కార్యాలయంలో అర్జీని అందజేశారు. గతంలో గ్రామం నడిబొడ్డున స్పెషల్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించేవారని, అయితే అక్కడ పాఠశాల ఇరుకైనది కావడంతో ఓటు వేసేందుకు, మళ్ళీ తిరిగి వచ్చేందుకు ఒకే వాకిలి ఉండడంతో ఇబ్బంది కరంగా ఉంటుందన్నారు. గతంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగే సంఘటనలు జరగడంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మార్చినట్లు చెప్పారు. జడ్పీ పాఠశాలలో ఎలాంటి గొడవలకు తావులేకుండా ఉంటుందన్నారు. గతంలో అధికారులు వచ్చినప్పుడు కూడా బూత్‌ను మార్చవద్దని విన్నవించుకోడం జరిగిందన్నారు. మళ్ళీ మారుస్తున్నట్లు తెలియడంతో మార్చవద్దని అర్జీని అందజేస్తున్నట్లు చెప్పారు. అర్జీ అందజేసినవారిలో ఎంపిటీసి అంబటి రాఘవయ్య, వైకాపా మండలాధ్యక్షుడు చింతలపూడి మురళీకృష్ణ, మండల ముస్లీం మైనార్టీ నాయకుడు షేక్ మౌలాలి తదితరులున్నారు.

## బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం


పొన్నూరు, జూన్ 25,ప్రభాతవార్త: బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని జిల్లా బాలల పరిరక్షణాధికారి బి.విజయ్‌కుమార్ సూచించారు. స్థానిక కార్యాలయంలో గురువారం బాల్య వివాహాలు తదితర అంశాలపై జరిగిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రజల్లో బాల్యవివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, పిల్లల హక్కులు తదితర



అంశాలపై సమాజంలో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. బాల్య వివాహాలను ఎవరైనా ప్రోత్సహిస్తే శిక్షార్హులు అవుతారన్నారు. చిన్న తనంలోనే వివాహాలు చేయడం వల్ల ఎన్నో సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందన్నారు. ఎవరూ బాల్య వివాహాలను ప్రోత్సహించారాదన్నారు. ఎవరైనా ప్రోత్సహిస్తే ఇరువురి తల్లిదండ్రులతోపాటు, హాజరైన ప్రతి ఒక్కరిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా బాలలను పనుల్లో, కార్మాగారాల్లో, టీ దుకాణాల్లో పనులకు పెట్టుకున్నట్లయితే సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేయడంతోపాటు భారీ జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఎక్కడైనా జరుగుతుంటే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడిపిఓ సిహెచ్ ఉమామహేశ్వరి మాట్లాడుతూ బాలలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొనేందుకే ప్రభుత్వం 1098హెల్ప్‌లైన్ నెంబరును ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ నెంబరును గుర్తుంచుకొని అవసరమైనప్పుడు ఉపయోగించేవిధంగా ఆలోచన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలోఅంగన్‌వాడీ సూపర్‌వైజర్ పద్మజ, డీసిపిఓ, సోషల్ వర్కర్ రవి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాతల సహకారం మరువలేనిది

పొన్నూరు, జూన్ 25,ప్రభాతవార్త: నెల రోజుల పాటు వేసవిని దృష్టిలో ఉంచుకొని పాదచారులకు, ప్రయాణీకులకు మజ్జిగ సరఫరా చేయడం జరిగిందని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి బాపనపల్లి ప్రభాకర లక్ష్మీప్రసాదరావు అన్నారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి



పరిరక్షణ కమిటి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగస్వాములైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పొట్టి శ్రీరాములు పేరు మీద ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడమే వారికి మనమిచ్చే ఘనమైన నివాళి అని చెప్పారు. పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలన్నారు. తెలుగు ప్రజలు ఎన్నటికీ మరువని నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది పొట్టి శ్రీరాములు మాత్రమేనన్నారు. ముగింపు కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు కారుమూరి ప్రకాష్, అవ్వారు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజానికి కృషి చేయాలి

రాజుపాలెం, జూన్ 25 , ప్రభాతవార్త: ఈ నెల 28 న జరిగే పల్స్ పోలియోను విజయవంతంచేసి, పోలియో రహిత సమాజానీ చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విద్యాధికారులు డాక్టర్ రవితేజ నాయక్, డాక్టర్ రవి పాల్ కోరినారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందికి, అంగన్వాడీ కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమం లో డాక్టర్ రవితేజ నాయక్ మాట్లాడుతూ అన్నిశాఖల అధికారులు, సిబ్బంది సహకరించాలని, ఐదేళ్లలోపు పిల్లలను పల్స్ పోలియో కేంద్రాలు వద్దకు తీసుకువచ్చేలా ఐసీడీఎస్ సిబ్బంది స హకరించాలన్నారు. ఈకార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షలు జీవనరావు, హెల్త్ విజిటర్ ఉషారాణి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ప్రియదర్శిని, శిరీషా, జ్యోస్తన పాల్గున్నారు.



## ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫామ్ లు పంపిణీ: సత్తెనపల్లి ఆర్డీఓ



సత్తెనపల్లి, జూన్ 25 , ప్రభాతవార్త: రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశములు మేరకు 98సత్తెనపల్లి నియోజక వర్గ పరిధిలో మ్యాపింగ్ ఎన్యూమరేషన్ జరుగుతుండగా 25 వ తేది. నాటికి నియోజకవర్గ పరిధిలో 2,43,048 మంది ఓటర్లు గా నమోదు కాబడియుండగా.. 2,25,885 మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫామ్ లు పంపిణీ చేయబడి ..52067 మంది ఓటర్ల వివరములు డిజిటలైజేషన్ చేయబడి ఉన్నవి. కావున ప్రచురణార్థం తెలియ జేయటమైనది.

## వివాహ వేడుకకు హాజరైన డాక్టర్ కోడెల శివరామ్



సత్తెనపల్లి, జూన్ 25 , ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణానికి చెందిన కోడెల కుటుంబానికి ఆత్మీయులు తూనుగుంట్ల కాశీ విశ్వనాథ్ ,లక్ష్మీపార్వతి కుమార్తె, వెంకట నాగ సాయి ఐశ్వర్య , హరి శంకర్ వెంకట నాగ సాయి పవన్ ల వివాహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ కోడెల శివరాం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పలువురు ప్రముఖులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## విద్యారంగం సమస్యల పరిష్కారానికి పోరాటమే ఏకైక మార్గం

సత్తెనపల్లి, జూన్ 25 , ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణకమిటి అఖిల భారత విద్యార్థి సమాఖ్య సమావేశం సత్తెనపల్లి పట్టణంలోని నరిశేటి గురవయ్య భవన్ లో పి.దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులకు విచ్చే సిన మాజీ విద్యార్థి నాయకులు ముసునూరు రమేష్, తిజీనీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది, నరిశేటి వేణుగోపాల్, మహంకాళి సుబ్బారావు, తిజీనీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు మేకపోతుల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం భారతదేశ స్వాతంత్రోద్యమంలో అగ్ర భాగాన నిలబడి పోరాటం చేసిన సంస్థ తిజీనీ అని అన్నారు. నిరంతరం విద్యార్థులందరికీ ఉచిత విద్య అందించాలని నినదిస్తూ పోరాటం చేస్తుందని, విద్యను నేటి పాలకులు అంగడిసరుకుగా మారుస్తున్నారని, అందరికీ సమాన విద్య అందించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన చేయాలని, సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, పౌష్టికాహారం అందించే విధంగా ప్రభుత్వం పనిచేయాలని, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది కాబట్టి సీట్లు పెంచాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలలో చదువు పేరుతో ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా ఫీజులు, పుస్తకాల పేరుతో వేలాది రూపాయలు దోచుకుంటున్నారని అలాంటి సంస్థల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు పెట్టాలని, ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు మాత్రమే విద్యార్థుల దగ్గర నుండి కట్టించుకోవాలని వారు అధికారులకు సూచించారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఏఐఎస్ఎఫ్ పనిచేస్తుందని విద్యార్థి లోకానికి తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు, సిపిఐ పట్టణ కార్యదర్శి లక్ష్మీ చెన్నకేశవ, ఏఐఎస్ఎఫ్ నాయకులు మేదర రాఘవ, జి నవీన్, శివరామకృష్ణ, జి గుణశేఖర్, వై వెంకటేష్, వై.శ్యాము, సిహెచ్ చైతన్య కుమార్, పి నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.




## డ్రగ్స్ వద్దు బ్రో: దివ్వెల శ్రీనివాసరావు

సత్తెనపల్లి, జూన్ 25 , ప్రభాతవార్త: పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పట్టణంలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల బాలుర వసతి గృహం లో గురువారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు మరియు సత్తెనపల్లి మండల న్యాయసేవధికార కమిటీ చైర్మన్ మరియు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్ ) సత్తెనపల్లి వి. విజయ్ కుమార్ రెడ్డి గారి సూచనలమేరకు శుక్రవారం మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం కాబట్టి రేపు సెలవు రోజు కావటంతో గురువారం సాయంత్రం డ్రగ్స్ వద్దు బ్రో అనే దానిపై ప్రత్యేకంగా న్యాయ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వలన విద్యార్థులు తమ కెరీర్ మరియు ఆరోగ్యం సర్వనాశనం అవుతుంది అని అన్నారు మారో న్యాయవాది బి. ఎల్. కోటేశ్వరరావు మాట్లాడుతు డ్రగ్స్ వినియోగం వలన విచక్షణ కోల్పోయి నేరాలకు పాల్పడుతున్నారని మరియు శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతుంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దివ్వెల శ్రీనివాసరావు, బి. ఎల్. కోటేశ్వరరావు, పులహరి మధుసూదనరావు, పారా లీగల్ వాలంటీర్ షేక్ సుభాని, హాస్టల్ వార్డెన్ కె. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్లలో సీసీటీవీ కెమెరాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును , గైడ్ లైన్స్ ను అమలు చేయాలి

సత్తెనపల్లి, జూన్ 25 , ప్రభాతవార్త:పోలీస్ స్టేషన్లలో సీసీటీవీ కెమెరాలపై సుప్రీంకోర్టు 2020లో పరమవీర్ సైనీ, బల్జిత్ సింగ్ కేసులో ఇచ్చిన తీర్పును అమలు చేయడంలో పలు రాష్ట్ర ప్రభుత్వాలు,హోం శాఖలు, పోలీస్ విభాగం అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తూ, పౌర హక్కులను కాలు రాస్తున్నారని, సామాజిక కార్యకర్త, న్యాయవాది, నరిశేటి వేణుగోపాల్ ఆవేదన వ్యక్తం చేసారు. ..సీసీటీవీ కెమెరాల వ్యవస్థ ఏర్పాటు చేయడం అనేది కేవలం అదిఒకపరిపాలనా ప్రక్రియ మాత్రమే కాదు, భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 21 క్రింద ఉన్న జీవించే హక్కు, గౌరవంతో జీవించే హక్కులను రక్షించేందుకు ఇది ఒక రాజ్యాంగబద్ధమైన అవసరం. పోలీస్ స్టేషన్లలో, కస్టడీలో జరిగే హింసను నివారించడానికి, బాధ్యతాయుతమైన పోలీస్ పనితీరును నిర్ధారించేందుకు సుప్రీంకోర్టు తప్పనిసరిగా పాటించాల్సిన ఆదేశాలను జారీ చేసినప్పటికీ వాటి అమలులో అనేక లోపాల వలన ప్రజలు నేటికి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.




## మిరపలో ప్రకృతి వ్యవసాయమే శాశ్వత పరిష్కారం

సత్తెనపల్లి, జూన్ 25 , ప్రభాతవార్త: గురువారం మిరప సాగులో పెరుగుతున్న వ్యయాలను తగ్గించుకోవడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌లో మెరుగైన ధరలు పొందాలంటే రైతులు ప్రకృతి వ్యవసాయ విధానాలను తప్పనిసరిగా ఆచరించాలని పల్నాడు జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ కె. అమలకుమారి అన్నారు. గురువారం సత్తెనపల్లి మండలం భట్లూరు గ్రామంలో మిరప రైతులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు.ప్రస్తుతం రసాయన వ్యవసాయంలో పండిస్తున్న మిరపలో రసాయన అవశేషాలు అధికంగా ఉండటంతో మార్కెట్‌లో సరైన గిట్టుబాటు ధర లభించడం లేదని తెలిపారు. ఫలితంగా రైతులు ధరల ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల నుంచి బయటపడటానికి ప్రకృతి వ్యవసాయమే ఉత్తమ ప్రత్యామ్నాయమన్నారు.




## మణికంఠ రెడ్డిని పరామర్శించిన డాక్టర్ గోపిరెడ్డి



రొంపిచర్ల, జూన్ 25 ప్రభాతవార్త : మండలంలోని దొండపాడు గ్రామానికి చెందిన నవులూరి శివారెడ్డి కుమారుడు నవులూరి మణికంఠ రెడ్డి ఇటీవల ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నరసరావుపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గురువారం నరసరావుపేట పట్టణంలోని లైఫ్ లైన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మణికంఠ రెడ్డిని పరామర్శించారు. ఆయనకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. శివారెడ్డి కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ధైర్యం చెప్పారు. అలాగే ఆయన ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ రాజ నందారెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ గోపిరెడ్డి వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## గ్రామాల్లో మొహర్రమ్ ఉత్సవాలు

యడ్లపాడు,జూన్25(ప్రభాతవార్త): యడ్లపాడు మండలంలోని కొండవీడు కోట, బోయపాలెం, కారుచోల, తిమ్మాపురం గ్రామాల్లో మొహర్రమ్ ఉత్స వాలు వైభవంగా జరుగుతున్నాయి. మొహర్రమ్ 9వ రోజు కార్యక్రమాలను ముస్లిం సోదరులు గురువారం అత్యంత నిష్ఠగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని చావిళ్లలో పీర్లకు భాషికాలు కట్టి అందంగా అలంకరించారు. ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. మొహరం మాసంలో ఆచరించే ఉపవాస దీక్షలను కూడా ముస్లింలు గురువారం చేపట్టారు. ఈ ఉత్స వాల్లో అత్యంత ముఖ్యమైన పదవరోజు పెద్ద షరియత్ కార్యక్రమాన్ని కొండవీడు గ్రామంలో శుక్రవారం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం కోసం సుదూర ప్రాంతాల్లో స్థిరపడిన గ్రామస్తులు, బంధుమిత్రులు పెద్దసంఖ్యలో స్వగ్రామాలకు చేరుకోవడంతో కొండవీడు, కోట గ్రామాలు పండుగ వాతావరణంతో కళకళలాడుతున్నాయి. మొహర్రమ్ ఉత్స వాల్లో అత్యంత కీలకమైన ఘట్టం పెదషరగత్ నాడు సాయంత్రం వేళ భారీ ఊరేగింపు చేస్తారు. పులివేషాలతో, మొక్కలు తీర్చుకునేవారు కర్రసాము విన్యాసాలు తదితర కార్యక్రమాలను గ్రామాల్లో సందడిగా నిర్వహిస్తారు. శుక్రవారం రాత్రి 12 గంటల తర్వాత ఉపవాసమున్న ముజావర్లు, మొక్కులు చేసుకున్న భక్తులు పంజాలను పట్టుకుని నిప్పుల గుండంపై తిరుగాడుతారు. ఈ అద్భుత ఘట్టం కోసం ముజావర్లు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా యడ్లపాడు పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ టి శివరామకృష్ణ తెలిపారు.

## ఓటరు జాబితా వెరిఫికేషన్‌పై ఎమ్మెల్యే సమీక్ష

నరసరావుపేట, జూన్ 25 ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట నియోజకవర్గంలో చేపడుతున్న వెరిఫికేషన్ ప్రక్రియను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో పర్యటించి, బూత్ లెవల్ అధికారుల (బీఎల్ఓలు) పనితీరును సమీక్షించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలిస్తున్న బీఎల్ఓలతో ఎమ్మెల్యే మాట్లాడి, వెరిఫికేషన్ ప్రక్రియ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితాలో అర్హులైన ఒక్కరి పేరు కూడా మిస్ కాకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం ఆయా వార్డుల నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఓటరు జాబితా సవరణలో బీఎల్ఓలు, పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదు, పేర్ల సవరణలు, తొలగింపులు ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఓటరు జాబితాకు సంబంధించి ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, అభ్యంతరాలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు అందేలా అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు కోరారు. కార్యక్రమంలో ఆయా వార్డుల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తవ్వకాల్లో బయటపడ్డ స్వామి వార్ల విగ్రహాలు



రొంపిచర్ల, జూన్ 25 ప్రభాతవార్త : మండలంలో వడ్లమూడి వారిపాలెం గ్రామంలో గురువారం చెరువులో పూడిక తీస్తుండగా ఆంజనేయ స్వామి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహాలు బయటపడ్డాయి. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు అధిక సంఖ్యలో అక్కడికి వచ్చి విగ్రహాలను తిలకరించారు. వెంటనే ఆ విగ్రహాలను గ్రామంలోని నీలకంఠేశ్వర స్వామి దేవస్థానంలో భద్రపరిచారు. ఈ సందర్భంగా గ్రామంలో బయలుపడ్డ విగ్రహాలను చూసేందుకు చుట్టుపక్క గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సంఘటన మండలంలో చర్చనీయాంశంగా మారింది.

## శ్రీనివాసరెడ్డి నివాసానికి గిద్దలూరు, నరసరావుపేట ఎమ్మెల్యేలు..

నరసరావుపేట,జూన్ 25 ప్రభాతవార్త : నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు వ్యక్తిగత ఆత్మీయులు సూరె శ్రీనివాసరెడ్డి ని గిద్దలూరు ఎమ్మెల్య అశోక్ రెడ్డి కలిశారు. పట్నంలోని శ్రీనివాసరెడ్డి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను వారు కలిసారు. ప్రకాశం జిల్లా నుండి వ్యక్తిగత పనులపై నరసరావుపేటకు వచ్చిన ఆయన తన సన్నిహితుడైన శ్రీనివాస్ రెడ్డి ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లారు. ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని ఈ సందర్భంగా శాలువా,పూలమాలతో ఘనంగా సత్కరించారు. రాజకీయాలలో ఆయన మరింత రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులతో తమకు దశాబ్దాలుగా సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలియజేశారు. గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డి నరసరావుపేటకు రావటం సంతోషంగా ఉందన్నారు. వారితో తమకు సోదర బంధంతోపాటు, మంచి స్నేహం ఉందన్నారు. సూరె శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తమ ఆహ్వానం మేరకు ఇంటికి వచ్చిన ఎమ్మెల్యేలు అశోక్ రెడ్డి తో పాటు డాక్టర్ చదలవాడ అరవింద బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వదల కృష్ణారెడ్డి, వాగ్దేవి విద్యాసంస్థల చైర్మన్ రాయల శ్రీనివాసరావు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



## దేవాలయ నిర్మాణానికి దాతల విరాళం



నరసరావుపేట, జూన్ 25 ప్రభాతవార్త : పట్టణంలోని కోటబజారు పులుపులవారి వీధిలో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయ సహిత శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయ రాతి నిర్మాణానికి నరసరావుపేటకు చెందిన కొత్త సుధీర్ కుమార్, లక్ష్మీశిరీష దంపతులు, కుమారుడు షణ్ముఖ సర్వజ్ఞ, కూతురు లక్ష్మీశ్రీప్రజ్ఞ రూ.1,00,116 లను అలాగే, పట్టణానికి చెందిన పిడుగు నరసింహారావు, వెంకటరమణ దంపతులు రూ.25,116 లను దేవస్థానం కమిటీ సభ్యులైన వనమా శివ, వనమా కృష్ణ, గజవల్లి మురళి, కొవ్వూరి శివ శీనుబాబుకు అందజేశారు.

## మాజీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు కు మద్దతు తెలిపిన వైయస్సార్సీపి నేతలు

నరసరావుపేట, జూన్ 25 ప్రభాతవార్త : వై.యస్ఆ.ర్ కాంగ్రెస్ పార్టీ శిఖిది సభ్యులు, వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడుకు వైయస్సార్సీపి నేతలు గురువారం తమ సంఘీభావం తెలియజేశారు. ఆయనపై కూటమి ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసు కేవలం రాజకీయ కక్ష అన్నారు. బ్రహ్మనాయుడు బెయిల్ పై విడుదలైన సందర్భంగా వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ ఉన్నారు. సంఘీభావం తెలిపిన వారిలోమాజీ శాసనసభ్యులు నంబూరు శంకర్రావు , మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్, అద్దంకి ఇంచార్జ్ డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ , జగ్గయ్యపేట ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరరావు, వినుకొండ నియోజకవర్గ పరిశీలకులు బాసు లింగా రెడ్డి తదితరులు ఉన్నారు. న్యాయం, ధర్మం బ్రహ్మనాయుడు వైపు ఉందని తెలిపారు. ఎంపీ కృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, తెలుగుదేశం ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన బ్రహ్మనాయుడు ను ఏమి చేయలేరని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి అండగా నిలుస్తుంది అన్నారు. బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ తనకు మద్దతు తెలిపిన పార్టీ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ఇసిలో భారత్ అభియాన్ కార్యక్రమం

నరసరావుపేట టౌన్ , జూన్ 25, ప్రభాతవార్త: స్థానిక ఎన్ ఇ సి మరియు నిప్స్ కళాశాలలో నషముక్త భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జేఎన్ సురేష్ గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం నరసరావుపేట ఈగల్ టీం, జిల్లా ఎక్సైజ్ శాఖ సబితా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈగల్ సెల్ ఆఫీసర్ సామ్యూ రాజు కుమార్ మాట్లాడుతూ పల్నాడు ప్రాంతాన్ని మత్తు రహిత ప్రాంతంగా చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. తమ సహచర విద్యార్థులు ఎవరైనా మత్తుకు బానిస అయితే 1972 కి సమాచారం అందించాలన్నారు. విద్యార్థి దశలోనే అనేకమంది మత్తు పదార్థాలకు బానిసై జీవితాలు కోల్పోతున్నారు. విద్యార్థులు నవ సమాజ నిర్మాతలని , మత్తు పదార్థాలకు బానిస కావద్దని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ ఈ సి ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా ఎక్సైజ్ శాఖ అధ్యక్షుడు మణికంఠ, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సౌరి రాజ్ తదితరులు పాల్గొన్నారు

## బాలికపై లైంగికదాడి, నిందితుడి అరెస్ట్

తెనాలి జూన్25(ప్రభాతవార్త): తెనాలి మండలం కొలకలూరు గ్రామానికి చెందిన మైనర్ బాలిక (14) అదే గ్రామం పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నది, అదే గ్రామానికి చెందిన ఉన్నం ఇమ్మానుయేల్ అను ఆటో డ్రైవర్ ఆ బాలికకు మాయమాటలు చెప్పి, ఆ బాలికను తన ఇంటికి మరియు అతని అమ్మమ్మ ఇంటికి తీసుకుని వెళ్లి ఆమెపై లైంగికంగా పలుమార్లు దాడి చేసినాడు. సదరు బాలికకు ఆరోగ్యం సరిగ్గా లేనందున కొలకలూరు గ్రామంలోని ఆసుపత్రి నందు పరీక్ష చేయించుకొని, బాలిక ద్వారా విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు తాలూకా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినారు. ప్రస్తుతం ఆ బాలిక నాలుగు నెలల గర్భవతి. తెనాలి డిఎస్పి జనార్ధనరావు దర్యాప్తులో భాగంగా, నిందితుడిపై పోక్సో కేసు, రేప్ కేసు నమోదు చేశారు. గురువారం, ముద్దాయి ఉన్నం ఇమ్మానియేల్ ను నందివెలుగు జంక్షన్లో అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా కోర్టు రిమాండ్ విధించగా నిందితుడిని గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. ప్రస్తుతం బాలిక కుటుంబ సభ్యులు కేసులోని ముద్దాయిలు మరియు మధ్యవర్తులు బెదిరించడం వలన కొలకలూరు గ్రామం విడిచి గుంటూరులో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. కేసులో ఇంకా ఉన్నం ఇమ్మానియేల్ కుటుంబ సభ్యులు, అతని స్నేహితులు మరియు మధ్యవర్తుల పైన కూడా కేసు దర్యాప్తు జరుగుతున్నది. దర్యాప్తును వీలైనంత తొందరగా పూర్తి చేసి కోర్టు నందు చార్జ్ షీట్ ఫైల్ చేస్తామని, తెనాలి రూరల్ పోలీసులు బాలిక తల్లిదండ్రులకు భరోసా కల్పించారు.



## ఓటర్ వెరిఫికేషన్ పరిశీలించిన ఆలపాటి

తెనాలి జూన్25(ప్రభాతవార్త): వోటర్ వెరిఫికేషన్ ద్వారా అర్హులు అయిన ఓటర్లను గుర్తించి అనర్హులను తొలగించటం ముఖ్య ఉద్దేశమని శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం పట్టణంలోని 1,2 వార్డుల్లో సమగ్ర ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని పరిశీలించి, ఇంటింటికి వెళ్లి ఓటర్లతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా ఓటర్ వెరిఫికేషన్ ద్వారా అనర్హుల ఓట్లు తొలగించడం, అర్హులకు అలాగే కొత్త ఓటర్లను చేర్పించడం లాంటి కార్యక్రమాల్లో బిఎల్ఎ లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. బిఎల్ఓ తో పాటుగా ఇంటింటి సర్వే కి వెళ్లి ఓటరు యొక్క వివరాలు సేకరించి సమగ్ర ఓటర్ జాబితాలో సహాయపడాలని బిఎల్ఎ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం.డి ఖుద్దూస్, పార్టీ సీనియర్ నాయకులు ఈదర పూర్ణచంద్, వేమూరి శేషగిరిరావు, అక్కిసెట్టి వెంకటేశ్వరరావు, పరుచూరి రమ్య, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు నిర్మాణ పనులును పరిశీలించిన,ప్రత్యేకాధికారి అత్తోట దీప్తి

తెనాలి మున్సిపాలిటీ జూన్25(ప్రభాతవార్త): మండల పరిషత్ నిధులతో నిర్మించిన నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన ప్రత్యేక అధికారి మరియు ఎంపీడీవో అత్తోట దీప్తి. గురువారం తెనాలి మండలం జగడిగుంటపాలెం గ్రామంలో మండల పరిషత్ నిధులతో నిర్మించనున్న 200 మీటర్ల,నూతన సీసీ రోడ్డును ప్రత్యేక అధికారి అత్తోట దీప్తి పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామాభివృద్ధిలో భాగంగా ప్రత్యేక పారిశుద్ధ్య పనులతో పాటు, ప్రజలకు అవసరమైన సిసి రోడ్లను నిర్మించటం అలాగే వర్షాకాలం దృష్ట్యా మురుగు కాలువల్లో పారుదలకు ఆటంకాలు లేకుండా చేయటం లాంటి పనులను గ్రామ పంచాయితీ సిబ్బంది,సచివాలయాల సిబ్బంది సహకారంతో ఎప్పటికప్పుడు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నామని,ప్రత్యేక అధికారి అత్తోట దీప్తి తెలిపారు.



## ప్రజలకు అందుబాటులో ఉండటం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత..

ప్రత్తిపాడు, జూన్ 25, ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారం కోసం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యతని ప్రత్తిపాడు ఎమ్మెల్యే, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు పేర్కొన్నారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం డయల్ యువర్ ఎమ్మెల్యేలో ప్రజా సమస్యలపై తక్షణ స్పందన-పరిష్కారం కార్యక్రమం స్థానిక శాసనసభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజల నుంచి వచ్చిన ఫోన్ కాల్స్ లో ఎక్కువగా రోడ్లు, డ్రైనేజీ, రెవెన్యూ, మౌలిక వసతుల సంబంధించిన కాల్స్ వచ్చినట్లు తెలిపారు. వాటిని నేరుగా విని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని, నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఫోన్ ద్వారా తమ సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని వివరించారు. ప్రజలకు అందుబాటులో ఉండటం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేస్తూ పనిచేస్తున్నామన్నారు. డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమం ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందని, వచ్చిన ప్రతి ఫిర్యాదుపై కచ్చితంగా ఫాలోఅప్ చేస్తామని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రాధాన్యతని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా నిరంతరం కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు జరిగాయని, మరికొన్ని పనులు నిర్మాణ దశలో ఉన్నాయని చెప్పారు. గత రెండు సంవత్సరాల్లో కూటమి ప్రభుత్వ పాలనను ప్రజలు స్వయంగా చూస్తున్నారని, కూటమి అభివృద్ధి పనులే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిస్తుందని చెప్పారు. నియోజకవర్గంలోని పది గ్రామాలలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇనామస్ గా ప్రకటించే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## గాంధేయవాది రామలింగాచారికి ఆలపాటి నివాళి

తెనాలి మున్సిపాలిటీ జూన్25(ప్రభాతవార్త): తెనాలి పట్టణ ప్రముఖులు,గాంధేయ వాది,మహాత్మాగాంధీ సేవా సమితి ఆశ్రమ నిర్వాహకులు కీ. శే.వజ్రాల రామలింగాచారి గృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన శాసన మండలి సభ్యులు, తెనాలి టిడిపి ఇంచార్జీ ఆలపాటి రాజేంద్రప్రసాద్. గత కొంతకాలంగా అస్వస్థతతో వైద్య చికిత్స పొందుతున్న గాందేయవాది,వజ్రాల రామలింగాచారి బుధవారం సాయంత్రం కన్నుమూసిన సంగతి తెలుసుకున్న శాసనమండలి సభ్యులు తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి అలా పార్టీ రాజేంద్రప్రసాద్ గురువారం సాయంత్రం దివంగత వజ్రాల రామలింగాచారి స్థాపించిన శ్రీ మహాత్మా గాంధీ సేవా శాంతి ఆశ్రమం నందు ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఎంఎల్సి ఆలపాటి మాట్లాడుతూ, వజ్రాల రామలింగాచారి మృతితో,ఒక గొప్ప గాంధీయవాదిని కోల్పోయామని,మహాత్మా గాంధీ సిద్ధాంతాలను సామాన్యులకు చేరవేయటంలో వజ్రాల రామలింగాచారి పాత్ర ఎనలేనిదన్నారు. ఈ సందర్భంగా దివంగత వజ్రాల రామలింగాచారి పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం కల్పించాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్సీ ఆలపాటి తెలిపారు.



## మార్కెట్ ఫీజుల చెల్లింపులు ఇక పూర్తిగా ఆన్‌లైన్‌లోనే

మంగళగిరి, జూన్ 25, ప్రభాతవార్త: వ్యవసాయ ఉత్పత్తుల రవాణాలో పారదర్శకత పెంపు, మార్కెట్ ఫీజుల చెల్లింపులను సులభతరం చేయడం లక్ష్యంగా జూలై 1, 2026 నుంచి చెక్‌పోస్టుల వద్ద ఈట్రాన్స్‌పోర్ట్ పర్మిట్ విధానాన్ని అమలు చేయనున్నట్లు మంగళగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశం మార్కెట్ యార్డ్ లో జరిగింది. ఈ మేరకు వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లు



తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో ఈపర్మిట్ పొందాలని సూచించింది. ఈ నేపథ్యంలో, వ్యాపారులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ట్రేడర్లకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, యార్డ్ కార్యదర్శి పి ప్రభా రాణి మాట్లాడుతూ మార్కెట్ ఫీజు చెల్లింపులు పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించబడతాయని, నగదు లావాదేవీలకు బదులుగా ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం తదితర యూపీఐ ఆధారిత చెల్లింపు విధానాలను వినియోగించవచ్చని తెలిపారు. ఫీజు చెల్లించిన వెంటనే ఆన్‌లైన్‌లో ఈట్రాన్స్‌పోర్ట్ పర్మిట్ జారీ అవుతుందని పేర్కొన్నారు. ఈపర్మిట్ లేకుండా చెక్‌పోస్టుల గుండా వ్యవసాయ ఉత్పత్తులను రవాణా చేయడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. రైతులు, వ్యాపారులు ముందస్తుగా పర్మిట్ పొందడం ద్వారా ఇబ్బందులను నివారించుకోవాలని సూచించారు. ఈ విధానం అమలుతో మార్కెట్ ఫీజుల వసూళ్లు మరింత పారదర్శకంగా మారడంతో పాటు, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా ప్రక్రియ వేగవంతమవుతుందని వారు తెలిపారు.

## కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందటం మా అదృష్టం. మహిళల ఆనందం

పెదనందిపాడు జూన్ 25 (ప్రభాతవార్త) పెదనందిపాడు లోని తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రం లో మాజీ ఎమ్మెల్సీ. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె ఎస్ లక్ష్మణరావు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) పూర్వ అధ్యక్షులు పెదనందిపాడు కు చెందిన నూతి బాపయ్య చౌదరి (బాపు)



పలువురి పారిశ్రామికవేత్తల సహకారంతో గత రెండు సంవత్సరాలుగా కుట్టు శిక్షణ శిబిరం ఏర్పాటు చేసి దిగ్విజయంగా నడుపుతున్నా మనీ విజ్ఞాన కేంద్రం కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు అన్నారు. గురువారం రమేష్ బాబు మాట్లాడుతూ, 2023 లో విజ్ఞాన కేంద్రం ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు 135 మందికి పేద, మధ్యతరగతి మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చి, అందులో క్రింది స్థాయిలోని పేద మహిళలు 36 మందికి దాతల సహకారంతో ఉచితంగా కుట్టు మిషన్లు అందించామన్నారు. ప్రస్తుతం ఏడవ బ్యాచ్ నడుస్తుండగా విజ్ఞాన కేంద్రం లో కుట్టు శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకుని కుటుంబాలకు ఆసరాగా నిలవడం హర్షణీయమన్నారు. మూడు నెలల పాటు ఇచ్చే ఈ శిక్షణ లో 46 రకాల డిజైన్లను కుట్టు శిక్షణ ఉపాధ్యాయులు కొండపాటి లక్ష్మీ నేర్పడం జరుగుతుందని అన్నారు. ఈ కుట్టు శిక్షణ అవకాశాన్ని పేద, మధ్యతరగతి మహిళలు సద్వినియోగపరచుకోవాలని రమేష్ బాబు కోరారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి:

క్రోసూరు( జూన్ 25 ప్రభాతవార్త ): క్రోసూరు మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన పల్స్ పోలియో కార్యక్రమం పై మండల టాస్క్ ఫోర్స్ సమావేశం గురువారం నిర్వహించారు ఈ సమావేశంలో ఎంపీడీవో రాధా రమణ , వైద్య అధికారులు రవికుమార్, అనిల్ కుమార్, ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ వివిధ అనుబంధ శాఖ అధికారులు పాల్గొన్నారు జీరో నుండి ఐదు సంవత్సరంల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందించేలా పకడ్బందీ ప్రణాళికతో పనిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా వైద్య అధికారులు మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి అపోహలకు లోను కాకుండా తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి ఆరోగ్య శాఖ సిబ్బందికి



సహకరించాలని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొనే సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించటం వ్యాక్సిన్ కోల్డ్ చైన్ నిర్వహణ బూత్ వారీగా లక్ష్యాల నిర్ధారణ మరియు పోలియో చుక్కలు వేయించుకోకుండా మిగిలిన పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేయటానికి ప్రత్యేక బృందాలు పనిచేస్తాయని వివరించారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శివుడు, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ సత్తార్, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నవచేతన యాప్‌పై అవగాహన

ప్రత్తిపాడు, జూన్ 25, ప్రభాతవార్త : నవ చేతన ఏఐ యాప్ పై అంగన్వాడి కార్యకర్తలందరూ అవగాహన పెంచుకోవాలని ప్రత్తిపాడు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సిడిపిఓ విజయలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని కొర్నెపాడు గ్రామంలో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో వట్టిచెరుకూరు సెక్టార్ నెలవారీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రత్తిపాడు సిడిపిఓ విజయలక్ష్మి హాజరై మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త నెలవారి సమీక్ష సమావేశానికి తప్పనిసరిగా హాజరయ్యాలని సూచించారు. అలా హాజరుకాని కార్యకర్తపై ఉన్నతాధికారుల ఆదేశాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 0 నుండి 6 ఏళ్ళ చిన్నారుల సమగ్ర అభివృద్ధి, ఆరోగ్య పరిస్థితులను మరింత సమర్ధవంతంగా అంచనా వేయడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)



ఆధారిత స్క్రీనింగ్ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. 0 నుండి 6 సంవత్సరాల పిల్లల్లో ఎదుగుదల లోపాలు, పోషకాహార లోపాలు, అభివృద్ధి మైలురాళ్లలో తేడాలు మరియు ఇతర ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలు గ్రామాల్లో గర్భిణీ స్త్రీలకు పోషకాహార విలువలపై అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే సామాజిక సమస్యలపై గ్రామస్థాయిలో గ్రామసభలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా నిర్వహించే స్క్రీనింగ్ ప్రక్రియను సమర్ధవంతంగా అమలు చేసేందుకు ప్రత్యేక ఏఐ యాప్‌తో పాటు ఆన్‌లైన్ ట్రాకింగ్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చిందని, అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్లు ఈ యాప్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, తల్లిదండ్రులకు కూడా ఈ ప్రక్రియను సున్నితంగా, సులభంగా అర్థమయ్యే విధంగా వివరించాలన్నారు. ఇఈ యాప్ ద్వారా మూడు విధానాల్లో పిల్లల స్క్రీనింగ్ నిర్వహించాలని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సేకరించిన సమాచారాన్ని ఆధారంగా తీసుకుని పిల్లల ఆరోగ్య పరిస్థితిని యాప్ విశ్లేషిస్తుందని చెప్పారు.

మొదటిగా యాప్ ద్వారా చిన్నారుల శారీరక, మానసిక స్థితిని పరిశీలించడం, రెండవదిగా తల్లిదండ్రులు లేదా సంరక్షకులను ప్రశ్నించి సమాచారాన్ని సేకరించడం, మూడవదిగా ప్రత్యేక కిట్ల వినియోగం ద్వారా పిల్లల సామర్థ్యాలను అంచనా వేయడం జరగాలని వివరించారు. 0-6 ఏళ్ళ పిల్లలను 9 దశలుగా విభజించి, వయస్సు ఆధారంగా యాప్‌లో స్వయంచాలకంగా ప్రశ్నావళి రూపొందుతుందని, ఈ విధానంతో పిల్లల్లో ఉండే 21 రకాల వైకల్యాలు, ఎదుగుదల లోపాలను ప్రారంభ దశలోనే గుర్తించి అవసరమైన వారికి తక్షణ వైద్య సేవలు అందించేందుకు రిఫరల్ వ్యవస్థ ద్వారా అనుసంధానం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ వట్టిచెరుకూరు సెక్టార్ అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారా లోకేష్ సహకారంతో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ

మంగళగిరి, జూన్ 25, ప్రభాతవార్త: మంగళగిరి నియోజకవర్గం లో స్త్రీ శక్తి కార్యక్రమంలో భాగంగా మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం 80వ బ్యాచ్ విజయవంతంగా పూర్తయింది, ఈ సందర్భంగా మంగళగిరి టౌన్ మరియు మంగళగిరి రూరల్ ప్రాంతాలకు చెందిన 30 మంది మహిళలకు 60 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ అందించి, శిక్షణ పూర్తిచేసిన వారికి గురువారం మంగళగిరి నియోజకవర్గం టీడీపీ కార్యాలయం డాక్టర్ ఎంఎస్ఎస్ భవన్‌లో సర్టిఫికెట్లు మరియు ఉచిత కుట్టు మిషన్లను అందజేశారు. మంగళగిరి నియోజకవర్గ



మహిళల ఆర్థిక స్వావలంబనకు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ఈ సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు, రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి తెలిపారు, మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో మంత్రి నారా లోకేష్ ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే వేలాది మంది మహిళలు ఈ శిక్షణ పొందడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు పొందుతూ తమ కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతున్నారని ఆమె తెలిపారు. మహిళా సాధికారతకు మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి ఆదర్శనీయమని భూలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమం లో టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకిదేవి, పట్టణ మహిళా అధ్యక్షురాలు ఊట్ల దుర్గామల్లేశ్వరి, పట్టణ టీడీపీ ఉపాధ్యక్షులు వాస పద్మావతీ, మండల మహిళా ప్రధాన కార్యదర్శి అప్పల శాంతి, నియోజకవర్గ అంగన్వాడీ సెల్ ఉపాధ్యక్షులు మోతుకూరి సుజాత, పట్టణ మహిళా కార్యదర్శి వెలుగోటి అన్నపూర్ణ, ట్రైనర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## రాజ్యసభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన లింగమనేని రమేష్‌కు అభినందన

మంగళగిరి, జూన్ 25, ప్రభాతవార్త : ఉప ముఖ్యమంత్రివర్యులు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో జనసేన పార్టీ తరఫున రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన లింగమనేని రమేష్ గురువారం రాజ్యసభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయడం పట్ల ఏపీ ఎం ఎస్ ఐ డి సి చైర్మన్ హర్షం వ్యక్తం చేశారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ సిద్ధాంతాలు, విలువలు, అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయకత్వంపై అచంచల విశ్వాసంతో పార్టీ వెన్నంటి నిలిచిన లింగమనేని రమేష్, 2015 నుంచి పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారు. 2019 ఎన్నికల్లో ప్రతికూల పరిస్థితులు



ఎదురైనా, ఎన్నో ఒత్తిళ్లు సవాళ్లు వచ్చినా పార్టీపై నమ్మకాన్ని కోల్పోకుండా సహనంతో, నిబద్ధతతో ముందుకు సాగారు. సామాజిక సమతుల్యత, అన్ని వర్గాల అభివృద్ధి, రాష్ట్ర ప్రగతి కోసం అవసరమైన సోషల్ ఇంజినీరింగ్‌పై పవన్ కళ్యాణ్ ఆలోచనలకు ఆకర్షితులై, వాటి అమలుకు తన వంతు సహకారం అందించారు. పార్టీ పట్ల వారి అంకితభావాన్ని గుర్తించిన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, జనసేన పార్టీ చరిత్రలో తొలి రాజ్యసభ స్థానాన్ని లింగమనేని రమేష్ కి కేటాయించడం పార్టీ కార్యకర్తలందరికీ గర్వకారణం. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలియజేస్తూ, రాజ్యసభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన లింగమనేని రమేష్ కు ఏపీఎంఎస్ఐడిసి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యసభ వేదికగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాల కోసం, ప్రజల ఆకాంక్షల సాధన కోసం ఆయన మరింత సమర్థవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు.

## మాదకద్రవ్యాలతో జీవితాలు నాశనం..

ప్రత్తిపాడు, జూన్ 25, ప్రభాతవార్త : మాదక ద్రవ్యాలతో జీవితాలు, కుటుంబాలు సర్వనాశనం అవుతాయని డిజేబుల్ వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకట రావణప్ప పేర్కొన్నారు. మండలంలోని వింజనంపాడు గ్రామ పరిధిలో ఉన్న కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిడబ్ల్యూ ఏడి వెంకట రావణప్ప, జిల్లా యూత్ ఆఫీసర్ రాధిక హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డ్రగ్స్ వ్యసనం దేశ యువతను నాశనం చేస్తుందని, కుర్రకారే కాకుండా కొంతమంది పెద్దలు కూడా మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటూ, ప్రాణాలను సైతం పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ తోనే కుటుంబాలు ఆర్థికంగా




గుల్లవుతున్నాయని, చాలామంది తల్లిదండ్రులు తమ బిడ్డలను ఈ విషయంలో కోల్పోతున్నారని తెలిపారు. దేశంలో వివిధ రూపాల్లో మత్తుపదార్థాలను 37 కోట్ల మంది వినియోగిస్తున్నారని నివేదికలు చెబుతున్నాయని, దీనివల్లా ఏటా సుమారు తొమ్మిది లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని, లక్షలాది మంది భారతీయ యువకులను, వారి కుటుంబాలను ప్రభావితం చేసే మహమ్మారిగా పరినమించిందన్నారు. ఈ కార్యక్రమాన్ని మత్తుపదార్థాల రహిత సమాజ నిర్మాణం కోసం భారత ప్రభుత్వం 2020 ఆగస్టు 15న ప్రారంభించిన జాతీయ స్థాయి ఉద్యమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ కార్యక్రమం ద్వారా డ్రగ్స్ వాడకాన్ని తగ్గించడం, బాధితులకు పునరావాసం కల్పించడం జరుగుతోందని చెప్పారు. సురక్షితమైన వాతావరణంలో విద్యార్థులు చదువును కొనసాగించాలని మరింత బాధ్యతయుతమైన పౌరులుగా అభివృద్ధి చెందడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అటువంటి వాతావరణాన్ని నిర్మించడానికి ఉపాధ్యాయుల పాత్ర అవసరమని, మాదకద్రవ్యాల వైపు విద్యార్థులు మొగ్గు చూపకుండా ఉండేందుకు వాళ్లను మానసికంగా సిద్ధం చేయడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు డ్రగ్స్ కమిటీలు పనిచేయాలని సూచించారు. డ్రగ్స్ విషయంలో తోటివారి ఒత్తిడిని నిరోధించేందుకు అవసరమైన నైపుణ్యాలతో యువతకు శిక్షణ ఇవ్వడం ద్వారా ప్రతిఒక్క విద్యార్థి మరో పదిమందికి దీని గురించి వివరించే అవసరం ఉందన్నారు. కళాశాల చైర్మన్ డాక్టర్ కోయ సుబ్బారావు, కార్యదర్శి కోయ శేఖర్ మాట్లాడుతూ.. మా కళాశాలలో జిల్లాలో ఉన్నత అధికారుల ద్వారా ఇప్పటికే విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన సదస్సులు నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థులు, వివిధ శాఖల హెచ్ఓ డిలు, అధ్యాపక అధ్యాపక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పెదవడ్లపూడిలో రైతన్న మీకోసం కార్యక్రమం



తాడేపల్లి, జూన్ 25, ప్రభాతవార్త : పెదవడ్లపూడి, చిన్నవడ్లపూడి గ్రామాలలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామలలో రైతులకు వ్యవసాయ సాంకేతిక యాజమాన్యం ( ఆత్మ )వారి సౌజన్యంతో రైతులకు వరిలో విత్తన శుద్ధిని సూడొమోనోస్, లేదా బీజామృతంతో ఏ విధంగా చేసుకోవాలో చూపించారు. అదే విధంగా ట్రైకోడెర్మా విరిడి కల్చరు ఉపయోగాలు, తయారీ విధానం గురించి ప్రత్యక్షంగా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికారిక సంస్థ సీఈవో బి రామరావు, గుంటూరు జిల్లా డి పి యం కె రాజ్ కుమారి, మంగళగిరి యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, ఇంచార్జ్ మంగళగిరి ఏడిఏ సంధ్యారాణి, మండల వ్యవసాయ అధికారిని శైలజ రాణి, ఏఈఓ వెంకయ్య , గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీక్లబ్ సహకారంతో మారుభూమిలో దహన ప్లాట్ ఫామ్ ఏర్పాటు

తెనాలి జూన్25(ప్రభాతవార్త): రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం మరియు రోటరి క్లబ్ ఆఫ్ డెక్కన్ హైదరాబాద్ వారి సహకారంతో డేర్ ప్రాజెక్ట్ క్రింద సోమసుందరపాలెం లోని స్మశాన వాటిక లో దహన ప్లాట్ ఫామ్ ను గురువారం రోటరీ డిస్టిక్ 3150 గవర్నర్ డాక్టర్ సోమవరపు వెంకటరాం ప్రసాద్ చే ప్రారంభించడం జరిగింది. రోటరీ క్లబ్ తెనాలి వైకుంటపురం అధ్యక్షులు నల్లూరి



వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా డిస్టిక్ గవర్నర్ ఎస్ వి రామ్ ప్రసాద్, అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్, మాట్లాడుతూ ఈ ప్రాజెక్టుకి సహకరించిన డక్కన్ క్లబ్ డేర్ ప్రాజెక్ట్ చైర్మన్ త్రిపురనేని మురళి కి డెక్కన్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ డిస్టిక్ క్యాబినెట్ కన్నెగంటి మురళీకృష్ణ, గ్రామ పెద్దలు కేసన హనుమంతరావు, వాకా వీరాంజనేయులు, కేశన అచ్యుతరామయ్య, వాకా అర్జున్, జొన్న బాలశంకర్, క్లబ్ సభ్యులు ఈదర శ్రీనివాసరావు, గుమ్మడి సరోజబాబు, కొల్లి రాజేంద్రప్రసాద్, రాజశేఖర్ రెడ్డి, ఆలపాటి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

అమరావతి, జూన్25(ప్రభాతవార్త): వైకుంటపురం గ్రామంలో సిపిఐ నేతలు గురువారం పర్యటించారు. ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు పంట రుణాలు అందించి నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ అమరావతి మండల కార్యదర్శి వైరా పట్నం రామకృష్ణ



అన్నారు. అతివృష్టి అనావృష్టిలో పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక, తెచ్చిన అప్పులు తీర్చలేక రైతులు తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడు తున్నారని ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలని నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు కోరారు. డాక్టర్ స్వామినాథ కమిషన్ సిఫార్సులను అమలు చేసి రైతులకు వడ్డీ లేని రుణాలు అందించి ఎరువుల ధరల నియంత్రణను చేపట్టి, నాణ్యమైన విత్తనాలు పురుగు మందులను రైతులకు ప్రభుత్వ రైతు సేవా కేంద్రాల ద్వారా అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవరావు, శరణం విజయ, భోగినేని సుబ్బయ్య, నందూరు సత్యానందం, అంకోలు మాణిక్యం పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ పట్టాభిషేక మహోత్సవ బైక్ ర్యాలీ కరపత్రం ఆవిష్కరణ

తెనాలి జూన్25(ప్రభాతవార్త): చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేక మహోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ చత్రపతి శివాజీ స్మారక సమితి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీని ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి సంబంధించి తెలుగుదేశం పార్టీ తెనాలి పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు ఫణిదపు దుర్గా చేతుల మీదగా బైక్ ర్యాలీ యొక్క కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఫణిదపు దుర్గా మాట్లాడుతూ, తెనాలి వ్యవసాయ మార్కెట్ యార్డ్ దగ్గర నుంచి ప్రారంభమయ్యే శివాజీ చౌక్ వరకు ఏర్పాటు చేసిన శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని చెప్పి కోరుతూ తెనాలి నియోజకవర్గ పరిసర ప్రాంతా యువకులు మేధావులు



ప్రముఖులు మహిళలు అందరూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతూ, చత్రపతి శివాజీ మహారాజ్ హిందూ ధర్మం కోసం వారు చేసిన త్యాగాలను కొనియాడుతూ, వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. శ్రీ చత్రపతి శివాజీ స్మారక సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు మైల హరికృష్ణ మాట్లాడుతూ జూన్ 28న తెనాలి మార్కెట్ యార్డ్ దగ్గర్నుంచి ప్రారంభమయ్యే ఒక చత్రపతి శివాజీ మహారాజ్ ర్యాలీకి ముఖ్య అతిథిగా, భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్, బిజెపి ఎస్సీ మోర్చా ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు పానతాల సురేష్, తెలంగాణ హిందూ ధర్మ రక్షణ అధ్యక్షులు చీకోటి ప్రవీణ్ ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారు. కావున ఈ యొక్క కార్యక్రమాల్లో చత్రపతి శివాజీ మహారాజ్ హిందూ ధర్మం కోసం వారు చేసిన ఎన్నో త్యాగాలు మరువలేనివి ఈ చత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తిని హిందువులంతా ఏకం అవ్వాలని కోరుతూ ఈ యొక్క ర్యాలీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ స్మారక సమితి కమిటీ సభ్యులు చీమలదిన్నె విజయ్ , పోతర్లంక చైతన్య, రాచవుల సాయిరామ్, తాడిబోయిన సాయి కోటేశ్వరరావు, ఆరాధ్యుల అంకమ్మ రావు, బంటి, మైలా నాగార్జున, బాలకృష్ణ, గోపాల్, తడివక శివసాయి కృష్ణ తదితరులు పాల్గొనారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో వార్షికోత్సవం

అమరావతి, జూన్25(ప్రభాతవార్త): పవిత్ర పుణ్యక్షేత్రమైన అమరావతి ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో గురువారం అమ్మవారికి 32 వార్షికోత్సవం సందర్భంగా తెల్లవారుజామున నాలుగు గంటలకు గణపతి కి అభిషేకాలు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని అత్యంత వైభవంగా అలంకరించి ఆలయ అర్చకులు ఈచర్ల బాలాజీ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం ఆలయ కమిటీ వారు తీర్థ ప్రసాదాలు అందించారు. సాయంత్రం ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు పారేపల్లి పుష్పలత మహిళా మండలివారి



ఆధ్వర్యంలో అమ్మవారీ లలితా సహస్రనామ పారాయణం చేశారు. అనంతరం అమ్మవారికి కుంకుమ అర్చన అత్యంత వైభవంగా ఆర్యవైశ్య మహిళలు నిర్వహించారు కమిటీ వారు తీర్థ ప్రసాద వినియోగం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అధ్యక్షుడు చేగు రాము సెక్రెటరీ పసుమర్తి శివ సుబ్బారావు ట్రెజరర్ వంగేటి బాబు గౌరవ అధ్యక్షులు పారేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యక్షులు పెండ్యాల శ్రీనివాసరావు పులిపాటి పవన్ కుమార్ కొప్పురావూరి గణేష్ తదితరులు పాల్గొన్నారు

## మురుగునీటి పారుదలకు ఆటంకం లేకుండా చూడండి : మున్సిపల్ కమీషనర్:

తెనాలి మున్సిపాలిటీ జూన్25(ప్రభాతవార్త): వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని, మురుగునీటి కాలువల్లో పారుదలకు ఆటంకం లేకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు



సిబ్బందికి ఆదేశించారు. గురువారం పట్టణంలోని ఐతనగర్ 39వ వార్డులో అంబేద్కర్ విగ్రహం ఎదురుగా ఉన్న వీధిలో కాలువ పూడికతీత పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వర్షపు నీటి పారుదల సక్రమంగా జరిగేలా కాలువల్లో పేరుకుపోయిన మట్టి, చెత్తను తొలగించారు. మురుగు నీరూ నిల్వ ఏర్పడకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రముగా ఉండే విధంగా చూడాలని సంబంధిత సిబ్బందినీ ఆదేశించారు. దానితో పాటు 40 వార్డు లో మురుగు నీరు పారుదల కు ఆటంకం లేకుండా పాప్ కార్ట్ చేత కచ్చ కాలువ తీయించారు. వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కాలువలలో నీటిపారుదలకు ఆట్నక లేకుండా చూడాలని సూచించారు. కమీషనర్ వెంట శానిటరీ ఇన్స్పెక్టర్లు తిరుమల శెట్టి ప్రసాద్, అనుపమ సిబ్బంది పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఆర్టీసీ ఉద్యోగుల ధర్నా:




తెనాలి మున్సిపాలిటీ జూన్ 24(ప్రభాతవార్త): ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, తెనాలి బస్టాండ్ నందు ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. పెండింగ్ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈపూరి విజయ్ కుమార్, తెనాలి డిపో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వి. శంకర్ రావు, నలుకుర్తి సుధాకర్ రావు పాల్గొన్నారు. జోనల్ నాయకులు ఐమళ్ళ రాజేష్ కన్నా, నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు ఎన్. సుధాకర్ రావు, కే. శ్రీనివాసరావు, గ్యారేజీ నాయకులు దీపాల దేవ శ్రీనివాస్, వి. జోషి బాబు, బాలాజీ హాజరయ్యారు. మహిళా నాయకులు దానబోయిన లక్ష్మి పార్వతి దేవి, వి. ప్రసన్న కుమారి, కె.ఎల్. ప్రభావతితో పాటు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొని నిరసన తెలిపారు.

26-6Pg5_26-6Pg5.qxd 25/Jun/26 11:03 PM Page 1



# 9వ తరగతి పాఠ్యాంశంగా 'ఎమర్జెన్సీ'




## ఎన్‌సిఇఆర్‌టి నిర్ణయాన్ని స్వాగతించిన బిజెపి
## సరైన నిర్ణయం తీసుకుంది: కేంద్ర మంత్రి ప్రధాన్
## ఎన్‌సిఇఆర్‌టిపై మండిపడిన కాంగ్రెస్, ప్రతిపక్షాలు

**న్యూఢిల్లీ, జూన్ 25:** స్వాతంత్ర్యానంతర భారత చరిత్రలో అత్యంత సంక్షోభ భరితమైన ఘట్టాలలో ఒకటైన 1975-77 నాటి అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) గురించి, తొలిసారిగా 9వ తరగతి సాంఘిక శాస్త్ర పాఠ్యపుస్తకంలో ప్రస్తావించారు. భారత ప్రజాస్వామ్యం ఎదుర్కొన్న, అధిగమించిన ప్రధాన సవాళ్లలో ఒకటిగా ఎన్‌సిఇఆర్‌టి దీనిని ఇందులో పొందుపరిచింది. 'అండర్‌స్టాండింగ్ సొసైటీ: ఇండియా అండ్ బియాండ్' అనే కొత్త సాంఘిక శాస్త్ర పాఠ్యపుస్తకం ద్వారా, మాధ్యమిక పాఠశాల పాఠ్యప్రణాళికలో అత్యవసర పరిస్థితికి సంబంధించిన అంశాన్ని తొలిసారిగా చేర్చింది. గతంలో 9వ తరగతి పాఠ్యపుస్తకంలో దీని ప్రస్తావన లేదని, అయితే సవరించిన పాఠ్య ప్రణాళికలో భాగంగా దీనికోసం ఒక ప్రత్యేక విభాగాన్ని జోడించామని ఎన్‌సిఇఆర్‌టి అధికారి పేర్కొన్నారు. 1975లో అత్యవసర పరిస్థితి విధించి ఇటీవల 50 యేళ్ల పూర్తయిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం విశేషం. ఈ అధ్యాయం అత్యవసర పరిస్థితిని కేవలం ఒక వివిక్త చారిత్రక ఘటనగా కాకుండా, భారత రాజ్యాంగ వ్యవస్థకు ఎదురైన ఒక పరీక్షగా పరిగణిస్తూ, ప్రజాస్వామ్య బలాలు, బలహీనతల విస్తృత పరిశీలనలో భాగంగా దీనిని విశ్లేషిస్తుంది. 1970ల ప్రారంభంలో నెలకొన్న రాజకీయ అసంతృప్తి (ఆర్థిక ఇబ్బందులు, నిరుద్యోగం, ఇందిరా గాంధీ నేతృత్వంలోని ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకత వంటివి) నుండి తదనంతర పరిణామాల వరకు ఉన్న సంబంధాన్ని ఈ పుస్తకం స్పష్టంగా వివరిస్తుంది.

**ఎన్‌సిఇఆర్‌టిది సరైన నిర్ణయమే**

"ఎన్‌సిఇఆర్‌టి సరైన పని చేసింది. భవిష్యత్ తరాలు అత్యవసర పరిస్థితి నాటి చీకటి కోణాలను తెలుసుకోవాలి. అర్థం చేసుకోవాలి, తద్వారా అటువంటి పరిస్థితి మళ్లీ తలెత్తకుండా ఉంటుంది. అందుకే ఎన్‌సిఇఆర్‌టి దీనినిప్రధానాంశంగా తీసుకు వచ్చింది. ఎన్‌సిఇఆర్ మంచిపనిచేసింది" అని కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అభిప్రాయ పడ్డారు. "భారత రాజ్యాంగ చరిత్రలోని ఆ "చీకటి అధ్యాయం" మళ్లీ పునరావృతం కాకుండా చూసేందుకు దానిని గుర్తుంచుకోవాలని పేర్కొంటూ బిజెపి కూడా ఈ నిర్ణయానికి మద్దతు తెలిపింది. అయితే, ఎన్‌సిఇఆర్‌టి నిర్ణయంపై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. రాబోయే తరాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతికూలతను, విద్వేషాన్ని పెంచేందుకే కేంద్ర ప్రభుత్వ ఒత్తిడితో పాఠ్యపుస్తకాల్లో ఇలా మార్పులు చేశారని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ మండిపడ్డారు. విద్యావ్యవస్థను సైతం రాజకీయాలకు వాడుకుంటు న్నారంటూ విమర్శలు గుప్పించారు.

**ఎన్‌సిఇఆర్‌టి పాఠ్యపుస్తకాలపై నదుల పేర్లు**

ఎన్‌సిఇఆర్‌టి తమ నూతన పాఠ్యపుస్తకాల రూపకల్పనలో భారతదేశ సాంస్కృతిక, భౌగోళిక వారసత్వానికి పెద్దపీట వేసింది. ఇందులో భాగంగా వివిధ భాషల పాఠ్యపుస్తకాలకు భారతదేశంలోని ప్రముఖ జీవనదుల పేర్లను పెట్టింది. హిందీ పాఠ్యపుస్తకానికి 'గంగ', ఇంగ్లీష్ పుస్తకానికి 'కావేరి', ఉర్దూ పాఠ్యపుస్తకానికి 'జమున' (యమున) అని నామకరణం చేశారు. కర్ణాటకలో ప్రవహించే ముఖ్య నదులలో ఒకటైన కృష్ణా నది గుర్తుగా కన్న పాఠ్యపుస్తకానికి 'కృష్ణ' అని పేరు పెట్టింది. అలాగే తెలుగు భాషకు 'గోదావరి' అనే పెట్టే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తుండగా, అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



# 27న సీషెల్స్‌కు ప్రధాని

## మూడ్రోజులు పర్యటించనున్న మోడీ
## ఆ దేశ స్వర్ణోత్సవ వేడుకలకు హాజరు

**న్యూఢిల్లీ, జూన్ 25:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ నెల 27 నుంచి 29 వరకు సీషెల్స్‌లో పర్యటించనున్నారు. ఆ దేశ జాతీయ దినోత్సవ స్వర్ణోత్సవ వేడుకలకు ప్రధాని మోడీ గౌరవ అతిథిగా హాజరుకానున్నారు. సీషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మిని ఆహ్వానం మేరకు ప్రధాని మోడీ సీషెల్స్‌లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటన సందర్భంగా, ద్వైపాక్షి క సహకారం పూర్తి స్థాయిని సమీక్షి ంచడానికి, పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను పంచుకోవడానికి ప్రధాని మోడీ, అధ్యక్షుడు హెర్మినితో చర్చలు జరుపుతారని విదేశాంగ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ప్రధాని మోడీ సీషెల్స్ జాతీయ అసెంబ్లీని ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు, ప్రవాస భారతీయులతో కూడా సమావేశం కానున్నారు. "భారత్, సీషెల్స్ దేశాలు ఉమ్మడి చారిత్రక, సాంస్కృతిక, ప్రజల మధ్య సంబంధాల ఆధారంగా సుదీర్ఘకాల భాగస్వామ్యాన్ని పంచుకుంటున్నాయి. హిందూ మహాసముద్ర ప్రాంతంలో ఒక కీలకమైన సముద్ర సరిహద్దు పొరుగు దేశంగా, భారతదేశపు 'మహాసాగర్ విజన్' (వివిధ ప్రాంతాలలో భద్రత, వృద్ధి కోసం పరస్పర, సంపూర్ణ పురోగతి)లో 'గ్లోబల్ సౌత్' పట్ల మా నిబద్ధతలో సీషెల్స్‌కు ఒక ప్రత్యేక స్థానం ఉంది," అని విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రధాని మోడీ సీషెల్స్ పర్యటన, రెండు దేశాల మధ్య ఉన్న బలమైన, శాశ్వతమైన స్నేహాన్ని పునరుద్ఘాటిస్తుందని, అలాగే అన్ని రంగాలలో ద్వైపాక్షి క సంబంధాలను పెంపొందించుకోవడానికి ఇరు దేశాల ఉమ్మడి నిబద్ధతను బలోపేతం చేస్తుందని వివరించింది.



## నా ప్రతిష్టను దిగజార్చేందుకు
# రాజకీయ కుట్రలు
## పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ ధ్వజం

**చండీఘడ్,జూన్ 25:** తన ప్రతిష్టను దిగజార్చేందుకు ఫేక్ వీడియోలను వినియోగిస్తున్నారని పంజాబ్ సిఎం భగవంత్ సింగ్ మాన్అన్నారు. రాజకీయ లబ్ధికోసం తనపై మతపరమైన ఆదేశాలను జారీ చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు. మద్యం సేవిస్తూ సిక్కు మతగురువుల ఫోటోలపై సిఎం భగవంత్ మద్యం చల్లుతున్నట్లుగా ఉన్న ఓ వీడియో ఇటీవల వైరల్ అయ్యింది. ఆ వీడియో నేపథ్యంలో విపక్ష పార్టీలన్నీ పంజాబ్ సిఎంపై తీవ్ర విమర్శలు చేశాయి. తక్షణమే ఆయన రాజీనామా చేయాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలో ఇవాళ మీడియాను ఉద్దేశించి సిఎం భగవంత్ మాన్ మాట్లాడారు. ప్రజల మెదళ్లలో తన పట్ల ద్వేషం కలిగేలా విపక్షలు ప్రయత్నిస్తున్నాయని, కానీ వాళ్ల ఆ ప్రయత్నంలో సఫలం కాలేరని ఆయన అన్నారు. మతపరంగా తనను అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నట్లు చెప్పారు. గురుద్వారాల ముందు తనకు వ్యతిరేకంగా శిరోమణి గురుద్వారా ప్రబందక్ కమిటీలు బోర్డులు ఏర్పాటు చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. మద్యం తాగుతున్న వైరల్ క్లిప్‌లో ఉన్నది తాను కాదని, కెనడాకు చెందిన ఓవ్యక్తి ఆ క్లిప్‌ను తయారు చేసినట్లు సిఎం ఆరోపించారు.

# ఎమర్జెన్సీ ఓ చీకటి అధ్యాయం : ప్రధాని



**న్యూఢిల్లీ,జూన్ 25:** దేశంలో ఎమర్జెన్సీ విధించి 51 యేళ్ల పూర్తయిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. భారత ప్రజాస్వామ్య చరిత్రలోనే ఇది అత్యంత చీకటి అధ్యాయమని, కాంగ్రెస్‌చేసిన ఘోరమైన పాపమని అభివర్ణించారు. ఎమర్జెన్సీని విధించిన వారిని దేశ ప్రజలు ఎప్పటికీ క్షమించవద్దు.. ఎప్పటికీ మర్చిపోవద్దు అని ఆయన పిలుపునిచ్చారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రధాని మోడీ ఒక సుదీర్ఘ పోస్ట్ చేశారు. ఎమర్జెన్సీ 51వ వార్షికోత్సవం భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఎంతటి చీకటి అధ్యాయమో తెలుసుకోండి అనేశీర్షికతో ఆనాటి పరిస్థితులను వివరించారు. ఎమర్జెన్సీకాలంలో పౌరుల హక్కులను, మీడియా స్వేచ్ఛను దారుణంగా అణచివేశారు. ప్రతిపక్ష నాయకులందరినీ అరెస్టు చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పిన వారిని, రాజకీయ అసమ్మతి తెలిపిన వారిని తీవ్రంగా అణచివేశారు. రచయితలు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులతో పాటు సామాన్య పౌరులను కూడా జైళ్లలో పెట్టి చిత్రహింసలకు గురిచేశారు" అని మోడీ ఆరోపించారు. ఆనాడు రాజ్యాంగాన్ని కాలరాశారని, న్యాయ వ్యవస్థను రాజకీయ నియంత్రణలోకి తెచ్చేందుకు నీచమైన ప్రయత్నాలు జరిగాయని మోడీవిమర్శించారు. మీడియాపై తీవ్రమైన ఆంక్షలు విధించారు. ప్రభుత్వ ఆదేశాలను పాటించని వారిని బెదిరించారు లేదా పత్రికలను మూసివేశారు. ప్రాథమిక హక్కులను సస్పెండ్ చేశారు. పౌరులను రక్షించాల్సిన ప్రతి వ్యవస్థ వారికే వ్యతిరేకంగా మారింది. పార్లమెంటును కేవలం ఒక రబ్బరు స్టాంపుగా మార్చేశారని ఆయన పేర్కొన్నారు. అంతటి నిర్బంధం మధ్య కూడా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎందరో పోరాడారని మోడీగుర్తుచేశారు. వివిధ నేపథ్యాలు, సిద్ధాంతాలకు చెందిన ప్రజలందరూ ఏకమై ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ముందుకువచ్చారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా జరిగిన ఆ ఉద్యమంలో పాలుపంచుకునే గౌరవం నాకు కూడా దక్కిందని ఆయన తెలిపారు. ప్రజల పోరాట స్ఫూర్తి ముందు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తలవంచక తప్పలేదని, చివరికి ఎమర్జెన్సీని ఎత్తివేసి ఎన్నికలు నిర్వహించగా, దానిని విధించిన వారు ఘోరంగా ఓడిపోయారని వివరించారు.

# జమ్మూ కాశ్మీర్‌లో పోలీసు స్టేషన్‌పై దాడి..
## కల్నల్, మేజర్ సహా 40 మంది సైనికులపై కేసు



**శ్రీనగర్, జూన్ 25:** కమాండింగ్ ఆఫీసర్, మేజర్ సహా 40 మంది సైనిక సిబ్బందిపై జమ్మూ కాశ్మీర్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కిష్టావర్ జిల్లాలోని ఓ పోలీస్‌స్టేషన్‌పై దాడి చేయడమే కాకుండా, అక్కడ ఉన్న ప్రభుత్వ అధికారులు, పోలీసులను కొట్టారనేది ప్రధాన ఆరోపణ. అథోలి పోలీస్‌స్టేషన్‌పై 17 రాష్ట్రీయ రైఫిల్స్‌కు చెందిన కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎన్ అరుణ్‌గాంధీ, మేజర్ వికాస్ శర్మ, నయిబ్ సుబేదార్ శంకర్ గుర్జేతోపాటు 30 నుంచి 40 మంది జవాన్లు దాడికి పాల్పడినట్టు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. హత్యాయత్నం, ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం తదితర సెక్షన్లు నమోదయ్యాయి. దీనిపై స్పందించిన ఆర్మీ.. విచారణకు సహకరిస్తామని తెలిపింది. 'ఈ వివాదం కిష్టావర్ అథోలిలో స్థానిక పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌కు సంబంధింది.. ఈ అంశం సంబంధిత సంస్థాగతయంత్రాంగాల ద్వారా పరిశీలనలోఉంది.

న్యాయప్రక్రియలోభారత సైన్యం పూర్తి సహకారం అందిస్తుంది. సంయుక్త దర్యాప్తు ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటాం. దర్యాప్తు కొనసాగుతున్నందున, ఈ దశలో దీనిపై మరింత వ్యాఖ్యానించడం తొందరపాటు అవుతుంది' అని ఒక రక్షణ శాఖ ప్రతినిధి తెలిపారు.

# జూలై 1 నుంచి పాస్‌పోర్ట్ దరఖాస్తు ఫీజులు పెంపు




## ఇక రూ.2500 ఫీజు, తత్కాల్ రూ.5వేలు

**న్యూఢిల్లీ,జూన్ 25:** కేంద్ర ప్రభుత్వం పాస్‌పోర్ట్ దరఖాస్తు ఫీజులను పెంచింది. పెంచిన కొత్త ఫీజులు జూలై 1 నుంచి అమల్లోకి రానున్నట్లు విదేశాంగ మంత్రిత్వశాఖ గురువారం నోటిఫికేషన్‌లో వెల్లడించింది. పాస్‌పోర్ట్ చట్టం-1967లోని సెక్షన్ 24 ప్రకారం, పాస్‌పోర్ట్ నిబంధనలు-1980లో సవరణలు చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈ సవరణలతో పాస్‌పోర్ట్ జారీ, పునరుద్ధరణ, పోయిన లేదా దెబ్బతిన్న పాస్‌పోర్ట్‌లకు సంబంధించి ఫీజులను పెంచారు. కొత్త ఫీజుల ప్రకారం, 18 యేళ్ల పైబడిన వారు అలాగే ఈ కేటగిరీలో దరఖాస్తు చేసే 15-18 యేళ్ల మైనర్లు 36 పేజీల పాస్‌పోర్ట్‌ను కొత్తగా పొందడానికి లేదా పునరుద్ధరించుకోవడానికి సాధారణ (నార్మల్) విభాగంలో రూ.2,500 చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు 36 పేజీల పాస్‌పోర్ట్ బుక్‌లెట్‌కు పెద్దలు రూ.1,500, 60 పేజీల బుక్‌లెట్‌కు రూ.2,000 చెల్లించేవారు. 18 యేళ్లలోపువారికి రూ.1,000 ఫీజుఉండేది. అలాగే 8 యేళ్ల లోపు పిల్లలకు కొత్త పాస్‌పోర్ట్ దరఖాస్తులపై 10 శాతం రాయితీ లభించేది. తత్కాల్ సేవలకు కేంద్రం భారీగా ఫీజులు పెంచింది. తత్కాల్ కేటగిరీలో 36 పేజీల పాస్‌పోర్ట్‌కు ఫీజును రూ.3,500 నుంచి రూ.5,000కు పెంచారు. 60 పేజీల పాస్‌పోర్ట్ కోసం సాధారణ దరఖాస్తుకు రూ.3,500, తత్కాల్ దరఖాస్తుకు రూ.6,000 చెల్లించాల్సి ఉంటుంది. పాస్‌పోర్ట్ పోయిన లేదా దెబ్బతిన్న సందర్భాల్లో కొత్తగా జారీ చేయించుకోవడానికి మరింత అధిక ఫీజులు వసూలు చేయనున్నారు. 36 పేజీల పాస్‌పోర్ట్ రీప్లేస్‌మెంట్‌కు సాధారణ కేటగిరీలో రూ.5,000, తత్కాల్‌లో రూ.7,500 చెల్లించాలి. 60 పేజీల పాస్‌పోర్ట్ రీప్లేస్‌మెంట్‌కు సాధారణ కేటగిరీలో రూ.6,000, తత్కాల్‌లో రూ.8,500 ఫీజు నిర్ణయించారు. మైనర్లకు కూడా కొత్త ఫీజులు18 యేళ్లలోపు మైనర్లకు 36 పేజీల పాస్‌పోర్ట్‌ను కొత్తగా పొందడానికి లేదా పునరుద్ధరించుకోవడానికి సాధారణ కేటగిరీలో రూ.1,750, తత్కాల్‌కేటగిరీలో రూ.4,250 చెల్లించాల్సి ఉంటుంది. మైనర్లకు చెందిన 36 పేజీల పాస్‌పోర్ట్ పోయినా లేదా దెబ్బతిన్నా, రీప్లేస్‌మెంట్‌కోసం సాధారణకేటగిరీలో రూ.4,250, తత్కాల్ కేటగిరీలో రూ.6,750 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని కేంద్రవిదేశాంగశాఖ స్పష్టం చేసింది.

## 12 యేళ్లుగా పాకిస్థానీ
# గృహనిర్బంధంలో ఫ్రాన్స్ మహిళ

**క్వెట్టా,జూన్ 25:** పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రాంతంలో ఒక భయంకరమైన గృహ నిర్బంధం ఉదంతం వెలుగులోకి వచ్చింది. ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దుకు సమీపంలోని బారా అనే మారుమూల పట్టణంలో తన భర్త చేతిలో 12 యేళ్లుగా బందీగా ఉంటూ, తీవ్రమైన గృహ హింసను ఎదుర్కొంటున్న 54 ఏళ్ల ఫ్రెంచ్ మహిళ సిల్వీ యాస్మినాను, ఆమె ఐదుగురు పిల్లలను పాకిస్థాన్ పోలీసులు రక్షించారు. ఈ నెల 18న అందిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఈ రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. యాస్మినా కుమారుల్లో ఒకరు ఎలాగోలా ఇల్లు దాటి బయటకు వచ్చి పోలీసులను ఆశ్రయించడంతో ఈ దారుణం బయటపడింది. వెంటనే స్పందించిన జిల్లా పోలీసు చీఫ్ వకార్ అహ్మద్ నేతృత్వంలోని బృందం బారాలోని ఒక మట్టి ఇటుకల ఇంటిపై దాడి చేసి ఆ కుటుంబాన్ని రక్షించింది. ఆ బాధితురాలు యాస్మినా తెలిపిన వివరాల ప్రకారం 2000వ దశకం ప్రారంభంలో ఆమెకు ఆస్ట్రేలియాలో ఒక పాకిస్థాన్ జాతీయుడితో పరిచయమైంది. ఆ తర్వాత వారు వివాహం చేసుకున్నారు. 2014 నుండి వారు పాకిస్థాన్‌లోని ఈ మారుమూల ప్రాంతంలో నివసిస్తున్నారు. 12 ఏళ్లుగా భర్త తనను, పిల్లలను బయటి ప్రపంచంతో సంబంధం లేకుండా గృహ నిర్బంధం చేశాడని, రోజూ శారీరక, మానసిక హింసకు గురిచేస్తున్నాడని ఆమె పోలీసులకు వివరించింది. పాకిస్థాన్‌లోనే జన్మించిన ఆమె పిల్లలను కనీసం స్కూళ్లకు కూడా పంపించలేదని తేలింది. యాస్మినా ఇచ్చిన ఫిర్యాదు మేరకు గృహ హింస, అక్రమ నిర్బంధం కేసుల కింద ఆమె భర్త అహ్మద్ ఖాన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. బాధిత మహిళ, పిల్లలను ప్రస్తుతం పెషావర్‌లోని మహిళా పోలీస్ స్టేషన్‌కు తరలించి రక్షణ కల్పించారు. సుదీర్ఘ కాలం పాటు బందీలుగా ఉన్న కారణంగా పిల్లలు తీవ్రమైన ఇబ్బందులు పడ్డారని పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం యాస్మినా తన పిల్లలతో కలిసి తిరిగి ఫ్రాన్స్ వెళ్లిపోవాలని కోరుకుంటోంది.

# హర్ముజ్‌ను దాటి వచ్చిన 30 భారతీయ నౌకలు

## అనుమతుల కోసం వేచి ఉన్న మరో 26 నౌకలు




**న్యూఢిల్లీ,జూన్ 25:** ప్రపంచ ఇంధన సరఫరాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిలో నెలకొన్న ఉద్రిక్తతలు ఎట్టకేలకు తగ్గుముఖం పట్టడంతో నౌకల రాకపోకలు పెరిగాయి. భారత్‌కు వస్తున్న 30 నౌకలు ఇప్పటికే సురక్షితంగా ఈ జలసంధిని దాటాయని, మరో 26 నౌకలు ప్రయాణ అనుమతి కోసం వేచి ఉన్నాయని భారత షిప్పింగ్ మంత్రిత్వ శాఖ వర్గాలు వెల్లడించాయి. పర్షియన్ గల్ఫ్ ప్రాంతం నుండి వచ్చే ముడిచమురు, ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ (ఎల్‌పీజీ), వ్యవసాయానికి అవసరమైన ఎరువుల సరఫరా కోసం భారతదేశం ప్రధానంగా ఈ మార్గంపైనే ఆధారపడుతుంది. తాజా పరిణామాలతో దేశంలో ఇంధన భద్రతకు ఉన్న ముప్పు తప్పినట్లయింది. ఇటీవలి ప్రాంతీయ ఘర్షణల కారణంగా ఇరాన్ ఈ జలసంధిపై పట్టు బిగించి, నౌకల రాకపోకలను అడ్డుకోవడంతో వందలాది నౌకలు పర్షియన్ గల్ఫ్‌లోనే నిలిచిపోయాయి. అమెరికా-ఇరాన్ ఒప్పందం ప్రకారం ప్రస్తుతం రాకపోకలను క్రమంగా పునరుద్ధరిస్తున్నారు. ఇంకా వేచి ఉన్న 26 భారతీయ నౌకల్లో 3 నౌకలు ఇంధన లోడుతో, 10 నౌకలు ఎరువులతో, మిగిలిన 13 నౌకలు ఇతర నిత్యావసర వస్తువులతో ప్రయాణానికి సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటికే అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ (ఏడీఎన్‌వోసీ)కి చెందిన రెండు భారీ ఎల్ఎన్‌జీ ట్యాంకర్లు సురక్షితంగా ప్రయాణించి తమిళనాడులోని ఎన్నూర్, కేరళలోని కొచ్చి టెర్మినల్స్‌కు గ్యాస్ చేరవేశాయి. హర్మూజ్ జలసంధి ద్వారా రవాణా సాఫీగా సాగితే దేశంలో ఇంధన ధరలు స్థిరపడతాయని, ఎరువుల కొరత తీరి వ్యవసాయ రంగానికి మేలు జరుగుతుందని నిపుణులు భావిస్తున్నారు. అయితే, యుద్ధం ముగిసినప్పటికీ బీమా ఖర్చులు పెరగడం, సముద్రంలో మైన్ల తొలగింపు వంటి సవాళ్లు ఉన్నందున రవాణా పూర్వస్థితికి రావడానికి మరికొన్ని వారాల సమయం పట్టే అవకాశం ఉంది.

# మీ నాన్న ఎక్కడ?.. ఆయన వస్తారు!

## సిఎం విజయ్ వ్యాఖ్యలపై డిఎంకె శ్రేణుల ఆగ్రహం
## విజయ్ అలా మాట్లాడకూడదన్న విపక్షాలు

**చెన్నై,జూన్ 25:** తమిళనాడు సిఎం జోసెఫ్ విజయ్ అసెంబ్లీలో చేసిన మీ తండ్రి ఎక్కడ అనే పదునైన వ్యాఖ్య రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ ఒక్క వ్యాఖ్యతో డిఎంకె శ్రేణుల్లో కొత్త ఆవేశం పెల్లుబుకింది. మాజీ సిఎం, డిఎంకె అధినేత ఎంకె స్టాలిన్‌ను తిరిగి శాసనసభకు తీసుకు రావాలనే డిమాండ్లు బహిరంగంగా వినిపిస్తున్నాయి. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో డిఎంకెను నడిపించిన ఎంకె స్టాలిన్, తన సొంత నియోజకవర్గం కొలత్తూరులో టివికె అభ్యర్థి చేతిలో అనూహ్యంగా ఓటమిపాలయ్యారు. అప్పటినుంచి ఆయన అసెంబ్లీకి దూరంగా ఉంటుండగా, ఆయన కుమారుడు ఉదయనిధి స్టాలిన్ ప్రతిపక్ష నేతగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో సిఎం విజయ్ మాట్లాడుతూ ఒక కథ చెబుతూ మీనాన్న ఎక్కడ?అని ప్రశ్నించారు. ఇది ఉదయనిధిని, సభలో లేని ఆయన తండ్రి స్టాలిన్‌ను ఉద్దేశించి చేసిన పరోక్ష విమర్శగా అందరూ భావించారు. అయితే, డిఎంకె సీనియర్ నేత కేఎన్ నెహ్రూ మరింత ఘాటుగా స్పందించారు. మా నాయకుడిని, మీ నాన్న ఎక్కడ అని అడిగారు కదా? ఆయన వస్తారు. తిరిగి బాధ్యతలు స్వీకరిస్తారు. కానీ ఈ వ్యాఖ్య తర్వాత తమిళనాడు వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు ఆయన రావాలని కోరుకుంటున్నారని అన్నారు. మరోవైపు సిఎం విజయ్ వ్యాఖ్యలపై ఆయన కూటమిలోని భాగస్వామ్య పక్షాల నుంచి కూడా విమర్శలు వచ్చాయి. వీసీకే అధినేత థోల్ తిరుమావళవన్ మాట్లాడుతూ, సిఎం హోదాకు ఇటువంటి వ్యాఖ్యలు తగవని, సభా గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత సిఎంపై ఉందని హితవు పలికారు. ఈ రాజకీయ మాటల యుద్ధం కాస్తా వ్యక్తిగత దూషణల స్థాయికి చేరింది.

# సంక్షిప్త వార్తలు

## పదిలక్షల ఓట్లా!: ఇటలీ ప్రధాని మెలోనీ



**రోమ్, జూన్ 25:** ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీకి భారత్‌పై ప్రత్యేక అభిమానం. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలే అందుకు నిదర్శనం. ఇటీవల ఆ దేశ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోడీ ఆమెకు 'మెలోడీ' చాకెట్లు కానుకగా ఇచ్చిన దృశ్యాలు వైరల్‌గా మారాయి. తాజాగా తన పుస్తకంలో భారత్ పర్యటన గురించి ప్రస్తావించి మన దేశంపై తన అభిమానాన్ని చాటుకున్నారు. మెలోనీ తన కొత్త పుస్తకంలో 'జార్జియా విజన్'లో భారత్ పర్యటన గురించి రాసుకొచ్చారు. పర్యటన సందర్భంగా ఆమెకు స్వాగతం పలుకుతూ రోడ్డుకు ఇరువైపులా భారీగా పోస్టర్లు ఏర్పాట్లు చేశారు. ఢిల్లీలో ప్రయాణిస్తుండగా పక్కనే ఉన్న ఉప ప్రధాని ఆంటోనియో తజని ఓ సరదా వ్యాఖ్య చేశారట. ఈ పోస్టర్లు చూస్తుంటే.. ఢిల్లీ నియోజకవర్గం నుంచి మీరు పోటీ చేస్తే కనీసం 10 లక్షల ఓట్లు వచ్చేలా ఉన్నాయని ఆయన చమత్కరించారట. ఈ విషయాన్ని మెలోని పుస్తకంలో ప్రస్తావించారు.

## ఇథనాల్ కలిపిన పెట్రోల్ సురక్షితం: కేంద్రం

**న్యూఢిల్లీ, జూన్ 25:** దేశవ్యాప్తంగా 20శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ (ఇ20) విక్రయాల నేపథ్యంలో, వినియోగదారుల్లో నెలకొన్న ఆందోళనలను కేంద్రం తొలగించే ప్రయత్నం చేసింది. ఇథనాల్ మిశ్రమ పెట్రోల్ వినియోగం వాహన బీమా క్లెయిమ్‌పై ప్రభావం చూపుతుందన్న ప్రచారంలో నిజం లేదని, ఇది ఆర్థికంగా ప్రయోజనకరమని స్పష్టం చేసింది. అంతర్జాతీయంగా ఆమోదం పొందిన ఈవిధానం యూఎస్, జపాన్ వంటి దేశాల్లో విజయవంతంగా అమలవుతోందని, దీనివల్ల ఇంధన భద్రతతో పాటు కర్బన ఉద్గారాల విడుదలను తగ్గి పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపింది.

## బలోచ్ హక్కుల కార్యకర్తకు జీవిత ఖైదు



**ఇస్లామాబాద్, జూన్ 25:** పాకిస్థాన్‌కు చెందిన ప్రముఖ బలోచ్ హక్కుల కార్యకర్త మహ్రాంగ్ బలోచ్‌కు స్థానిక కోర్టు జీవిత ఖైదు విధించింది. బలోచిస్తాన్ ప్రాంతంలో మానవ హక్కుల ఉల్లంఘనలు, బలవంతపు అదృశ్యాల అంశాలపై మహ్రాంగ్ బలోచ్ ఉద్యమం కొనసాగిస్తున్నారు. ఈ తీర్పుపై మానవ హక్కుల సంస్థలు, కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అయితే చట్టపరమైన ప్రక్రియలో భాగంగానే చర్యలు తీసుకున్నట్లు పాకిస్థాన్ ప్రభుత్వం తెలిపింది. ఈ పరిణామం బలోచిస్తాన్ సమస్యపై అంతర్జాతీయ దృష్టిని మరింత ఆకర్షించే అవకాశముందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

## లెగో ట్రోఫీకి వజ్రాలు.. ధర రూ.70 లక్షలు

**షార్జా, జూన్ 25:** దుబాయ్‌కు చెందిన ప్రముఖ ఆభరణాల వ్యాపారి హేమంత్ కరమ్‌చందానీ తన కుమారుడు లెగో బ్లాక్‌లతో రూపొందించిన ఫిఫా వరల్డ్ కప్ ట్రోఫీని అరుదైన కళాఖండంగా మార్చారు. ఆ ట్రోఫీపై వజ్రాలు, విలువైన రత్నాలను పొదిగి అలంకరించడంతో దాని విలువ దాదాపు రూ.70 లక్షలకు చేరింది. సాధారణ లెగో మోడల్‌ను అత్యంత విలాసవంతమైన జ్యువెలరీ కళాఖండంగా తీర్చిదిద్దిన ఈ వినూత్న ప్రయత్నం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ తండ్రీకొడుకుల సృజనాత్మక నైపుణ్యానికి నెటిజన్లు ఫిదా అవుతూ ప్రశంసిస్తున్నారు.

## ఆ శిలల వయసు 302 కోట్ల సంవత్సరాలు



**సిడ్నీ, జూన్ 25:** వెస్ట్రన్ ఆస్ట్రేలియాలోని 'నార్త్ పోల్‌డోమ్' ప్రాంతంలో భూగర్భ శాస్త్రవేత్తలు అత్యంత పురాతనమైన శిలలను గుర్తించారు. కర్టిన్ యూనివర్సిటీ పరిశోధనల ప్రకారం వీటి వయసు దాదాపు 302.4 కోట్ల సంవత్సరాలుగా నిర్ధారించారు. భూమిపై మొట్టమొదటి ఖండాలు, ప్రాథమిక జీవం ఏర్పడుతున్న అత్యంత పురాతన కాలమైన ఆర్కియన్ యుగానికి చెందిన ఏకైక ఉల్కాపాత గుంత ఇదేనని తమ పరిశోధనలో తేలిందని చెప్పారు. రాళ్లపైన ఉన్న జర్కాన్, అపటైట్ అనే సూక్ష్మ ఖనిజాలను సేకరించి వయసును నిర్ధారించామని వెల్లడించారు.

26-6Pg6exHMNWJQE_26-6Pg6exHMNWJQE.qxd 25/Jun/26 11:10 PM Page 1



# తిరుమల సమాచారం



## అన్నప్రసాదం ట్రస్టుకు రూ.11 లక్షల విరాళం

**తిరుమల, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలకు వస్తున్న శ్రీవారి భక్తులకు నిత్యం రుచిగా శుచిగా ఉచితంగా అన్నప్రసాద సేవలను అందిస్తున్న టిటిడి ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు గురువారం రూ.11 లక్షలు విరాళం అందాయి. బెంగుళూరుకు చెందిన హైషాని ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ విరాళాన్ని అందించింది. డిడిని శ్రీవారి ఆలయంలో రంగనాయకుల మండపంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరికి సంస్థ ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, సంస్థ ప్రతినిధి రాఘవేంద్ర, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## కృష్ణస్వామిగా పద్మావతి.. తెప్పపై జలవిహారం

**తిరుమల, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుచానూరు పద్మావతిఅమ్మవారి పద్మసరోవరంలో కృష్ణస్వామి దివ్య తెప్ప విహరించింది. పద్మావతి అమ్మవారి ఆలయ వార్షిక తెప్పోత్సవాలు గురువారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు రుక్మిణి, సత్యభామ సమేత కృష్ణస్వామి పద్మసరోవరంలోని సుందరంగా అలంకరించిన తెప్పపై మూడు ప్రదక్షిణలు చేస్తూ భక్తులకు దివ్య మంగళ దర్శనం ప్రసాదించారు.

**పద్మసరోవరంలో దివ్య తెప్ప విహారం:** సాయంత్రం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను మంగళవాయిద్యాల నడుమ పద్మపుష్కరిణి వద్దకు వేంచేపు చేశారు. అనంతరం సాయంత్రం 6.30 నుండి రాత్రి 7.15 గంటల వరకు జరిగిన తెప్పోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. పద్మసరోవరంలో విద్యుద్దీపాల వెలుగుల్లో సాగిన ఈ దివ్య విహారం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. తెప్పోత్సవాలలో భాగంగా ఆలయ నాలుగు మాడవీధుల్లో నిర్వహించిన భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ డాక్టర్ ఎ.శరత్, డిప్యూటీ ఇఒ పి.హరింద్రనాథ్, సూపరింటెండెంట్లు సురేష్, రమేష్, ఆలయ ఇన్‌స్పెక్టర్ చలపతి, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## నేటి నుండి శ్రీవారి జ్యేష్టాభిషేకాలు

- ఉత్సవమూర్తుల పరిరక్షణకు జాగ్రత్తలు



**తిరుమల, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న కలియుగ వైకుంఠం తిరుమలలో కొలువైన వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు అరిగిపోకుండా పరిరక్షణకు మూడురోజులపాటు జ్యేష్టాభిషేకాలు నిర్వహిస్తారు. ప్రతి ఏడాది జూన్‌మాసంలో జ్యేష్టానక్షత్రానికి ముగిసేలా జరిపించే ఈ జ్యేష్టాభిషేకాల్లో ఉత్సవమూర్తులకు సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణ మండపంలో నిర్వహించే ఈ క్రతువులో ఉన్న బంగారు కవచాలు తొలగించి రోజుకో కవచం ధరింప జేస్తారు. మళ్ళీ మూడవరోజు బంగారుకవచంలోనే ఉత్సవమూర్తులను అలంకరింపజేసి ఏడాది పూర్తిగా అలాగే ఉంచుతారు. దేవదేవుడు శ్రీవేంకటేశ్వర స్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు,కైంకర్యాలు నిర్వహిస్తారు. వీటివల్ల ఉత్సవమూర్తులు అరిగిపోకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు వైఖానస ఆగ మోక్తంగా జ్యేష్టాభిషేకాలు జరిపిస్తారు. సంపంగి ప్రాకారంలోని కల్యాణోత్సవ మండపంలో జరిగే ఈ ఉత్సవాల్లో తొలిరోజు నేడు శుక్రవారం రుత్వికులు శాంతి హోమం నిర్వహిస్తారు. హోమాలు, అభిషేకాలు, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఉత్సవమూర్తులకు వజ్రకవచం అలంకరిస్తారు. ఆలయ మాఢవీధుల్లో ఊరేగి స్తారు. రెండవరోజు యధావిధిగా కైంకర్యాలు నిర్వహించి ఉత్సవమూర్తులకు ముత్యాలకవచం ధరింపజేస్తారు. చివరగా మూడవరోజు 28వతేదీ ఆదివారం విశేష పూజలు,అభిషేకాలు జరిపించి మళ్ళీ బంగారుకవచం ధరింపజేస్తారు. బంగారుకవచంలోనే ఏడాదంతా విశేష పూజలు, ఉత్సవాలు జరిపించుకుంటారు. ఇప్పటికే జూన్‌నెలలో జరిగే ఈ మూడురోజుల జ్యేష్టాభిషేకాలకు ఆన్‌లైన్‌లో సేవా టిక్కెట్లు విడుదల చేశారు. జ్యేష్టాభిషేకాన్ని పురస్కరించుకుని 28వ తేదీ కళ్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవ సేవలను

## హర్యానా కురుక్షేత్రలో శ్రీవారి బ్రహ్మోత్సవం



**తిరుమల, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** హర్యానా రాష్ట్రంలోని పుణ్యక్షేత్రం కురుక్షేత్రలో వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ధ్వజారోహణ మహోత్సవంతో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. వేదఘోషలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణలతో ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు పాంచరాత్ర ఆగమోక్త విధానంలో ధ్వజారోహణ ఘట్టాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు అధికారిక శ్రీకారం చుట్టగా, భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు స్వామివారి అనుగ్రహాన్ని పొందారు.రాత్రి పెద్దశేష వాహనం వేడుకగా నిర్వహించారు. నేటి ఉదయం చిన్నశేష వాహనం,రాత్రి హంస వాహనం,27న ఉదయం సింహ వాహనం, రాత్రి ముత్యపుపందిరి వాహనం,28న ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రి సర్వభూపాల వాహనం, 29న ఉదయం మోహినీ అవతారం, సాయంత్రం శ్రీదేవిభూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం, రాత్రి గరుడ వాహనసేవ, 30న ఉదయం హనుమంత వాహనం, రాత్రి గజ వాహనం, జులై 1న ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం, 2న ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వ వాహనం, 3న చక్రస్నానం, ధ్వజావరోహణంతో ముగుస్తాయి. జూన్ 29న ఉదయం మోహినీ అవతారంలో స్వామివారు భక్తులకు దర్శనమివ్వనుండగా, సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు కల్యాణోత్సవం వైభవంగా నిర్వహిస్తారు. అనంతరం గరుడ వాహనసేవ జరగనుంది. బ్రహ్మోత్సవాల అనంతరం 4న సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు శ్రీవారికి పుష్పయాగం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఎఇఒ బాలరాజు, ఆలయ ఇన్‌స్పెక్టర్ మోహన్‌రెడ్డి, అధికారులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టిటిడి చైర్మన్ కోసం అన్వేషణ?


- సిఎం సొంత జిల్లా వారికి అవకాశముంటుందన్న ఊహాగానాలు

**తిరుమల, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానమ్ ఆలయ పాలనా వ్యవహారాలు పర్యవేక్షించేందుకు కీలకమైన బోర్డు ఛైర్మన్ పదవికోసం ప్రభుత్వం అన్వేషణ మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. దేశంలోనే అత్యంత ప్రాధాన్యత ఉన్న టిటిడి ఛైర్మన్ పదవికి సిఎం చంద్రబాబు సొంత జిల్లా వాసుల్లో ఆధ్యాత్మిక, భక్తిభావం సేవానిరతి కలిగిన వారికి అవకాశం కల్పించాలని సిఎం ఆలోచనగా ఉన్నట్లు సమాచారం. ఈ దఫా టిటిడి ఛైర్మన్ పోస్టు నియామకంలో ఆచితూచి అడుగేయ నుండటం వల్ల 2029లో జరగనున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో ఉంచుకున్నట్లు పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. అంతేగాక ఇప్పటికే తన సొంత జిల్లాలో నాలుగు దశాబ్దాలుగా పార్టీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేస్తున్న నాయకులకు తగిన ప్రాధాన్యత లేదనేది సీనియర్ నేతలు అసహనం వ్యక్తం చేసిన సందర్భాలు లేకపోలేదు.

రానున్న నవంబర్‌కు బిఆర్‌నాయుడు పదవీకాలం ముగియనుండటంతో 2029 ఎన్నికలే ప్రామాణికంగా టిటిడి బోర్డు నూతన ఛైర్మన్ కోసం చంద్రబాబు అన్వేషణ మొదలుపెట్టినట్లు పార్టీ వర్గాల్లో చర్చ మొదలైంది. ఛైర్మన్ పదవీకాలం గడువు లోపుగా మంచి సమర్ధుడైన వ్యక్తిని ఎంపిక చేయడానికి ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించారని తెలుస్తోంది. ఛైర్మన్ పదవికి తగిన ముగ్గురి పేర్లు సూచించమని పార్టీ సర్వే విభాగం వారిని కోరినట్లు తెలిసింది. ఇక బోర్డు సభ్యుల పేర్లు కూడా పరిశీలిస్తున్నారని విశ్వసనీయంగా తెలిసింది. టిటిడి పవిత్రత కాపాడుతూ భక్తుల సేవలో తరించగల వ్యక్తిని ఛైర్మన్‌గా నియమించాలన్న లక్ష్యంతో ఉన్నారు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటం చూసే వ్యక్తికి బాధ్యత అప్పగించాలని చూస్తున్నారు. దీని కోసం, దైవభక్తి, నిబద్ధత, పరిపాలనా దక్షత కల వ్యక్తి అయితే మంచిదని భావిస్తున్నారు.

### 'బాబు' మదిలో అదృష్టం ఎవరికో!?

ఈ నేపద్యంలో తిరుపతి, చిత్తూరు జిల్లాలకు చెందిన విద్యావంతుడు, టిటిడి పట్ల అవగాహన, అనుభవం ఉన్న వారి కోసం పరిశీలన ప్రారంభించారు. అయితే సామాజిక న్యాయం, రాజకీయ ప్రయోజనం కూడా కాపాడుకోవాలని భావిస్తున్నారు. ఇదిలా ఉండగా టిటిడిలో గత వైసిపి హాయాంలో జరిగిన అనేక అక్రమాలు, పొరబాట్లపై తాజా బోర్డు చర్యలకు ఉపక్రమించడంతో వైసిపి నేత ,మాజీ టిటిడి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి బి ఆర్ నాయుడుపై అనేక ఆరోపణలు చేసి ఇబ్బంది పెట్టారు. ఇప్పటికీ అడుగడుగునా వైసిపి నేతలు టిటిడిని లక్ష్యం చేసుకుని ప్రభుత్వానికి ఇబ్బంది కలిగిస్తున్నారు. దీనికి తోడు రెండేళ్లుగా టిటిడికి చెందిన ఎస్వీబీసీ చానల్ సిఇఒ, ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శి, శ్వేత డైరెక్టర్



నియామకాలు జరగలేదు. ఈ నేపద్యంలో సమర్థుడైన వ్యక్తి కోసం అన్వేషిస్తున్నారు. దీని కోసం చంద్రబాబుకు నమ్మిన వ్యక్తిగా ఉన్న ఒక ఎమ్మెల్యే పేరు పరిశీలనలోకి వచ్చిందని తెలిసింది. అయితే ఆయన అందుకు సుముఖంగా లేరని సమాచారం. టిడిపి అధికారంలో ఉండగా బలిజ, బిసి, కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారికి అవకాశం కల్పించారు. కాబట్టి ఇతర సామాజిక వర్గానికి చెందిన వారి పేర్లు పరిశీలనలోకి వస్తాయని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. విషయం తెలిసి ఇప్పటికే ఒకరిద్దరు ఆశావహులు ప్రయత్నాలు ప్రారంభించారనేది గుప్పుమంటోంది.

# ఎపిలో ఆర్ధిక వ్యవస్థ ఛిద్రం!

- ప్రభుత్వ అసమర్ధ విధానాలను కప్పి పుచ్చుకునేందుకు వాస్తవాలను పక్కద్రోవ పట్టిస్తున్న సిఎం చంద్రబాబు: ఎక్స్ వేదికగా జగన్ ఆరోపణలు



**విజయవాడ, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో ఆర్ధిక వ్యవస్థ పూర్తిగా చిద్రమైందని వైసిపి నాయకుడు,మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. రాష్ట్రంలో ప్రభుత్వ అసమర్ధ విధానాలను కప్పి పుచ్చుకునేందుకు వాస్తవాలను పక్కద్రోవ పట్టించే దిశలో సీఎం చంద్రబాబు వైఖరి ఉందన్నారు. ఏపీలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ద్వాక్రా మహిళలకు ఇచ్చిన కీలక హామీలను చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. వడ్డీ రాయితీ పథకాన్ని నిలిపివేసి మహిళా సంఘాలను నిర్వీర్యం చేస్తోందంటూ ఎక్స్ వేదికగా ఆయన సుదీర్ఘమైన పోస్ట్ పెట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 2024-25 ఆర్థిక సంవత్సరంలో వడ్డీ రాయితీ కింద ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని జగన్ ఆరోపించారు. 2025-26 బడ్జెట్‌లో రూ.100 కోట్లు, మళ్లీ ఇప్పుడు 2026-27 బడ్జెట్‌లోనూ రూ.100 కోట్లు కేటాయించినప్పటికీ ఆ నిధులు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని, గ్రౌండ్ లెవెల్లో ఒక్క పైసా కూడా విడుదల కాలేదన్నారు. ఈ వడ్డీ రాయితీ అమలు చేయకపోవడం వల్ల గత రెండేళ్లలో ద్వాక్రా మహిళలకు సుమారు రూ.6 వేల కోట్ల మేర నష్టం జరిగిందని విమర్శించారు. 2023-24లో రూ.49,696 కోట్లుగా ఉన్న ద్వాక్రా రుణ వృద్ధి, కూటమి పాలనలో 2024-25 నాటికి రూ.41,623 కోట్లకు, 2025-26లో మరింత తగ్గి రూ.41,105 కోట్లకు పడిపోయిందని అన్నారు. అంతేకాదు, 2025-26లో రాష్ట్ర పన్ను ఆదాయ వృద్ధి 3.22 శాతంగా నమోదైందని, ఇది ఏపీలో స్పష్టమైన ఆర్థిక మాంద్యానికి సంకేతమని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న మహిళా సంఘాలను నిరక్ష్యం చేస్తే రాష్ట్రం మరింత సంక్షోభంలో పడుతుందని హెచ్చరిస్తూ, బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏపీలో పన్ను ఆదాయ వృద్ధి పడిపోయిందని, రాష్ట్రం ఆర్థిక మాంద్యం వైపు వెళ్తోందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ద్వాక్రా సంఘాల రుణాలపై వడ్డీ రాయితీ పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామని సూపర్ సిక్స్ తరహాలో హామీ ఇచ్చిందని జగన్ అన్నారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆ మాట తప్పారని మండిపడ్డారు. తమ వైసీపీ ప్రభుత్వ హయాంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.4,969 కోట్ల మేర వడ్డీ రాయితీతో పాటు ఆసరా, చేయూత వంటి స్కీమ్స్‌తో ఆర్థిక భరోసా ఇచ్చామని జగన్ తెలిపారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

### ఎఐసిసి నేత రాగిణి నాయక్

**విజయవాడ, జూన్ 25 ప్రభాతవార్త:** దేశంలో వరుసగా జరుగుతున్న పేపర్ లీకేజీలు, పరీక్షల రద్దు ఉదంతాలపై ఏఐసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ రాగిణి నాయక్ మండిపడ్డారు. భవిషత్ డాక్టర్లను నిర్ణయించే నీట్ పేపర్ లీకేజీలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు. జూన్ 30నుంచి దేశవ్యాప్తంగా ప్రారంభమయ్యే ఛాత్రోం కీ గూంజ్ ఉద్యమంలో భాగంగా గురువారం విజయవాడకు వచ్చిన డాక్టర్ రాగిణి నాయక్ స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఛాత్రోం కీ గూంజ్ పోస్టర్‌ను ఆవిష్కరించి మీడియాతో మాట్లాడారు. ఎన్‌టీఏను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో పేపర్ లీకేజీల వల్ల కోట్లాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత, విద్యార్థుల బాధలను, భయాలను అర్థం చేసుకోవాలంటే స్పందించే గుండె కావాలని, అది ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేదని ఏఐసీసీ అధికార ప్రతినిధి రాగిణి విమర్శించారు.

## భక్తుల ఆరోగ్య రక్షణకు అత్యాధునిక ఆహార పరిశోధనాశాల

- తొలి అనాలిసిస్ నివేదిక పరిశీలించిన అదనపు ఇఒ



**తిరుమల, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన ఆహార నీటి అనాలిసిస్ పరిశోధనశాల పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చింది. ఈ పరిశోధనశాలను గురువారం సాయంత్రం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పరిశీలించారు. తొలి అనాలిసిస్ రిపోర్ట్‌ను తనిఖీ చేశారు. శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తుల ఆరోగ్య భద్రతకు టిటిడిఅత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ఏడాది మార్చి 21న ప్రారంభించిన ఈ అనాలిసిస్ ల్యాబ్‌లో కేవలం రెండున్నర నెలల్లోనే అన్ని ప్రమాణాలను పూర్తి చేసి, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఎస్ఓపీ) మేరకు పరీక్షలు నిర్వహించి తొలి రిపోర్ట్ సిద్ధం చేయడం విశేషమన్నారు.

ఎఫ్ఎస్ఎస్ఏఐ ప్రమాణాలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్‌లో 50కి పైగా అత్యాధునిక పరికరాలు ఉన్నాయని తెలిపారు. 30 మంది శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, ల్యాబ్ టెక్నీషియన్లు సేవలందిస్తున్నారని చెప్పారు. త్వరలో ప్రభుత్వ అనుమతి మేరకు 20 మంది శాశ్వత ఉద్యోగులను నియమించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విభాగం డిప్యూటీ ఇఒసోమన్నారాయణ, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒలోకనాథం, ల్యాబ్ క్వాలిటీ మేనేజర్ లక్ష్మీనారాయణ,




## మళ్లీ ఆడపిల్లే పుడుతుందని 6 నెలల గర్భవతి ఆత్మహత్య

- ఇంటి పైకప్పుకు చీరతో ఉరి వేసుకొని మృతి చెందిన వైనం
- అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం షేక్షానుపల్లిలో విషాదం



మృతురాలి కుమార్తెలు వైష్ణవి, యసశ్విని



విలపిస్తున్న మృతురాలి తల్లి

**ఉరవకొండ, జూన్ 25 ప్రభాతవార్త:** ఇప్పటికీ ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. మళ్లీ ఆడపిల్లే పుడుతుందని మనోవేదనకు గురైన 6 నెలల గర్భవతి సుంకమ్మ (26) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న హృదయ విదారక ఘటన ఉరవకొండ మండల పరిధిలోని షేక్షానుపల్లిలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. సీఐ బి.మహానంది, మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే లత్తవరం తండాకు చెందిన సుంకమ్మకు దాదాపు 8 సంవత్సరాల క్రితం షేక్షానుపల్లికు చెందిన రమేష్‌నాయక్‌తో వివాహం జరిగింది. వారికి 6 సంవత్సరాల వయసుగల వైష్ణవి, 4 సంవత్సరాల వయసుగల యసశ్విని సంతానం. ఈ క్రమంలోనే మరొకమారు గర్భం దాల్చగా ప్రస్తుతం ఆమె 6 నెలల గర్భవతని సమాచారం. అయితే ఇప్పటికే ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. మళ్లీ ఆడపిల్లే పుడుతుందేమోనని ఆమె నిత్యం మదన పడేదని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఈక్రమంలో ఆబార్షన్‌కు కూడా సిద్ధం కాగా భర్త, కుటుంబ సభ్యులు ఎవరైతే ఏముందిలే బాధపడవద్దని సర్దిచెబుతూ వస్తున్నట్లు సమాచారం. మనోవేదనకు గురైన సుంకమ్మ బుధవారం రాత్రి 11 గంటల సమయంలో ఇంటిలో చీరతో ఉరి వేసుకొంది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు, అప్పటికే మృతి చెందిందని నిర్ధారించారు. నిండు గర్భిణీ మృతితో షేక్షానుపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతురాలి తండ్రి తులసీనాయక్ పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# భారత ప్రజాస్వామ్య చరిత్రలో 1975 జూన్ 25 చీకటి రోజు

- బిజెపి రాష్ట్ర కార్యాలయ ఇన్‌చార్జి ఉప్పలపాటి శ్రీనివాస్ రాజు

**విజయవాడ, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** భారత ప్రజాస్వామ్య చరిత్రలో 1975 జూన్ 25 అర్ధరాత్రి ఒక చీకటి రోజుగా నిలిచిపోయిందని, అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై తీవ్రమైన దెబ్బగా మారిందని ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు, బీజేపీ రాష్ట్ర కార్యాలయ ఇన్‌చార్జి ఉప్పలపాటి శ్రీనివాస్ రాజు పేర్కొన్నారు.ఎమర్జెన్సీ విధించి 51 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారాన్ని కాపాడుకోవాలనే ఉద్దేశంతోనే ఇందిరా గాంధీ దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితిని ప్రకటించారని విమర్శించారు. 1971 ఎన్నికల్లో అధికార దుర్వినియోగం, ఎన్నికల అవకతవకలకు సంబంధించి అలహాబాద్ హైకోర్టు ఆమె ఎన్నికను చెల్లదని ప్రకటించిన నేపథ్యంలో, ప్రజాస్వామ్య విలువలను పక్కనబెట్టి ఎమర్జెన్సీని విధించారని అన్నారు. ఎమర్జెన్సీ ప్రకటించిన వెంటనే దేశవ్యాప్తంగా వేలాది మంది రాజకీయ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేశారని గుర్తు చేశారు. జయప్రకాశ్ నారాయణ్, మొరార్జీ దేశాయ్, అటల్ బిహారీ వాజ్‌పేయి, లాల్‌కృష్ణ అద్వానీ, చంద్రశేఖర్ వంటి జాతీయ నాయకులను 21 నెలల పాటు జైళ్లలో నిర్బంధించారని శ్రీనివాస్ రాజు తెలిపారు.

ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే చర్యలకు పాల్పడిన కాలంగా ఎమర్జెన్సీని దేశ ప్రజలు గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, దేశ చరిత్రలో జరిగిన ఈ ఘటనల నుంచి పాఠాలు నేర్చుకుని ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయాలని ఉప్పలపాటి శ్రీనివాస్ రాజు పిలుపునిచ్చారు

**ఆంక్షలు విధించి, మీడియా గొంతు నొక్కారు:** కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలు ఎలా దెబ్బతిన్నాయో ఎమర్జెన్సీ ఒక ప్రత్యక్ష ఉదాహరణ అని బిజెపి రాష్ట్ర మీడియా ఇంఛార్జి కిలారి దిలీప్ విమర్శించారు. అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ తన అధికారాన్ని కాపాడుకోవడం కోసం దేశంపై ఎమర్జెన్సీని రుద్ది, ప్రజాస్వామ్య విలువలను కాలరాశారని ఆయన విమర్శించారు. పత్రికా స్వేచ్ఛపై తీవ్ర ఆంక్షలు విధించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు ప్రచురించకుండా సెన్సార్ విధానాలను అమలు చేశారని దిలీప్ పేర్కొన్నారు. మీడియా గొంతును నొక్కివేసి, ప్రజలకు నిజాలు తెలియకుండా చేయడం ఎమర్జెన్సీ కాలంలోని అత్యంత దురదృష్టకర పరిణామమని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ ప్రజలు ఎప్పటికీ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.



## నిజాయితీకి నిదర్శనం

- రూ.45 లక్షల విలువైన బంగారు ఆభరణాల అప్పగింత

**తిరుపతి, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో కుటుంబ వివాహ కార్యక్రమం ముగించుకుని బెంగళూరుకు తిరుగు ప్రయాణం అవుతున్న ఓ కుటుంబం మార్గమధ్యలో అలిపిరి సమీపంలోని గరుడాద్రి హోటల్‌లో భోజనం చేశారు. అక్కడే సుమారు రూ.45 లక్షలు విలువైన 300 గ్రాముల బంగారు ఆభరణాలు ఉన్న హ్యాండ్ బ్యాగ్‌ను మరిచిపోయి వెళ్లిపోయారు. బెంగళూరుకు చేరుకున్న తర్వాత బ్యాగ్ కనిపించక పోవడంతో బాధితుడు భరత్ కుమార్ డయల్112కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే తిరుపతి పోలీసులు స్పందించి హోటల్ వద్ద విచారణ చేపట్టారు. గరుడాద్రి హోటల్‌లో క్యాషియర్‌గా పనిచేస్తున్న శశి కష్టమర్లు మరిచిపోయిన బ్యాగ్‌ను గమనించి అందులో విలువైన బంగారు ఆభరణాలు ఉన్నాయని తెలుసుకుని, ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా అత్యంత భద్రంగా దాచిపెట్టి సంరక్షించినట్లు గుర్తించారు. పోలీసుల సమక్షంలో బ్యాగ్‌ను తెరిచి పరిశీలించగా అందులో ఉన్న సుమారు 300 గ్రాముల బంగారు ఆభరణాలు సురక్షితంగా ఉన్నట్లు నిర్ధారించారు. అనంతరం ఆ బ్యాగ్‌ను బాధితుడు భరత్ కుమార్ కుటుంబ సభ్యులకు అప్పగించారు. అనంతరం బాధితుడు భరత్ కుమార్ మాట్లాడుతూ తమ కుటుంబంలో జరిగిన వివాహానికి సంబంధించిన విలువైన బంగారు ఆభరణాలన్నీ ఆ బ్యాగ్‌లోనే ఉన్నాయని, బ్యాగ్ తిరిగి దొరకకపోతే కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చేదని తెలిపారు. హోటల్ క్యాషియర్ శశి చూపిన నిజాయితీ, డయల్112కు సమాచారం అందిన వెంటనే స్పందించి చర్యలు తీసుకున్న పోలీసుల సేవలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. విలువైన ఆభరణాలు దొరికినా వాటిని యథావిధిగా యజమానికి అప్పగించడం గొప్ప మానవీయ విలువలకు నిదర్శనమని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు పేర్కొన్నారు. శశి చూపిన బాధ్యత, నిబద్ధత, నిజాయితీ సమాజంలోని ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ప్రత్యేకంగా కొనియాడారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో శశిని శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీనివాసులు, చంద్రగిరి డిఎస్పి ప్రసాద్,

## తిరుమలలో దుకాణంలో నెమలి



**తిరుమల, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** శేషాచలం అడవిలో ఉన్న జంతువులు, పక్షులు, వన్యమృగాలు తరచూ జనావాసంలోకి వచ్చేస్తున్నాయి. గురువారం ఎస్ఎన్‌సి షెడ్‌పరిధిలోని 36వ నంబర్ దుకాణంలో నెమలి కనిపించింది దీంతో భక్తులు, స్థానికులు నెమలిని ఆసక్తిగా చూశారు. దుకాణంలోపలకు నెమలి రావడంతో గమనించిన యజమాని వెంటనే అటవీ శాఖకు, విజిలెన్స్‌కు తెలిపారు. అటవీశాఖ సిబ్బంది గమనించి ఆరోగ్యంగా ఉండటంతో నెమలిని అడవిలో వదలిపెట్టారు.

## నేటి నుండి తిరుపతిలో జాతీయ స్థాయి జానపద నృత్య మహోత్సవం




**తిరుపతి, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధ్యాత్మిక సాంస్కృతిక నగరమైన తిరుపతిలో కళా వైభవానికి ప్రతీకగా నిలిచే రాయలసీమ రంగస్థలి శ్రీకృష్ణదేవరాయ కళాదర్బార్ 36వ జాతీయ శాస్త్రీయ-జానపద నృత్య పోటీలు నేటి నుండి 28వ తేదీ వరకు మూడు రోజులపాటు మహతి కళాక్షేత్రంలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గురువారం రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి, కార్యదర్శి కేఎన్ రాజా మాట్లాడుతూ గత 35 ఏళ్లుగా రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో శాస్త్రీయ, జానపద సంగీత-నృత్య పోటీలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ ఏడాది కూడా తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా బీహార్, జార్ఖండ్ రాష్ట్రాల నుంచి సైతం కళాబృందాలు పాల్గొనడం ఈ ఉత్సవాల ప్రత్యేకత అని పేర్కొన్నారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నిరంతరాయంగా వివిధ కళారూపాల ప్రదర్శనలు, పోటీలు కొనసాగుతాయని తెలిపారు. శాస్త్రీయ నృత్యాల సౌందర్యం, జానపద కళల ఉత్సాహం, దేశం నలుమూలల నుంచి వచ్చే కళాకారుల ప్రతిభతో ఈ ఉత్సవాలు తిరుపతిలో సాంస్కృతిక పండుగ వాతావరణాన్ని సృష్టించనున్నాయని చెప్పారు. పోటీల చివరి రోజు ఆదివారం విజేతలకు ప్రతిభా పురస్కారాలు, మెమెంటోలు, ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కళలను ప్రేమించే నగర ప్రజలు, యువత, విద్యార్థులు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ జాతీయ స్థాయి శాస్త్రీయ-జానపద నృత్య పోటీలను ఆస్వాదించి కళాకారులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో రాయలసీమ రంగస్థలి వ్యవస్థాపక కార్యదర్శి కే ఎన్ రాజా, చైర్మన్ గుండాల గోపీనాథ్‌రెడ్డి, గౌరవ కార్యదర్శి డాక్టర్ విద్వాన్ కస్పా పద్మనాభన్, సభ్యులు పొన్నాల జేజిరెడ్డి, కొట్టె సుబ్రమణ్యం రెడ్డి, కుప్పిరెడ్డి రామకృష్ణారెడ్డి, తొండమనాటి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

26-6Pg7exHMNWJQE_26-6Pg7exHMNWJQE.qxd 26-06-2026 AM 01:00 Page 1



# ముగ్గురు దొంగలు అరెస్టు

## రూ.18 లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం



**ఓబులవారిపల్లె, జూన్ 25 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా ఓబులవారిపల్లె మండలం వైకోట పంచాయతీ యద్దలవారిపల్లి గ్రామానికి చెందిన అనంతమ్మ, తన అన్న యద్దల ఈశ్వరయ్య నివాసంలో బీరువాలో భద్రపరిచిన సుమారు 10గ్రాముల బంగారు ఆభరణాలు కనిపించకపోవడంతో స్థానిక పోలీసులను ఆశ్రయించారు. ఈ సందర్భంగా అదే గ్రామానికి చెందిన యద్దల మోనిక తన నివాసంలో కబోర్డులో భద్రపరిచిన సుమారు 9 తులాల బంగారు ఆభరణాలు అపహరణకు గురైనట్లు స్థానిక పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ శ్రీనివాసులు పర్యవేక్షణలో రేణిగుంట డిఎస్పి వై శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు బృందం కేసును సునాయాసంగా ఈ రెండు దొంగతనాలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు ఎట్టికేలకు ముగ్గురు నిందితులను అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు రేణిగుంట డిఎస్పి శ్రీనివాసులు విలేకరులకు తెలిపారు. అయితే నిందితులు పొందేటి జ్యోతి ప్రకాష్, ఉమ్మక శివ మనోజ్, నందలూరు కౌశిక్ కుమార్ రెడ్డిలను పట్టుకొని విచారించగా కేసు వివరాలను తెలియజేశారు. ఇందులో మరో నిందితుడు ఎద్దుల అఖిల్ వర్ధన్‌ను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నామని పోలీసులు తెలిపారు. అధిక మొత్తంలో బంగారు నగదు లేదా ఇతర విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని పోలీసులు తెలిపారు. కేసును ఛేదించిన సీఐ శ్రీనివాసులను, పోలీసు బృందాన్ని ఎస్పి అభినందించారు.

# జనసైనికులకు గుడ్‌న్యూస్

## నాగబాబు, బాలినేనికి కీలక బాధ్యతలు





**ఒంగోలు, జూన్ 25 ప్రభాతవార్త:** జనసేన పార్టీలో సంస్థాగత మార్పులకు, భవిష్యత్ వ్యూహాలకు అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. కేవలం ఎన్నికల వేళ మాత్రమే కాకుండా క్షేత్రస్థాయి నుంచి పార్టీని పటిష్టం చేసి, సాధారణ కార్యకర్తలను సైతం రేపటి తరం నాయకులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఒక భారీ కార్యచరణను ప్రకటించారు. తన స్వీయ పర్యవేక్షణలో జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీలను నియమిస్తున్నట్లు పవన్ కళ్యాణ్ ట్విట్టర్(ఎక్స్) ద్వారా వెల్లడించారు. 2014 నుంచి ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొంటూ పార్టీ జెండాను భుజాన మోసిన అసలైన జన సైనికులకు గుర్తింపునిచ్చేలా ఈ కమిటీలు పని చేయనున్నాయి.

**పార్లమెంట్ నుంచి విలేజ్ స్థాయి వరకు పక్కా స్కెచ్:** పార్టీ నిర్మాణంలో ఎలాంటి పక్షపాతం లేకుండా, కేవలం ప్రతిభ, అంకితభావానికే పెద్దపీట వేసేలా పవన్ కళ్యాణ్ ఈ కమిటీల నిర్మాణాన్ని డిజైన్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 25 పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో క్షేత్రస్థాయి సమాచారాన్ని సేకరించడమే ఈ కమిటీల ప్రధాన ఉద్దేశం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కనీసం ముగ్గురు సాధక్స్(సభ్యత్వ నమోదులో చురుగ్గా పాల్గొన్నారు.) చొప్పున, ఒక సీనియర్ పరిశీలకుడు, స్థానిక అంశాలపై పట్టున్న ముగ్గురు సీనియర్ నాయకులతో కూడిన 28 మంది సభ్యుల భారీ కమిటీ ప్రతి లోక్‌సభ స్థానంలో పని చేస్తుంది. వీరికి సహాయంగా కేంద్ర కార్యాలయం నుంచి ప్రత్యేక సిబ్బంది కూడా ఉంటారు.

**ఎవరు ఏ బాధ్యతకు అర్హులు..? అభ్యర్థుల నుంచి దరఖాస్తులు:** ఈ సరికొత్త పక్రియలో భాగంగా, తొలి నుంచి పార్టీ కోసం కష్టపడిన వారి నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. నియోజకవర్గాల్లో ఏ కార్యకర్త ఏ స్థాయిలో బాధ్యతలు తీసుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నారు..? ఎవరికి ఏ విభాగంలో పట్టు ఉంది..? అనే వివరాలను సేకరించేందుకు 25 పార్లమెంట్ స్థానాలకు ఒక్కో పరిశీలకుడిని నియమించారు. పార్లమెంట్ స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు పార్టీలో పని చేసేందుకు ఉత్సాహంగా ఉన్న వారి సమాచారాన్ని వీరు సేకరిస్తారు. ఆ తర్వాతే.. నేరుగా పవన్ కళ్యాణ్ సమక్షంలో అభ్యర్థుల లీడర్‌షిప్ క్వాలిటీస్, నైపుణ్యాన్ని బట్టి తుది బాధ్యతలు కేటాయించనున్నారు. శ్రీకాకుళం వంశీకృష్ణ శ్రీనివాస్, విజయనగరం కొరికాన రవికుమార్, విశాఖపట్నం కొణాల రామకృష్ణ, అరకు కొణిదెల నాగబాబు, అనకాపల్లి పెండెం దొరబాబు, అమలాపురం పంచకర్ల రమేష్‌బాబు, కాకినాడ సామినేని ఉదయభాను, రాజమహేంద్రవరం కొటికలపూడి గోవిందరావు, ఏలూరు బత్తుల బాలరామకృష్ణ, నరసాపురం పంతం నానాజీ, విజయవాడ కందుల దుర్గేష్, మచిలీపట్నం పిడుగు హరిప్రసాద్, గుంటూరు బొలిశెట్టి శ్రీనివాస్, నరసరావుపేట బాలినేని శ్రీనివాసరెడ్డి, బాపట్ల దేవ వరప్రసాద్, ఒంగోలు కిలారు వెంకట రోశయ్య, నెల్లూరు బొమ్మిడి నాయకర్, తిరుపతి లోకం నాగమాధవి, చిత్తూరు పత్సమట్ల ధర్మరాజు, రాజంపేట కళ్యాణం శివశ్రీనివాస్, కడప చిలకం మధుసూదన్‌రెడ్డి, కర్నూలు టి.ఉదయ శ్రీనివాస్, నంద్యాల వల్లభనేని బాలశౌరి, హిందూపురం చిల్లపల్లి శ్రీనివాసరావు, అనంతపురం వేములపాటి అజయ్‌కుమార్. సాధారణంగా ప్రాంతీయ పార్టీలో పదవులు పెంపకం అనేది కేవలం సిఫార్సులు, పైస్థాయి పరిచయాల ఆధారంగా జరుగుతుంటుంది. కానీ, పవన్ కళ్యాణ్ ఏరికోరి సమాచార సేకరణ కమిటీలను వేయడం వెనుక ఒక పెద్ద రాజకీయ వ్యూహం ఉంది. క్షేత్రస్థాయిలో కష్టపడిన నిజమైన కేడర్‌ను గుర్తించి వారికి పదవులు ఇస్తే.. పార్టీ పునాదులు మరింత గట్టిపడతాయనేది జనసేనాని ఆలోచన. ఈ సరికొత్త ప్రయోగం రాబోయే రోజుల్లో ఏపీ రాజకీయాల్లో ఎలాంటి మార్పులకు దారితీస్తుందో చూడాలి.

## ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలి: తహసిల్దార్ సలీమా

బాపట్ల, జూన్25, ప్రభాతవార్త, ప్రతినిధి: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అధికారులు, సిబ్బంది అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని తహసిల్దార్ సలీమాతెలిపారు. బాపట్ల మండలం పాండురంగాపురం గ్రామ సచివాలయంలో గురువారం తహశీల్దార్ తనిఖీ నిర్వహించి అనంతరం బేతపూడి గ్రామంలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బీఎల్వోలతో మాట్లాడి, ఇంటింటికి వెళ్లి గణన దరఖాస్తు ఫారాల పంపిణీ, సేకరణ విధానాన్ని పరిశీలించారు. అనంతరం తహసిల్దార్ సలీమా మాట్లాడుతూ ప్రతి అర్హ ఓటరు తప్పనిసరిగా గణన దరఖాస్తు ఫారాలను పూర్తి చేసి బీఎల్వోలకు అందజేయాలని సూచించారు. ఓటర్ల వివరాల నమోదు, సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ తనిఖీలలో సర్వేయర్ లక్ష్మీనారాయణ, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల ఆర్టీసీ డిపోకు 40 ఎలక్ట్రిక్ బస్సులు



బాపట్ల, జూన్25, ప్రభాతవార్త, ప్రతినిధి: బాపట్ల ఆర్టిసి డిపో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. బాపట్ల ఆర్టీసీ కొత్త బస్టాండులో నర్సాయపాలెం గ్రామవాసి డాక్టర్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు.

# ఒంగోలులో ఏసిబి సోదాలు

- మునిసిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారుల ఇళ్లలో తనిఖీలు... 13 మందిపై కేసులు



**ఒంగోలు (క్రైమ్), జూన్ 25 ప్రభాతవార్త:** ఒంగోలు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగంలో జరిగినట్లు ఆరోపణలు ఉన్న అవినీతి, అక్రమాలపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దూకుడు పెంచింది. విభాగానికి చెందిన 13 మంది అధికారులు, ఉద్యోగులపై కేసులు నమోదు చేసిన ఏసీబీ అధికారులు గురువారం తెల్లవారుజాము నుంచే వారి నివాసాలపై ఏకకాలంలో సోదాలు చేపట్టారు. ఒంగోలు ఇన్‌చార్జి డీఎస్పీ రామకృష్ణుడు పర్యవేక్షణలో గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు చెందిన ప్రత్యేక బృందాలు ఈ తనిఖీల్లో పాల్గొన్నాయి. సోదాల్లో కీలక పత్రాలు, బ్యాంకు లావాదేవీల వివరాలు, ఆస్తులకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నట్లు సమాచారం. గత మార్చి నెలలో రాష్ట్రవ్యాప్తంగా టౌన్ ప్లానింగ్ విభాగాలపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఆ సమయంలో ఒంగోలు టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న టీపీఎస్ షేక్ రసూల్, వార్డు ప్లానింగ్ రెగ్యులేషన్ కార్యదర్శులు మూల రఘురాం ప్రకాష్ రెడ్డి, కాకర్ల మణిరావు, కాసినబోయిన ముఖేష్ కుమార్, బక్కమంతుల ప్రవీణ్ కుమార్, పుల్లేటికుర్తి తరుణ్ కుమార్, దీపావత్ రవికుమార్, బలగాని శరత్, ద్వారశీల శశినాద్ రావు రెడ్డి, కనగల లక్ష్మీపావని, గండు శ్రీకాంత్, వల్లభుని పార్థివ్ హర్ష, దేవరపల్లి శశిధర్‌ల వ్యవహారాలపై విచారణ చేపట్టారు. భవన నిర్మాణ అనుమతులు, లేఔట్ల క్రమబద్ధీకరణ, అక్రమ కట్టడాల అనుమతుల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు గుర్తించిన అధికారులు పూర్తి స్థాయి నివేదికను ఉన్నతాధికారులకు అందజేశారు. విచారణలో లభించిన ఆధారాలు, రికార్డుల పరిశీలన అనంతరం సంబంధిత 13 మందిపై కేసులు నమోదు చేయడానికి అనుమతులు లభించడంతో ఏసీబీ బృందాలు రంగంలోకి దిగాయి. ప్రస్తుతం వారి ఆస్తులు, ఆదాయ వనరులు, కుటుంబ సభ్యులు మరియు సన్నిహితుల పేర్లపై ఉన్న స్థిర, చరాస్తుల వివరాలను కూడా అధికారులు ఆరా తీస్తున్నారు. భవన అనుమతులకు సంబంధించిన ఫైళ్లు, లేఔట్ ఆమోద పత్రాలు, కార్యాలయ రికార్డులను స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నారు. అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణ పథకం అమలులో భారీగా అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై లోతుగా దర్యాప్తు కొనసాగుతోంది. గతంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, ప్రాథమిక విచారణలో లభించిన సమాచారాన్ని కూడా ఏసీబీ అధికారులు క్రాస్ చెక్ చేస్తున్నారు. అనుమతుల జారీ సమయంలో నిబంధనలు ఎంత మేరకు ఉల్లంఘించారనే అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. కొన్ని నిర్మాణాలకు సంబంధించి అనుమతులు మంజూరు చేసిన విధానాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిసింది. సంబంధిత ఫైళ్లలో నమోదైన వివరాలు, వాస్తవ పరిస్థితుల మధ్య వ్యత్యాసాలు ఉన్నాయా అనే కోణంలో విచారణ సాగుతోంది. సోదాల్లో లభించిన డిజిటల్ రికార్డులు, కంప్యూటర్ డేటాను కూడా అధికారులు విశ్లేషిస్తున్నారు. అవసరమైతే మరికొంతమందిని విచారణకు పిలిచే అవకాశముందని సమాచారం. సోదాల్లో లభించిన పత్రాల ఆధారంగా మరిన్ని కేసులు నమోదు చేసే అవకాశాలను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంపై చాలా కాలంగా వినిపిస్తున్న అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ చేపట్టిన ఈ చర్యలు ఒంగోలు నగరంలో తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ కేసులో మరిన్ని కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు భావిస్తున్నాయి. సోదాలు పూర్తయిన అనంతరం సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నారు. గురువారం సాయంత్రం వరకు సోదాలు కొనసాగుతుండగా, దర్యాప్తులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి

# ఎర్రచందనం డంప్‌పై టాస్క్‌ఫోర్స్ దాడి

- అనంతలో ముగ్గురు స్మగ్లర్లు అరెస్ట్
- రూ.2కోట్ల ఎర్రచందనం స్వాధీనం
- 109 రెడ్ శాండిల్, కారు సీజ్



**అనంతపురం క్రైమ్ జూన్ 25 ప్రభాతవార్త:** శేషాచలం అడవుల్లో ఎర్రచందనం చెట్లను నరికించి ఢిల్లీ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు తరలిస్తున్న ప్రధాన స్మగ్లింగ్ నెట్‌వర్క్ బట్టబయలు చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో, ఎర్ర చందన అక్రమ రవాణా నిరోధక దళం హెడ్ ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు మార్గదర్శకత్వంలో, ఆర్ఎస్ఏఎస్టీఎఫ్ ఎస్పీపీ. శ్రీనివాస్ ఆడిషనల్ జె. కులశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా రూపొందించారు. శేషాచల అడవుల్లో ఎప్పటికప్పుడు ప్రత్యేక ఆపరేషన్ లు నిర్వహించడంతో పాటు, ఎర్రచందనం కేసుల్లో ముద్దాయిలుగా ఉంటూ తప్పించుకొని తిరుగుతున్న అంతర రాష్ట్ర స్మగ్లర్లను చట్టం ముందు నిలబెట్టడమే లక్ష్యంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగానే ఎర్రచందనం స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న రెడ్ శాండిల్ డంప్ పై టాస్క్ ఫోర్స్ అమాంతం దాడి చేసింది. అనంతపురం జిల్లాలో స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న ముగ్గురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ అధికారులు అరెస్టు చేశారు. స్మగ్లర్ల నుండి 2 కోట్ల రూపాయల విలువైన 109 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. స్మగ్లర్లు ఉపయోగిస్తున్న కారును సీజ్ చేసి దర్యాప్తు ప్రారంభించారు. అనంతపురం జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 24న సాయంత్రం టాస్క్‌ఫోర్స్ బృందం, అటవీ సిబ్బందికి రాబడిన విశ్వసనీయమైన సమాచారంతో ముగ్గురు నిందితులను అనంతపురం జిల్లా, నార్పల మండలం, బొందలవాడ గ్రామ పొలిమేరలో అదుపులోకి తీసుకున్నారు. ఎర్ర చందనం అక్రమ రవాణాను అడ్డుకోవడంలో ప్రత్యేక ఆపరేషన్ చేపట్టిన రెడ్ శాండిల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అనంతపురం జిల్లాకు చెందిన నల్లాని నంద కుమార్ (32), నల్లాని జయ రామయ్య, బొట్టు రాఘవేంద్రలను టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి ఒక కారుతో సహా 109 ఎర్రచందనం దొంగలు స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయిలు ఒక ముఠాగా ఏర్పడి ఎర్ర చందనం చెట్లు నరికించి వాటిని డంప్‌గా చేసి ఎక్కువ మొత్తంలో ఇతర రాష్ట్రాల్లో విక్రయించేందుకు పన్నాగం పన్నుతున్నారు. ఢిల్లీ, తమిళనాడు, కర్ణాటక కు చెందిన భడా ఎర్ర చందనం స్మగ్లర్లు కు అమ్ముకుందాం అని కూలీల ద్వారా శేషాచలం అడవిలో ఎర్ర చందనం చెట్లు నరికించి వాటిని దుంగలుగా చేసి వాటిని నార్పల మండలం బొందలవాడ గ్రామ సమీపంలో ఎర్రచందనం డంప్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఇక్కడి నుండి బొమ్మలాటపల్లి గ్రామానికి వెళ్ళు మట్టి రోడ్డు మార్గంలో జయరామయ్యకు చెందిన పొలంలో ఉన్న ఒక రేకుల షెడ్ పక్కన డంప్ చేశారు. అక్కడ దాచిన 109 ఎర్ర చందనం దుంగలతో సహా ముగ్గురు స్మగ్లర్లను అరెస్టు చేశారు. స్మగ్లర్లు వినియోగించే కార్ ను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన మొత్తం 109 ఎర్రచందం దుంగలు వాహనముతో సహా విలువ సుమారు రూ.కోట్లు ఉంటుందని అంచనా వేశారు. అంతర రాష్ట్ర స్మగ్లర్‌ను అరెస్ట్ చేసిన టాస్క్‌ఫోర్స్ బృందాన్ని టాస్క్‌ఫోర్స్ హెడ్ యల్. సుబ్బ రాయుడు అభినందించారు.

## ఘనంగా శ్రీ పైడితల్లి ఆలయ శిఖర ప్రతిష్ట



**విజయనగరం, జూన్ 25 ప్రభాతవార్త:** ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయ శిఖర ప్రతిష్ట మహోత్సవం గురువారం అత్యంత ఘనంగా జరిగింది. గోవా గవర్నర్, ఆలయ అనువంశిక ధర్మకర్త, మాన్సాస్ ఛైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు దంపతుల చేతుల మీదుగా ఈ పవిత్ర కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా, వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారత సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, ఎస్పి ఏఆర్ దామోదర్, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, స్థానిక ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, పూసపాటి వంశీయులు, పలువురు ప్రముఖులు, అధికారులు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ శిరీష పర్యవేక్షణలో సింహాచలం దేవస్థానం ఆగమ పాఠశాల శైవాగమ పండితులు కాళ్లకూరి సుబ్రమణ్యశర్మ ఆధ్వర్యంలో వేదపండింతులు ఈ క్రతువును పూర్తి చేశారు. ఆలయ విస్తరణ అనంతరం అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్టా కార్యక్రమం పూర్తి కావడంతో, మధ్యాహ్నం నుంచి సాధారణ భక్తులకు దర్శనాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త అశోక్‌గజపతిరాజు మాట్లాడుతూ, అమ్మవారి ఆలయ విస్తరణ పనులు విజయవంతంగా పూర్తి అయినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అమ్మవారి కృప అందరిపైనా ఉండాలని ఆకాంక్షించారు.

## భక్తిశ్రద్ధలతో గురువుకు అభిషేకాలు



**శ్రీకాళహస్తి, జూన్ 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం భక్తి శ్రద్దలతో ప్రత్యేకాభిషేకాలు, హోమాలు, అర్చనలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు కరుణా కర్ గురుకుల్ సారధ్యంలో గురువుకు సేవలు అందించారు. ఈ కార్యక్రమాలకు వచ్చిన భక్తులు కూడా అభిషేకాలకు సుగంధ ద్రవ్యాలతో పాటు పాలు, పన్నీరు, పెరుగు, గంధం, విభూది తదితరాలను అందించారు. ఆలయ ఇఓ బికె వెంకటేశు, ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ హరియాదవ్, పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్ హాజరయ్యారు.

# ఎన్టీఆర్ ఆశయాల అమలే లక్ష్యం

- సిఎం చంద్రబాబు సారథ్యంలో సంక్షేమ పథకాలు అమలు
- మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో పెట్టుబడుల వరద: మంత్రి శ్రీనివాస్



**విజయనగరం(గంట్యాడ) జూన్ 25 ప్రభాతవార్త:** పేద ప్రజల ఆశాజ్యోతి స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తున్నామని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం గంట్యాడ మండలం పెదవేమలి గ్రామంలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆవిష్కరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు భారీ జన సందోహం మధ్య అభిమానులు జేజేలు పలుకుతూ, డిజె సౌండ్ సిస్టంతో, కోలాటం నృత్యాలతో, మహిళలు హారతులు ఇచ్చి, తిలకం దిద్దుతూ మంత్రికి స్వాగతం పలికారు. పెదవేమలీ గ్రామంలో రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని, రూ.43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని మంత్రి కొండపల్లి ప్రారంభించారు. అనంతరం రైతులకు విత్తన ధాన్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాడు స్వర్గీయ ఎన్టీఆర్ పెన్షన్ పథకాన్ని ప్రారంభిస్తే అదే పథకాన్ని నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు 4వేల రూపాయలకు పెంచి అందజేస్తున్న ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందన్నారు. నేడు గ్రామాల్లో మౌలిక వసతులు సమకూర్చడంతో పాటు సంక్షేమ పథకాలను అందిస్తున్నా మన్నారు. తొలకరి ప్రారంభంలోనే అన్నదాత సుఖీభవ నిధులను రైతుల ఎకౌంట్లోకి వేయటం శుభపరిణామం అన్నారు. విబిజి రాంజీ పథకం ద్వారా గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. యువ నాయకులు నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి కోసం విదేశాలకు వెళ్లి లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను తీసుకు వస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర నాయుడు, కొప్పుల వెలమ రాష్ట్ర డైరెక్టర్ అల్లు విజయ్, తాటిపూడి ప్రాజెక్టు చైర్మన్ జగన్నాథం, క్లస్టర్ ఇంచార్జ్ బూడి అప్పలనాయుడు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## దుర్గమ్మ సేవలో మంత్రి అనిత



**ఇంద్రకీలాద్రి, జూన్ 25 ప్రభాతవార్త:** దుర్గమ్మని రాష్ట్ర హోంమంత్రి అనిత గురువారం దర్శించుకున్నారు. హోంమంత్రికి పాలకమండలి సభ్యులు అవ్వారు శ్రీనివాసరావు, పి రాఘవరాజు, వెలగపూడి శంకరబాబు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**నిత్యాన్నదాన పథకానికి విరాళం:** శ్రీ కనకదుర్గమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి రు.1,01,116ల విరాళాన్ని గురువారం విజయవాడకు చెందిన ఎం భారతి, ప్రభుకుమార్ అందించారు. దాతలకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

## రైతన్న మీకోసం అంశాలను పాటించాలి-జెసి భావన వశిష్ట

రేపల్లె, జూన్ 25, ప్రభాతవార్త:ప్రతి ఒక్కరూ రైతన్న మీకోసం కార్యక్రమంలోని అంశాలను పాటించాలని బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట చెప్పారు. గురువారం రేపల్లె మండలంలోని పేటేరు, కారుమూరు గ్రామాలలో ఆమె పర్యటించారు. రైతన్న మీకోసం ఇంటింటి ప్రోగ్రాం లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. పిఎండిఎస్ నవధాన్యాల సాగు భూములను పరిశీలించారు. 8 ఎకరాలలో పెల్లెటైజేషన్ చేసి చల్లిన 25 రకాల విత్తనాల మొక్కలను పరిశీలించారు. ఎల్‌నినో, నూతన ఎరువుల విధానం, ఎపిఎఐఎంఎస్ 2.0 యాప్, పంటల మార్పిడితో అధిక ఆదాయం సాధించడం వంటి అంశాలపై రైతులో అవగాహన పెంపొందించాలని జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట ఆదేశించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి లక్ష్మి మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువు వలన ప్రయోజనం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిపిఎం మధు మోహన్, రేపల్లె, చెరుకుపల్లి ఎవోలు మహేష్, ఫారూఖ్, ఎఫ్ఎంటి వినయ్‌కుమార్, ఎఇవో పావని, సుమంత్, విఎఎలు, ఎంపిఇవో, ఐసిఆర్‌పిలు పాల్గొన్నారు.

## రేపల్లె భవిత కేంద్రం తనిఖీ

రేపల్లె, జూన్ 25, ప్రభాతవార్త:రేపల్లెలోని భవిత కేంద్రాన్ని గురువారం సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఆవుల శ్రీనివాసరావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండ్రి బాధ్యత, తల్లి ప్రేమ అందేలా ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు భవిత కేంద్రం ద్వారా సేవలు అందుతున్నాయని చెప్పారు. శిక్షణ పొందుతున్న చిన్నారుల పరిస్థితి మెరుగుపడిందని ఆయన తెలిపారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలి..

బాపట్ల, జూన్25, ప్రభాతవార్త, ప్రతినిధి:జిల్లాలో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. గురువారం రాత్రి జిల్లా కలెక్టరేట్ లోని న్యూ వి సి హాల్ నుండి ఎస్ ఐ ఆర్ పై ఈ ఆర్ ఓ లు, ఏ ఈ ఆర్ ఓ లు, మున్సిపల్ కమిషనర్లు, ఎలక్షన్ డి టి లు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, బియల్ ఓ లు, సూపర్ వైజర్లు లతో ఎస్ఐఆర్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలోడి ఆర్ ఓ.జి.గంగాధర్ గౌడ్, జిల్లా వ్యవసాయ అధికారిణి ఏ.లక్ష్మి, డి ఏ డి అన్నపూర్ణ, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్, ఎలక్షన్ సెక్షన్ పర్యవేక్షకులు షఫి, బి యల్ ఓ లు, సూపర్ వైజర్లు, ఎలెక్షన్ డి టి లు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధిలో మహిళలు ఎదగాలి

కర్లపాలెం, జూన్25, ప్రభాతవార్త:స్వయం ఉపాధి కోసం కష్టపడే మహిళలకు తమ బ్యాంకు ద్వారా లోన్ సదుపాయం కల్పిస్తామని కర్లపాలెం యూనియన్ బ్యాంకు సీనియర్ మేనేజర్ తిరుపతమ్మ అన్నారు. స్థానిక పీకేఆర్ కాలేజీ వద్ద గల కేర్ క్యాంపస్ లో ప్రముఖ సమాజసేవకులు మోపర్తి జాన్ ఆధ్వర్యంలో మహిళలకు జ్యూట్ బ్యాగుల తయారీ శిక్షణ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని నిలిపివేసి ప్రతి ఒక్కరూ గుడ్డ సంచులు, జ్యూట్ బ్యాగులు వాడాలని, పర్యావరణానికి ఇవి ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. మహిళల స్వయం ఉపాధికి కృషి చేస్తున్న మోపర్తి జాన్ ను ఆమె అభినందించారు. సమాజ సేవకులు మోపర్తి జాన్ మాట్లాడుతూ ఈ నెల 29 నుండి 3 నెలల పాటు మహిళలకు జ్యూట్ బ్యాగుల తయారీ కోసం ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణ తర్వాత వారందరికీ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఈ ప్రాంత మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలనే ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా తమ సంస్థ కృషి చేస్తుందని తెలిపారు.

## సమగ్ర శిక్ష ఏ.సి.పి. ఆకస్మిక తనిఖీ

కర్లపాలెం, జూన్25, ప్రభాతవార్త:బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం చింతాయపాలెం హై స్కూల్ నీ సమగ్ర శిక్ష ఎ. సి.పి, డాక్టర్ ఆవుల శ్రీనివాస్ రావు ఆకస్మికం గా సందర్శించారు. పాఠశాల మధ్యాహ్న భోజనాన్నితనిఖీ చేసారు. పాఠశాల పిల్లల వివరాలు భోజనం రోజు వారి మెనూ వివరాలను అడిగి తెలుసు కున్నారు. వారానికి ఎన్ని రోజులు గుడ్డు ఇస్తున్నది పిల్లల్ని అడిగి తెలుసుకున్నారు. టెక్స్ట్ బుక్స్, యూనిఫాం అందరికీ అందినది లేనిది విచారించారు. ప్రభుత్వం బడి పిల్లల సమగ్ర వికాసానికి చేస్తున్న కృషిని వివరిస్తూ పిల్లలు బాగా చదువుకొని, ఉత్తమ పౌరులుగా ఎదగాలని దేశానికి సేవచేసి తల్లి తండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని మార్గ నిర్దేశం చేశారు. హాజరు, తగ్గటానికి గల కారణాల్ని ప్రధానోపాధ్యాయులను, వ్యాయామ ఉపాధ్యాయుని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో సమగ్ర శిక్ష ఇక్లూసివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ ఏం. జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలు మంచినీటిని శుద్ధి చేసుకోవాలి:కమీషనర్ సాంబశివరావు

రేపల్లె, జూన్ 25, ప్రభాతవార్త:పురపాలక సంఘం సరఫరా చేసే మంచినీటి సరఫరాకు సంబంధించి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో నీటి మట్టాలు తక్కువ స్థాయికి చేరినట్లు మున్సిపల్ కమీషనర్ కాకర్ల సాంబశివరావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ నిల్వ నీటి నాణ్యతపై ప్రభావం ఏర్పడిందని చెప్పారు. నీటి పరిమాణం తగ్గడం వలన నీరు కొంత చిక్కగా కనిపిస్తున్నదన్నారు.

26-6pg10exHMNWJQE_26-6pg10exHMNWJQE.qxd 25/Jun/26 11:17 PM Page 1



# నేడు ఐర్లాండ్‌తో టీ20 పోరు

## టీమిండియా ఓపెనింగ్ రేసులో నలుగురు



**న్యూఢిల్లీ:** ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 చారిత్రాత్మక విజయానంతరం సరికొత్త రోడ్‌మ్యాప్‌తో బరిలోకి దిగుతున్న టీమిండియా, ఐర్లాండ్ పర్యటనలో తొలి సమరానికి సిద్ధమైంది. ఈ నెల 26 నుంచి ప్రారంభం కానున్న రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తుది జట్టు ఎంపిక ఇప్పుడు పెను సంచలనంగా మారింది. ముఖ్యంగా ఓపెనింగ్ స్థానం కోసం నలుగురు స్టార్ ఆటగాళ్లు పోటీ పడుతుండటంతో క్రికెట్ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఐర్లాండ్‌తో జరిగే ఈ తొలి టీ20లో వైభవ్ సూర్యవంశీ బరిలోకి దిగడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. అయితే, వైభవ్ కేవలం ఓపెనర్‌గా మాత్రమే ఆడగలడు. దీంతో తుది జట్టులో అతనికి చోటు కల్పించాలంటే ఓపెనింగ్ స్థానాల్లో భారీ మార్పులు తప్పవని సెలక్టర్లు భావిస్తున్నారు.
ప్రస్తుతం అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో ఐసీసీ నంబర్ వన్ బ్యాటర్‌గా కొనసాగుతున్న అభిషేక్ శర్మను ప్లేయింగ్ ఎలెవన్ నుంచి తప్పించే అవకాశాలు లేవు. ఇటీవల ముగిసిన ప్రపంచకప్‌లో కొన్ని మ్యాచ్‌ల్లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయినా, అతనికున్న హిట్టింగ్ సామర్థ్యంపై యాజమాన్యానికి పూర్తి నమ్మకం ఉంది. పైగా అభిషేక్ కూడా లోయర్ ఆర్డర్‌లో ఆడటం కష్టం. ఈ నేపథ్యంలో, లెఫ్ట్ అండ్ రైట్ కాంబినేషన్ కోసం కాకుండా, ఇద్దరు విధ్వంసకర లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్లయిన అభిషేక్ శర్మ, వైభవ్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించే వీలుంది. ఇక వైభవ్ ఓపెనర్‌గా బరిలోకి దించేందుకు సీనియర్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ ఓపెనింగ్ స్థానం నుండి తప్పుకోక తప్పడం లేదు. మొన్నటి ప్రపంచకప్‌లో అభిషేక్‌తో కలిసి ఓపెనర్‌గా అదరగొట్టి భారత్‌ను విశ్వవిజేతగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించిన సంజూ మారిన సమీకరణాలతో ఐదో స్థానంలో మిడిలార్డర్ బ్యాటర్‌గా రావాల్సి ఉంటుంది.
ఈ సిరీస్‌లో మరో ఓపెనర్ ఇషాన్ కిషన్ ఇప్పటికే తన స్థానాన్ని కోల్పోయి మూడో ప్లేస్‌తో సరిపెట్టుకోవాల్సి వస్తోంది. సంజూ శాంసన్‌ను ఐదో స్థానానికి పంపడం అనివార్యంగా మారింది. కాగా గాయంతో స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఈ పర్యటనకు దూరం కావడంతో ఐదో స్థానంలో సంజూకు ప్లేస్ రానుంది. దీనివల్ల యువ ఆటగాడు తిలక్ వర్మకు తుది జట్టులో చోటు దక్కడం కష్టమే అవుతోంది. ఒకవేళ తిలక్‌ను తీసుకోవాలనుకుంటే సంజూను బెంచ్‌కే పరిమితం చేయాల్సి ఉంటుంది. ఇక నాలుగో స్థానంలో సూర్యకుమార్ యాదవ్ స్థానంలో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ బాధ్యతలు చేపట్టనున్నాడు.

# ఫిఫా వరల్డ్ కప్‌లో బ్రెజిల్ జైత్రయాత్ర

**న్యూఢిల్లీ:** ఫిఫా ప్రపంచకప్ 2026 టోర్నీలో బ్రెజిల్ తమ జైత్రయాత్రను కొనసాగిస్తోంది. గ్రూప్‌సీలో అగ్రస్థానంలో నిలిచి నాకౌట్ దశకు అర్హత సాధించింది. మయామిలో గురువారం తెల్లవారుజామున జరిగిన మ్యాచ్‌లో బ్రెజిల్ 3-0 తేడాతో స్కాట్లాండ్‌ను చిత్తు చేసింది. స్టార్ స్ట్రైకర్ వినీషియస్ జూనియర్ రెండు గోల్స్‌తో బ్రెజిల్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ గెలుపుతో గ్రూప్ సీ టేబుల్‌లో అగ్రస్థానంలో నిలిచిన బ్రెజిల్ మొరాకోను వెనక్కినెట్టింది. ఈ పరాజయంతో స్కాట్లాండ్ నాకౌట్ ఆశలు ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడ్డాయి. మ్యాచ్ ప్రారంభమైన 7వ నిమిషంలోనే స్కాట్లాండ్ డిఫెండర్ చేసిన తప్పును అనుకూలంగా మార్చుకున్న రాయన్ అందించిన పాస్‌ను వినీషియస్ గోల్‌గా మలిచి బ్రెజిల్‌కు 1-0 ఆధిక్యాన్ని



ఇచ్చాడు. ఆ తర్వాత మరో గోల్ చేసినా విఏఆర్ ఫౌల్‌గా ప్రకటించారు. ఫస్టాఫ్ అదనపు సమయంలో (45+3 నిమిషం) బ్రూనో గుమారెస్ ఇచ్చిన అద్భుతమైన క్రాస్‌ను వినీషియస్ హెడర్ ద్వారా నెట్‌లోకి పంపి బ్రెజిల్ ఆధిక్యాన్ని 2-0కు పెంచాడు. ఈ టోర్నీలో గ్రూప్ స్టేజ్ మూడు మ్యాచ్‌ల్లోనూ గోల్స్ చేసిన ఐదో బ్రెజిల్ ఆటగాడిగా వినీషియస్ రికార్డు సృష్టించాడు. సెకండాఫ్‌లోనూ బ్రెజిల్ తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. 60వ నిమిషంలో గుమారెస్ అందించిన మరో అసిస్ట్‌ను మాథ్యూస్ కున్హా గోల్‌గా మార్చడంతో బ్రెజిల్ 3-0తో తిరుగులేని విజయాన్ని ఖాయం చేసుకుంది. స్కాట్లాండ్ ఆటగాళ్లు స్కాట్ మెక్‌టోమినే, ఫెర్గూసన్ గోల్స్ చేయడానికి గట్టి ప్రయత్నాలు చేసినప్పటికీ, బ్రెజిల్ గోల్ కీపర్ అలిసన్ వారి ప్రయత్నాలను సమర్థవంతంగా అడ్డుకున్నాడు. బ్రెజిల్ జట్టు ఏకంగా 21 సార్లు గోల్ కోసం ప్రయత్నించి మ్యాచ్‌లో పూర్తి ఆధిపత్యం చెలాయించింది.




## అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో..

# రికార్డు బద్దలు

## సంచలనాత్మక ప్రదర్శనతో రాణించిన అనుష్క, దేవ్

**న్యూఢిల్లీ:** జాతీయ రికార్డును బద్దలు కొట్టి, 2026 ఆసియా క్రీడలకు అర్హత సాధించి అందరి దృష్టిని ఆకర్షించింది. 18 ఏళ్ల ఆ అమ్మాయి వరుసగా అద్భుతమైన త్రోలు చేసింది. ఆమె 62.07 మీటర్లతో ప్రారంభించి, ఆసియా క్రీడల అర్హత మార్కు అయిన 61.72 మీటర్లను సులభంగా అధిగమించింది. ఆ తర్వాత ఆమె తన దూరాన్ని 65.64 మీటర్లకు మెరుగుపరుచుకుని, తన చివరి ప్రయత్నంలో హ్యామర్‌ను 67.02 మీటర్లకు విసిరి, తన కెరీర్‌లోనే అత్యుత్తమ త్రోను నమోదు చేసింది. దీంతో తొమ్మిది సంవత్సరాల క్రితం సరితా సింగ్ నెలకొల్పిన 65.25 మీటర్ల సుదీర్ఘకాల జాతీయ రికార్డును బద్దలు కొట్టి, అనుష్కను భారతదేశానికి కొత్త జాతీయ రికార్డు హోల్డర్‌గా నిలిపింది. ఇదే రోజు పురుషుల పోల్ వాల్ట్‌లో మరో జాతీయ రికార్డు కూడా నమోదైంది. దేవ్ కుమార్ మీనా 5.46 మీటర్ల ఎత్తును అధిగమించి తన అద్భుతమైన ప్రస్థానాన్ని కొనసాగించాడు. ఈ మార్కుతో, అతను కుల్దీప్ కుమార్‌తో పంచుకున్న 5.45 మీటర్ల జాతీయ రికార్డును అధిగమించి, ఆసియా క్రీడల అర్హత ప్రమాణాన్ని అందుకున్నాడు. జాతీయ రికార్డును బద్దలు కొట్టడం దేవ్‌కు ఇది వరుసగా రెండవ ప్రదర్శన. ఇక మహిళల ట్రిపుల్ జంప్‌లో, ఐ. ఇషా ఎలాంగో 13.89 మీటర్ల వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి, ఈ ఈవెంట్‌లో తన ఆధిపత్యాన్ని చాటుకుంది. ఈ పోటీలో అంతకుముందు 13.67 మీటర్ల దూరం దూకి, ఆమె ఇప్పటికే 13.34 మీటర్ల ఆసియా క్రీడల అర్హత ప్రమాణాన్ని అధిగమించింది.






# యుఎస్ ఓపెన్‌లో తన్వి, దేవిక, శ్రీకాంత్, రౌనక్ విజయం

**న్యూఢిల్లీ:** యూఎస్ ఓపెన్-2026 తొలి రోజు భారత షట్లర్లు విజయం సాధించారు. తన్వి శర్మ, దేవికా సిహాగ్, కిదాంబి శ్రీకాంత్, రౌనక్ చౌహాన్ అద్భుతమైన విజయాలు నమోదు చేసి, బిడబ్ల్యూఎఫ్ సూపర్ 300 టోర్నమెంట్ రెండో రౌండ్‌కు చేరుకున్నారు. ఫుల్లెర్టన్‌లో జరిగిన ఈ టోర్నీలో ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్స్ రజత పతక విజేత తన్వి శర్మ, మహిళల సింగిల్స్ మొదటి రౌండ్‌లో జర్మనీకి చెందిన యవోన్ లీపై 23-21, 21-16 తేడాతో విజయం సాధించింది. హోరాహోరీగా సాగిన తొలి గేమ్‌లో గెలిచిన ఈ యువ క్రీడాకారిణి, ఆ తర్వాత పోటీపై పట్టు సాధించి వరుస గేమ్‌లలోనే మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. థాయ్‌లాండ్ మాస్టర్స్ ఛాంపియన్ దేవికా సిహాగ్ కూడా పెరూకు చెందిన ఇనెస్ లూసియా కాస్టిల్లోను 21-14, 21-14 తేడాతో ఓడించి, తన ప్రచారాన్ని విజయంతో ప్రారంభించింది. ఇక పురుషుల సింగిల్స్ డ్రాలో, ఇద్దరు భారతీయుల మధ్య జరిగిన పోరులో మొదటిదానిలో, మాజీ ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్స్ రజత పతక విజేత ఎస్. శంకర్ ముత్తుసామిని 23-21, 21-16 తేడాతో ఓడించి రౌనక్ చౌహాన్ విజయం సాధించాడు. ఆ తర్వాత ఐదవ సీడ్ కిదాంబి శ్రీకాంత్ మరో ఆధిపత్య ప్రదర్శన కనబరిచి, తన స్వదేశీయుడైన డి. సనీత్‌ను కేవలం 30 నిమిషాల్లో 21-14, 21-12 తేడాతో ఓడించి తదుపరి రౌండ్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకున్నాడు. మహిళల సింగిల్స్‌లో కూడా భారత్ విజయం సాధించింది. రక్షితా శ్రీ చెక్ రిపబ్లిక్‌కు చెందిన టెరెజా స్వాబికోవాను 21-15, 21-8 తేడాతో సునాయాసంగా ఓడించింది.

# శ్రీలంక టెస్ట్ మ్యాచ్‌లో.. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 333 రన్స్



**న్యూఢిల్లీ:** శ్రీలంకతో జరుగుతున్న టెస్ట్ మ్యాచ్‌లో తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్‌ఏ తొలి ఇన్నింగ్స్‌లో 86 ఓవరల్లో 4 వికెట్లకు 333 పరుగులు చేసింది. సాయి సుదర్శన్‌తో (175 బంతుల్లో 19 ఫోర్లతో 132) పాటు, కెప్టెన్ ధ్రువ్ జురెల్(138 బంతుల్లో 5 ఫోర్లతో 68 బ్యాటింగ్), తెలుగు తేజం షేక్ రషీద్ (92 బంతుల్లో 4 ఫోర్లతో 53) అజేయ హాఫ్‌సెంచరీలతో రాణించారు.శ్రీలంక బౌలర్లలో సుదీర 2 వికెట్లు తీయగా, చామిక గుణశేఖర,రావిందు ఫెర్నాండో తలో వికెట్ తీసారు. గురువారం ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్లు సాయి సుదర్శన్, ఆయుష్ పాండే(25) అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. తొలి వికెట్‌కు 82 పరుగులు జోడించారు. రుతురాజ్ గైక్వాడ్‌తో కలిసి సాయి సుదర్శన్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. రుతురాజ్ గైక్వాడ్(22) ఎల్బీగా పెవిలియన్ చేరాడు. క్రీజులోకి ధ్రువ్ జురెల్ రాగా, సాయి సుదర్శన్ శతకం పూర్తి చేసుకున్నాడు. సెంచరీ అనంతరం సాయి సుదర్శన్‌ను గుణశేఖర్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14